
9-11Pg1exHMNWJQE.qxdo/p:9-11Pg1exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1




epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం




: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

9-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 278 పేజీలు: 16 వెల: 8.00

# ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి

## వారంలో ఒకరోజు ప్రజాప్రతినిధులంతా ప్రజావేదికద్వారా అర్జీలు స్వీకరించాలి

## పింఛన్ల కార్యక్రమంలో ప్రతి ఎమ్మెల్యే, మంత్రులు, ఎంపిలు పాల్గొనాలి

## 'పేదలకు సేవలో' కార్యక్రమంలో నాయకులందరూ పాల్గొనాలి

## పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు



శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టిడిపి అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు

**గుంటూరు, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలు ప్రజలందరికీ చేరేలా పార్టీ నాయకులు సమన్వయం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లోని పార్టీ కార్యాలయ విభాగాలతో ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక సూచనలు చేశారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకుల బాధ్యతలపై ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ >>2



శనివారం మంగళం ఎర్రచందనం డిపోలో చెట్లు పరిశీలిస్తున్న డిసిఎం పవన్‌కల్యాణ్

ప్రతి ఎర్రచందనం దుంగకు

# ఇక బార్ కోడ్

## జియో ట్యాగింగ్ ద్వారా లైవ్ ట్రాకింగ్

## ఎన్ని లక్షల ఎర్రచందనం చెట్లు కొట్టేశారో ప్రపంచానికి తెలియాలి: డిసిఎం పవన్

**సచివాలయం,నవంబరు 8,ప్రభాతవార్త:** స్మగ్లర్ల చేతిలో అక్రమంగా నరకగా అటవీశాఖ అధికారులకు పట్టుబడిన ప్రతి ఎర్రచందనం దుంగకు ప్రత్యేక బార్ కోడ్,జియో ట్యాగింగ్‌తో లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,అటవీ పర్యావరణ >>2



శనివారం కళ్యాణదుర్గంలో భక్త కనకదాసు విగ్రహావిష్కరణలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్

# ఆర్డీటి సంస్థకు అనుమతి సాధిస్తాం

## రాష్ట్రపండుగగా భక్త కనకదాసు జయంతి

## కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

## కురుబలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం

**కళ్యాణదుర్గం, నవంబరు 8 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి అన్న నందమూరి తారక రామారావును, పిల్లనిచ్చిన మామ మన అందరి బాలయ్యను మూడుసార్లు, మరో మామ నందమూరి హరికృష్ణను ఒకసారి గెలిపించి రాష్ట్ర శాసనసభకు పంపిన గొప్ప ప్రజలున్న జిల్లాగా అనంతపురం ఉమ్మడి జిల్లా నిలుస్తోందని జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కూటమి ప్రభుత్వ రాష్ట్ర విద్య ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో శనివారం భక్త కనకదాసు రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న జయంతోత్సవాలు, విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తకనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించ >>2



# డిసెంబరు 1నుంచి శీతాకాల పార్లమెంటు

## 19 రోజులు సమావేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ప్రకటిస్తూ,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు >>2




# పోలవరం అథారిటీ కార్యాలయం అమరావతికే

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించనున్నారు. ఈ మేరకు అథారిటీ ప్రతిపాదనను రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు ఆహ్వానించారు. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖతో చర్చించి ఓ నిర్ణయానికి వచ్చి కార్యాలయాన్ని తరలించవచ్చేనే అభిప్రాయానికి వచ్చారు. గతంలో ప్రాజెక్ట్ అథారిటీ కార్యాలయాన్ని రాజమహేంద్రవరం తరలించాలనే ప్రతి పాదన ఉంది. ఇప్పటికే పోలవరం అథారిటీ చీఫ్ ఇంజనీర్ (పీ అండ్ డీ) ఆయన సిబ్బందిని రాజమహేంద్రవరం తరలించారు. ఇతర పాలనాపరమైన వ్యవస్థలతో కూడిన అథారిటీ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని >>2

# హైకోర్టులో కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు ప్రభుత్వ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాల తరఫున వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లను నియమించింది. ఈ మేరకు పలువురు న్యాయవాదులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై ఆయా సంస్థలకు సం బంధించిన న్యాయపరమైన వ్యవహారాలను వీరు పర్యవేక్షి ంచనున్నారు. నియమితులైన వారి వివరాల్లోకి వెళితే.. ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బసు నాం >>2



# సోమవరంలో కారు బీభత్సం

## ముగ్గురు మృతి, ఏడుగురికి గాయాలు

## మృతుల కుటుంబానికి తక్షణ సాయం రూ.25 వేలు అందచేత

**గండేపల్లి(కిర్లంపూడి)నవంబరు 8 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అన్నవరం వైపు నుండి రాజమేంద్రవరం వైపుకు వెళ్తున్న పెళ్లి బృందం కారు టైరు ఫంక్చర్ అయ్యి హైవే బస్ స్టాప్ వద్ద బస్సు కోసం చూస్తున్న వారిపైకి దూసుకుపోయింది. అంతటితో ఆగకుండా హైవే పక్కన బైకు ను, మూడు చక్రాల రిక్షాను ఢీకొట్టింది. దీంతో సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు (60) మోర్త కొండయ్య (30), ఏలేశ్వరం గ్రామానికి చెందిన బొప్పాయి కాయలు అమ్ముకునే కాకాడ రాజు (60) మృతి చెందారు. అలాగే బస్సు కోసం వేచి చూస్తున్న కొండ్రపు చైతన్య, చీపురుపల్లి స్రవంతి, బత్తిన భద్రరావు తీవ్రగాయాలు కాగా మరో నలుగురుకి గాయాలయ్యాయి. ఘటన స్థలానికి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ చేరుకుని క్షతగాత్రులను ప్రత్తిపాడు, జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రులకి పంపించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో >>2

కల్తీనెయ్యి నిందితుడు

# కటకటాల్లోకి

## ఢిల్లీకి చెందిన అజయ్‌ని అరెస్టు చేసిన సిట్



**తిరుమల,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో గతంలో కల్తీనెయ్యి సరఫరాకు రసాయనాలు సరఫరాచేసి కల్తీచేసిన కీలకనిందితుడ్ని సిబిఐ సిట్ అధికారులు కటకటాల్లోకి పంపారు. ఢిల్లీకి చెందిన అజయ్‌కుమార్ సుగంధ్ ను సిట్ అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు పంపింది. ఈ కేసులో ఇదో కీలకంగా మారడంతో సిట్ మరో అడుగు ముందుకువేసింది. నాలుగేళ్లు ఢిల్లీనుండి ఉత్తరాఖండ్‌కు >>2



బీహార్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

# బీహార్‌లో మరోసారి ఎన్డీయే ప్రభుత్వమే

## ఎన్నికల ప్రచారంలో మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి ఘన విజయం సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై ప్రజలు అత్యంత విశ్వసనీయతతో ఉన్నారని వ్యాఖ్యానించారు. శనివారం బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పాట్నాలో పర్యటించిన ఆయన, రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి మళ్లీ అధికారం కట్టబెట్టాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాల హామీలపై విమర్శలు గుప్పించారు. 'నేను బీహార్ రావడం ఇదే మొదటిసారి. ఇక్కడికి నేను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా రాలేదు, ఒక భారతీయుడిగా వచ్చాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై నాకు పూర్తి విశ్వాసం ఉంది' అని లోకేశ్ అన్నారు. బీహార్ ప్రజలు మరోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసేందుకే తాను వచ్చానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళుతోందని లోకేశ్ పేర్కొన్నారు. కానీ, బీహార్‌లోని ప్రతిపక్షాలు ఒక ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగంఇస్తామని హామీ ఇస్తున్నాయన్నారు. అది నిజాయితీగా చెప్పాలంటే ఎప్పటికీ సాధ్యం కాదని విమర్శించారు. 'ప్రతిపక్షాలు ప్రజలను పరాధీనంగా మార్చాలని చూస్తున్నాయి. అందుకే ఒక ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అంటున్నారు. మేము ఎన్డీయేలో సాధికారతను నమ్ముతాం. అందుకే మా నినాదం, ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త' అని లోకేశ్ వివరించారు. ఎన్నికల తొలి దశలో మాదిరిగానే, రాబోయే దశలోనూ ఎన్డీయే అద్భుతమైన ప్రదర్శన చేస్తుందని, బీహార్‌లో మళ్లీ ఎన్డీయే జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ ఏపీలో రూ.5,642 కోట్ల పెట్టుబడులు : మంత్రి లోకేష్ వెల్లడి

**విజయవాడ,నవంబరు 8,పభాతవార్త ప్రతినిధి:** తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ రూ.5,942 కోట్ల పెట్టుబడులతో 5 గిగావాట్ల సిలికాన్ ఇంగోట్,4 గిగావాట్ల టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుందని మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఆ సంస్థ నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో ఏర్పాటు చేసే యూనిట్ ద్వారా సుమారు 3,500 మందికి ఉపాధి అవకాశాలు...సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం అభివృద్ధి చెందుతుంది.ఆ సంస్థకు 269 ఎకరాల భూములను ఏపీఊఊసీ ద్వారా రికార్డు సమయంలో అందించాం. 2024 అక్టోబరులో సంస్థతో సంప్రదింపులు ప్రారంభించాం.2025 ఫిబ్రవరికి భూములు కేటాయించాం.ఆ ప్రాంతం పోర్టుకు సమీపంలో ఉండటంతో పాటు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రోత్సాహకాల వల్ల ఈ యూనిట్ రాష్ట్రానికి వచ్చింది. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ప్లాంటు సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు విస్తరించాలన్న ప్రణాళిక ఉంది. దేశంలోనే రెండో అతిపెద్ద సోలార్ సెల్.మాడ్యూళ్ళ తయారీ సంస్థ రాష్ట్రానికి రావడం గర్వకారణంగా ఉంది. ఆ సంస్థకు ఏపీ స్వాగతం పలుకుతోంది. రాష్ట్రం లోని యువతకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉపాధి అవకాశాలను సంస్థ కల్పిస్తుంది'అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# డబ్బుకోసమే జనార్దనరావు, సోదరునికి సాయం చేశా

## నకిలీ మద్యం కేసు విచారణలో నిందితుడు రవి వెల్లడి

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో ఆర్థిక ప్రయోజనాలను ఆశించే తాను అద్దేపల్లి జనార్దనరావు, అతని సోదరుడు జగన్మోహన్‌రావులకు సాయం చేసినట్లు నిందితుడు రవి విచారణలో వెల్లడించాడు. తనకు ఇద్దరితో పది ఏళ్ల నుంచి పరిచయం ఉందనీ, ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు రుణం ఇప్పించి సాయం చేశారని చెప్పాడు. 5 రోజుల కస్టడీలో భాగంగా సిట్, ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించారు.రవితో పాటు మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్ష్‌లను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి నిన్న (శుక్రవారం) విజయవాడ తీసుకు వచ్చారు. మిగితా వారికి విజయవాడ జైలు నుంచి తీసుకుని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించారు. అనంతరం వీరిని ఎక్సైజ్ స్టేషన్‌లో వేర్వేరుగా విచారించారు. తాము ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీలో భాగంగా సీసాల్లోకి మద్యాన్ని నింపామని ఒడిశా కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లు వెల్లడించారు. తమను జనార్దనరావు రెండు చోట్ల ఉపయోగించుకున్నాడని చెప్పారు. విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్‌లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను పర్యవేక్షి ంచిన కల్యాణ్ నకిలీ మద్యం సీసాలను విక్రయించాడు. నకిలీ మద్యం సీసాలను ఎవరు సరఫరా చేశారని పోలీసులు ప్రశ్నించగా ఏఎన్ఆర్ బార్ నుంచి జగన్మోహన్‌రావు ఆటోల్లో పంపించేవాడిని అని వివరించాడు. నకిలీ సరకు అమ్మగా వచ్చిన డబ్బులను వాటా పంచుకునే వారమన్నారు. జగ్గయ్యపేటలో తనకు గతంలో పేపర్ మిల్లు ఉందనీ, నష్టాల కారణంగా జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పాడు. 2023లో జనార్దనరావుతో కలిసి తాను గోవా వెళ్లానని విచారణలో అంగీకరించాడు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ల ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరించానని చెప్పాడు.జనార్దనరావుతో పాటు అంగోలా ఎందుకు వెళ్లావని పోలీసులు ప్రశ్నించగా డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన కోసమే సెప్టెంబరు 25న వెళ్లినట్లు సమాధానమిచ్చాడు. ములకలచెరువు వ్యవహారం బయటకు రాగానే జనార్దనరావు సూచనల మేరకు తాను అతని కంటే ముందే ఇండియాకు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో వివరించాడు. సీసాలకు అంటించే లేబుళ్లను హైదరాబాద్‌లో డిజైన్ చేయించడంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయం తీసుకున్నామని అన్నాడు. లావాదేవీల వివరాలను నిందితుడి ముందుంచి వివరాలను రాబట్టారు. లేబుళ్ల తయారీ చేసిన వారికి చెల్లించినట్లు చెప్పాడు.

# ప్రతి ఎర్రచందనం దుంగకు ఇక బార్ కోడ్

>> శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టంచేశారు.ఎర్రచందనం దుంగలు పట్టుబడిన దగ్గర నుంచి అమ్మకం జరిపే వరకు అనుమతి లేకుండా ఒక్కదుంగ కూడా పక్కదారి పట్టడానికి వీల్లేదని అటవీశాఖ అధికారులకు ఆదేశించారు.లాట్లు,నంబర్లు ఇచ్చే పాత విధానాల స్థానంలో అధునాతన సాంకేతికతతో విలువైన ఎర్రచందనం దుంగలకు భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.శనివారం తిరుపతి జిల్లా,మంగళంలోని ఎర్రచందనం డిపోని పవన్ కల్యాణ్ సందర్శించారు.డిపోలో మొత్తం 8గోడౌన్లు ఉండగా,ప్రతి గోడౌన్‌ను ప్రతి దుంగను నిశితంగా పరిశీలించారు.

**దుంగల గ్రేడ్లు,స్టాక్ రిజిస్టర్ల పరిశీలన:** ఎర్రచందనం దుంగల గోడౌన్ పరిశీలనకు వెళ్లిన పవన్‌కళ్యాణ్ మొదటి గోడౌన్‌లో భారీ సంఖ్యలో ఉన్న దుంగలను చూసి ఆశ్చర్యం వ్యక్తంచేశారు.ఎర్రచందనం స్మగ్లింగ్ కోసం ఇంత పెద్ద ఎత్తున వృక్ష సంపద విధ్వంసం జరుగుతోందా? అని అంటూ అధికారులను ప్రశ్ని ంచారు.అక్కడ సందర్శనకు ఉంచిన దుంగలను గ్రేడ్ల వారీగా పరిశీలించారు.ఎర్రచందనంతో తయారు చేసిన విగ్రహాలు,బ్రీడ్స్,చిన్న చిన్న వస్తువుల తయారీ కోసం కట్‌చేసి అమ్మకానికి ఉంచిన చిన్నచిన్న ముక్కలు,ఔషధాల తయారీలో వినియోగించే ఎర్రచందనం రంపపు పొట్టును పరిశీలించారు.అనంతరం అదే గోడౌన్‌లోని దుంగల రిజిస్టర్‌ను పరిశీలించారు.

**ప్రతి గోడౌన్ కలియదిరుగుతూ..ప్రతి దుంగని పరిశీలిస్తూ..** మంగళం ఎర్రచందనం డిపోలో ఉన్న మొత్తం 8గోడౌన్లలో పవన్ కలియదిరిగారు.దుంగలు పుచ్చు పట్టడం,పాడవడం లాంటివి జరిగే అవకాశం ఉందా అని అధికారులను అడగ్గా పుచ్చు పట్టకపోవడమే ప్రత్యేకత అని అధికారులు వివరించారు.

**జరుగుతున్న విధ్వంసం ప్రపంచానికి తెలియాలి:** డిపోలో పెద్దఎత్తున నిల్వ ఉంచిన దుంగలను చూసి అక్రమార్జన కోసంఅడవుల్లో ఇంత పెద్దఎత్తున విధ్వంసం జరుగుతుందా అని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని లక్షల చెట్లను చందనస్మగ్లర్లు నరికి వేయడం కారణంగా డిపోల్లోకి ఇన్ని లక్షల దుంగలు చేరాయన్నారు.స మగ్లర్లు ఎంతసంపద దోచుకోవడానికి ప్రయత్నించారో, ఎన్ని లక్షల చెట్లను నరికేశారో ప్రపంచం మొత్తానికి తెలియాలన్నదే తన తపన అని అన్నారు.డిపోలో కలియదిరుగుతూనే ఆ ప్రాంగణంలో ఆటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన మొక్కలను పరిశీలించారు.టెరోమా జేరా అనే విదేశీ జాతి మొక్కను ఆసక్తిగా తిలకించివివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఏపుగా,ఎత్తుగా ఎదిగే స్వభావం ఉన్న ఈ మొక్క ఆకులు మొత్తం రాలిపోయాక పూలతో కనువింద చేస్తుందని అధికారులు వివరించారు.

# సోమవరంలో కారు బీభత్సం

>>మరణించిన కుటుంబాలకు ప్రభుత్వ తక్షణ సహాయం రూ. 25 వేలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందచేత: జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం లో శనివారం ఉదయం కారు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలు పాలైన నలుగురు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ప్రమాద విషయం తెలిసిన వెంటనే జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘటన స్థలానికి చేరుకుని సకాలంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విషయం తెలియజేసిన వెంటనే చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలు తక్షణ సహాయంగా అందించాలని ఆదేశించడంతో జగ్గంపేట మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్త కొండయ్య కుటుంబానికి 25000 అందించారు.

అనంతరం ప్రత్తిపాడు మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు కుటుంబానికి ఏలేశ్వరం గ్రామానికి చెందిన కాకాడ రాజు కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున అందజేశారు. అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి జి జి హెచ్ సూపరెంటెండెంట్‌ని కలుసుకుని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

కిర్లంపూడి ఇంఛార్జ్ ఎస్ఐ రఘునందరావు కేసు నమోదు చేయగా జగ్గంపేట సిఐ వైఆర్. కె శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.మృతుల కుటుంబాలను, కృతగాత్రులను మాజీ మంత్రి తోట నరసింహం,మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు లు పరామర్శించి మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని, కృతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని కోరారు.



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్

# భక్త కనకదాసుకు నివాళి అర్పించిన సిఎం చంద్రబాబు



శనివారం భక్త కనకదాసు చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** భక్త కనక దాస జయంతి సందర్భంగా ఆయనకు ఏపీ సీఎం చంద్రబాబు నివాళిని అర్పించారు.తన కార్యాలయం లోని ఆయన చిత్రపటానికి పూల మాలతో అలం కరించి,అంజలి ఘటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు భక్త కనకదాస జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి

>> పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు కార్యకర్తల బీమా, చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. పార్టీ కార్యకర్తల బీమాకు సంబంధించిన లెటర్లు ఇంకా అందించని వారి వివరాలను సేకరించి తనకు అందజేయాలన్నారు."పేదలకు సేవలో" కార్యక్రమానికి క్రమం తప్పకుండా తాను హాజరవుతున్నానని, నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రజా సేవలో నేతలు నిబద్ధతతో వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యక్రమాలకు నాయకులు తప్పనిసరిగా హాజరై ఫీల్డ్‌లో ఉండాలని స్పష్టం చేస్తూ, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని గుర్తుచేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. నిన్న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన, విశేష ఆదరణ లభించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రతి నాయకుడు ప్రత్యేక సమయం కేటాయించాలని కోరారు. ఇక నుండి ప్రతి ప్రజాప్రతినిధి వారంలో ఒకరోజు ఖచ్చితంగా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించాలి. అర్జీల పరిష్కారాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాకు నియమించిన ఇంఛార్జి మంత్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ వివరాలను తెప్పించుకొని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని, నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో, అక్కడా పరిష్కారం చూపకపోతే రాష్ట్ర స్థాయిలో పరిష్కారం చూపించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. పార్టీ నేతలు జవాబుదారీతనంతో వ్యవహరిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా వైసీపీ నుండి వచ్చిన వారికి కొందరు ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని, సీనియర్లను, పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా బయట నుంచి వచ్చిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ఎమ్మెల్యేలకు నచ్చిన కార్యకర్తలే కాకుండా పార్టీలోని సీనియర్స్ ను కూడా కలుపుకొని పోవాలని సూచించారు. ప్రతి రోజు కార్యాచరణను అమలు చేసి, వారానికోసారి విశ్లేషించి, నెలకోసారి సమీక్షించి, ప్రజల అభిప్రాయాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నానని, ప్రతిఒక్కరి పనితీరుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని చంద్రబాబు తెలిపారు.వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందడంతో పాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. శరవేగంగా మెడికల్ కాలేజీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అసత్యాలతో అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు, ప్రజలకు అండగా నిలబడితే జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నాడన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ శ్రేణులను చైతన్యం చేయడంపై నాయకులు దృష్టి సారించాలని కోరారు. కూటమి నాయకులతో సమన్వయం, పార్టీలో క్రమశిక్షణ, సేవా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత బలపరచాలని సూచించారు. కూటమిలోని పార్టీలతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదే విధంగా ట్రస్ట్ బోర్డ్ కమిటీలను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో పార్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీటి సంస్థకు అనుమతి సాధిస్తాం

>> దంతోపాటు కనకదాసు సర్కిల్‌గా నామ కరణం చేశారు. అనంతరం ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తూ భక్త కనకదాసు సామాజిక తత్వవేత్తని, ఆయన స్ఫూర్తిని కొనియాడారు. శ్రీ భక్త కనకదాసు వారసులైన కురుబలను తెలుగుదేశం పార్టీల రాజకీయంగా అన్ని స్థాయిలలో పదవులు ఇచ్చి ప్రోత్సహించిందని ఆర్థిక పథకాలు కూడా అందించి కురుబల జీవితాలను చక్కదిద్దిందని అన్నారు. కురువలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికపరమైన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గొర్రెలకు బీమా పథకాలు అమలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. బీటీపీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మేమే బీటీపీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మేమే పూర్తి చేసేది కూడా పూర్తి చేసేది కూడా మనమే కళ్యాణదుర్గం నియోజకవర్గం బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి శంకుస్థాపన చేసింది తెలుగుదేశ మేనని, ఆ ప్రాజెక్టును పూర్తి చేసేది కూడా మనమేనని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు బిటిపి ప్రాజెక్టు పట్ల ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని సొంత డబ్బులు కూడా వ్యయం చేసి ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తు న్నారని అన్నారు. ఆర్డిటికీ అనుమతలు సాధిస్తాం కరువు జిల్లాలో సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తాం వెనుకబడిన అనంతపురం జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ డి టి సంస్థకు ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం ఫైళ్ళని తానే తీసుకొని ఢిల్లీకి వెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేశామని, అనుమతులు సాధించడమే కాదు జిల్లాలో ఆర్డిటి సేవలను ప్రోత్సహిస్తామని అందుకు తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బహిరంగ సమావేశానికి అధ్యక్షత వహించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత భావితరాల భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అకుంఠిత దీక్ష దక్షతలతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల ప్రతిపక్షం పాలనలో బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు పట్టించుకోలేదని గంపెడు మట్టిని కూడా తీయలేకపోయారని విమర్శించారు. కరువు పీడిత ప్రాంతంగా అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల జీవనాడి రైతుల కలల ప్రాజెక్టు బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీకి బీసీలే బలమని అందుకే బీసీ సామాజిక వర్గాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అభివృద్ధి బాటలో నడుపుతున్నారని అన్నారు. కురుబల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కురుబలకు జీవనాధారమైన గొర్రెల పెంపకానికి రుణాలు గొర్రెలకు భీమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పోలవరం అథారిటీ కార్యాలయం అమరావతికే

>>అమరావతికి తరలి స్తామంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అథారిటీ సీఈవో,కార్యదర్శితో పాటు ఇతర సిబ్బంది, ఈ సంస్థ కార్యక లాపాలను అమరావతి నుంచి చేపట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం సీఈఓ అతుల్‌జైన్ అధ్యక్షతన పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ 17వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పనుల పురోగతి,పునరావాసం,భూసేకరణతో పాటు అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఒప్పందం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. ఏపీ నుంచి జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ నర్సి ంహమూర్తి పునరా వాస కమిషనర్ ప్రశాంతి హాజరయ్యారు.

# కల్తీనెయ్యి నిందితుడు కటకటాల్లోకి

>> బోలేబాబా డెయిరీకి మోనోగ్రీజారాయిడ్స్, అసిటిక్‌యాసిడ్ వంటి రసాయనాలను డ్రమ్ముల్లో పంపాడనేది ఆధారాలు రాబట్టింది. 90శాతం కల్తీనెయ్యిలో పామాయిల్ కలిపాడనేది ఇప్పుడు సంచలనం. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన సూత్రధారిలో మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్న అప్పన్నను సిట్ కటాకటాల్లోకి పంపింది. 2022వ సంవత్సరం నుండి 2024వరకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కుట్రలో ఇంకా సిట్ దర్యాప్తు కొనసాగిస్తూనే ఉంది. వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై సిట్ అధికారులు మరింత లోతుగా విచారణ సాగిస్తూ నిందితులను అరెస్ట్‌చేస్తుండటం జరుగుతోంది. 2020 నుండి 2024వరకు గతంలో వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏ మేరకు నిబంధనలు పాటించి నెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి అసలు సూత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటికే సిట్ టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను విచారణ చేసింది. ఇప్పుడు గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీ చేసే కోణంలో అవసరమైన కీలక సమాచారం రాబడుతున్నట్లు తెలుస్తోంది.

**మరింత లోతైన విచారణ దిశగా అడుగులు:** తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసరఫరా చేయాల్సి న సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది సిట్ కీలకంగా సేకరించిన సమాచారం. 2024 జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన అప్పటి టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం కూడా విదితమే. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది.ఎందుకు కేసులునమోదు చేయించలేదనేది సూత్రధారుల నుండే రాబట్టేందుకు చూస్తున్నారు.

# డిసెంబరు 1నుంచి శీతాకాల పార్లమెంటు

>> అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. గతేడాది శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి. 26 రోజుల వ్యవధిలో లోక్‌సభ 20 సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశమయ్యాయి. ఆ సెషన్‌లో లోక్‌సభ ఉత్పాదకత 54.5 శాతంగా, రాజ్యసభ ఉత్పాదకత 40 శాతంగా నమోదైంది. అప్పుడు ఐదు బిల్లులను ప్రవేశపెట్టగా, 'భారతీయ వాయుయాన్ విధేయక్ 2024' బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు 21రోజుల పాటు జరిగాయి. ఆ సమావేశాల్లో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో ఉభయ సభల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. లోక్‌సభ కేవలం 31 శాతం, రాజ్యసభ 38.8శాతం ఉత్పాదకతను మాత్రమే నమోదుచేశాయి. ఆసెషన్‌లో 15 బిల్లులు చట్టరూపం దాల్చాయి.

# హైకోర్టులో కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లు

>> చారయ్య నాయుడును నియమించారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తరఫున జి. సాయి నారాయణ రావు, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) తరఫున ఎం. శివకుమార్ వాదనలు వినిపించనున్నారు. అలాగే, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా వల్లభనేని శాంతిశ్రీ నియమితులయ్యారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని ఏపీ గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సొసైటీలతో పాటు ఏపీ ఆశ్రమ పాఠశాలల సొసైటీకి కలిపి న్యాయవాది తర్లాడ వినోద్‌కుమార్‌ను స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి రానున్నాయి.

# యుపిలో నీట్ విద్యార్థి ఆత్మహత్య

**కాన్పూర్, నవంబరు 8:** నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థి తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో చోటుచేసుకుంది. ఆత్మహత్యకు ముందు తన తల్లిదండ్రులను క్షమించమని కోరుతూ విద్యార్థి రాసిన సూసైడ్ నోట్ కంటతడి పెట్టిస్తోంది. రాంపూర్‌కు చెందిన మహమ్మద్ ఆన్ (21) నీట్ కోచింగ్ కోసం కాన్పూర్‌లోని రావత్‌పూర్‌లో ఉన్న ఓ హాస్టల్‌లో నాలుగు రోజుల క్రితమే చేరాడు.అతని రూమ్‌మేట్ ఇమ్దాద్ హసన్ ప్రార్థనలకు వెళ్దామని పిలవగా,మహమ్మద్ నిరాకరించాడు. ఇమ్దాద్ తిరిగి వచ్చి చూసేసరికి గదికి లోపలి నుంచి గడియ పెట్టి ఉంది.

## వారం - వర్జ్యం

09-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
పంచమి రా.1.59
ఆరుద్ర రా.8.10, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.32 - 9.03
దు.సా.4.04-4.46
శుభసమయం : ఉ.6.30-7.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారి శ్రామిక కళారంగాల లోని వారికి కొంత అనుకూలం. అయోమయం, అస్పష్ట అనుమానాలకు దారితీస్తాయి.

**వృషభం:** జీవితభాగస్వామితో స్పర్థలు ఏర్పడ కుండా జాగ్రత్తలు తీసుకోండి. భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** సుదూర ప్రాంత ప్రయాణాలకు తాత్కాలిక విరామం ఏర్పడుతుంది, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**కర్కాటకం:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడు తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగు పడు తుంది.పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**సింహం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆప్తుల నుండి ముఖ్య సమాచారం అందు కుంటారు. స్త్రీ మూలంగా ధనలాభం. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**తుల :** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో చేదు అనుభవాలు చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** స్వంత మనుషుల మీద ఆరోపణ లను ఏకపక్షముగా నమ్మకండి. పెట్టుబడులలో తొందరపాటు వద్దు. వస్త్రలాభం పొందుతారు.

**మకరం:** శత్రు వర్గము నుండి పరోక్షముగా చికాకులు ఏర్పడినా సులువుగానే తప్పించు కుంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం:** సమయమును వృధాకానివ్వకుండా అంశా లను అనుకూలముగా మార్చుకుంటారు. కీలక నిర్ణ యాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**మీనం :** ఆర్థికంగా ఋణాలు తీర్చకపోయి కొత్త ఋణాలు చేయరు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## కార్తికమాసం శివదర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** కార్తీక మాసం శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయం శివ రాత్రిని మరపించింది. ఎటు చూసినా భక్త జనమే. ఉదయం నుంచి ఆలయంలో శివ నామస్మరణతో మార్మోగింది. అయితే కార్తీక మాసంలో భక్తజనులకు సంబంధించి అవ గాహన ఉన్న ఇఒ డి.బాపిరెడ్డి చక్కటి ఏర్పాట్లు చేసారు. ఉదయం నుంచి ఆలయంలోని క్యూలైన్ల వద్ద భక్తులకు సత్వర దర్శనం-సుదర్శనం కల్పించుటకు చర్యలు తీసుకున్నారు. సాధారణంగా శని,ఆది, సోమవారాల్లో ఆలయానికి భక్తుల తాకిటి అధికంగా ఉంటుంది. అయితే కార్తీక మాసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ సిబ్బందిని జాగృతపరచారు. ఎవ్వరికి ఇబ్బంది లేకుండా లఘుదర్శనంతో సుదర్శనం ఏర్పాటు చేసారు. కార్తిక మాసంలో శివదర్శనం శ్రేష్టమని చెబు తారు. అయితే దక్షిణ భారత దేశంలోని శైవ క్షేత్రాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిసు న్నాడు. అయితే భక్తిభావంతో పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు సరైన సమాచారం లేదన్నారు.

# అమరావతి నుంచి జనవరిలో క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరణ!

- కుప్పంలో 7 పరిశ్రమలకు రూ. 2,203 కోట్లతో వర్చువల్ శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు



అమరావతినుంచి కుప్పం ప్రజలు, రైతులతో వర్చువల్ విధానంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**కుప్పం, నవంబర్ 8 ప్రభాతవార్త** పిల్లలకు ఆస్తికంటే మంచి చదువు, సంప్రదాయాలు ఇవ్వాలని తన తపన అంతా భావితరాల కోసమేనని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం అమరావతి నుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో రూ2203కోట్లతో ఏర్పాటయ్యే ఆదిత్య బిర్లా, మదర్ డెయిరీ, శ్రీజ డెయిరీ, ఎస్విఎఫ్ సోయా, ఏస్ ఇ ంటర్నేషనల్, ఇ-రాయిస్, అలీప్ తదితర ఏడు పరిశ్రమలకు సిఎం శ ంకుస్థాపన చేశారు. అనంతరం పారిశ్రామికవేత్తలు, కుప్పం ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. కుప్పంలో ఇంకా 6339కోట్లతో మరో ఎనిమిది పరి శ్రమలు రానున్నాయని ప్రకటించారు. తమది సంక్షేమ ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేశామని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఈజ్ఆఫ్ డూయింగ్ విధానంలో ముందుకుసాగుతున్నామన్నారు. శు క్రవారం ఒక్కరోజే ఎస్ఎపిజి ద్వారా లక్ష కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త ,ఇంటికో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ)నిపుణుల ద్వారా చరిత్ర సృష్టిస్తామన్నారు. జనవరినెలలో రాజధాని అమరావతి నుంచి క్వాంటం కంప్యూటర్‌ను ఆవిష్కరిస్తామని ప్రకటించారు. రాష్ట్రానికి మున్ముందు భారీపరిశ్రమలు రానున్నట్లు చెప్పారు. వైజాగ్‌కు గూగుల్ డేటా సెంటర్ తెచ్చామని అలాగే వైజాగ్‌కు యాభై బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సేఫ్‌సిటీ, ఏరోస్పేస్, క్వాంటంవా ్యలీ, డ్రోన్ సిటీలనుఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హై డ్రోజన్ హబ్‌గా మార్చుతున్నట్లు సిఎం ప్రస్తావించారు. గతంలో తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ప్రారంభించగా నేడు దేశంలోనే ప్రముఖ స్థానానికి వెళ్లిందన్నారు. గతంలో తీసుకువచ్చిన ఐ.టి.పాలసీతో నేడు విదేశాల్లో ఎంతోమంది తెలుగువారు స్థిరపడ్డారనే విషయం గుర్తు చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతులు 33వేల ఎకరాలు ల్యాండ్ పూలి ంగ్ విధానంలో ఇచ్చారన్నారు. వారికి భూములు అభివృద్ధి చేశక కొంతమేర అప్పగించామని తద్వారా భూముల ధర అమాంతం పెరిగిందన్నారు. ప్రజలు పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తే ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం : రాష్ట్రంలో తొలిదఫా లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేస్తున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇందుకై డ్వాక్రా సంఘాల మహిళలను ప్రోత్స హిస్తున్నట్లు చెప్పారు. పాతికేళ్ల క్రితం మహిళల అభివృద్ధికి చర్యలుచేపట్టామన్నారు. నేడు మహిళల ఖాతాల్లో 25వేల కోట్ల కార్పస్ ఫండ్ ఉందన్నారు. ఇ ంటికో పారిశ్రామికవేత్త రావాలనేది తన ఆశయమన్నారు. విద్య అనేది సమస్య కాదని ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలు ప్రోత్స హించాలని సూచించారు. స్థానిక ఉత్పత్తులు, స్థానిక వనరులను పారిశ్రామికవేత ్తలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు కూడా పరిశ్రమలకు సోలార్ రూఫ్‌టాప్‌లపై దృష్టి సారించాలని సూచించారు. కుప్పంలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు నీటి ఇబ ్బంది లేకుండా కృష్ణాజలాలు తీసుకువచ్చామన్నారు. కుప్పం నుంచే బిందుసేద్యాన్ని దేశానికి పరిచయం చేశామని సిఎం గుర్తు చేశారు. కుప్పంలో పాల ఉత్పత్తి పది లక్షల లీటర్లకు చేరేలా చర్యలుచేపట్టామన్నారు. సంజీవని ప్రాజెక్ట్ గేమ్ ఛేంజర్ : కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన సంజీవని ప్రాజెక్ట్ దేశానికి గేమ్ ఛేంజర్ లాంటిదని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర సన్నిధిలో రుద్రహోమం



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ప్రముఖ శైవాలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా శనివారం రుద్రహోమం ఆరంభమైంది. గతనెల నుండి పలు హోమాలు చేపడుతున్నారు. శనివారం రుద్రహోమంలోభక్తులు పాల్గొన్నారు. 500 రూపాయలు చెల్లించి గృహస్థ భక్తులు ఈ హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## కల్యాణకట్ట, లడ్డూకౌంటర్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు

- పరిశుభ్రత విషయంలో రాజీలేదు : అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు, సమాచారం కోసం కల్యాణకట్ట,లడ్డూవితరణకౌంటర్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు ప్రారంభిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. లడ్డూకౌంటర్‌ల వద్ద, వైకుంఠం కంపార్టుమెంట్లలో పరిశుభ్రత విషయంలో రాజీలేదన్నారు. గోపార్క్‌టెక్నాలజీ ప్రైవేట్ లిమిటడ్ సంస్థ తిరుమలలో పార్కింగ్ సమస్య, స్మార్ట్‌ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రీబుకింగ్ వంటివాటి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ తెలిపారు. అన్నప్రసాదం, క్యూలైన్లనిర్వహణ, లడ్డూకౌంటర్ విభాగాలపై భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించే సమయంలో చేతులకు గ్లౌజ్‌లు ధరించాలన్నారు. శనివారం తిరుమలలో జరిగిన సమావేశంలో సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్(ఆర్1),సోమన్నారాయణ(ఆరోగ్యం), రాజేంద్ర(అన్నదానం), ,క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## పరకామణి చోరీ కేసులో కీలక నిందితుడు సివి రవికుమార్, అతని కుటుంబసభ్యులను విచారించిన సిఐడి అధికారులు



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023లో జరిగిన అమెరికన్ డాలర్ల చోరీ కేసులో సిఐడి అధికారులు దర్యాప్తుపురోగతి సాధిస్తున్నారు. ఈ కేసులో కీలకనిందితుడు సివి రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో అత్యంత భద్రతనడుమ విచారణ చేశారు. సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీ,న్యాయసలహాఅధికారి అడిగిన చోరీకి సంబంధించిన ప్రశ్నలకు రవికుమార్ సమాధానాలు దాటవేశారని తెలుస్తోంది. పరకామణితోబాటు పెద్దజీయర్‌మఠంలో ఉద్యోగిగా 45వేల రూపాయలు జీతం తీసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న నీకు 14కోట్ల రూపాయలకుపైగా విలువైన ఆస్తులు ఎలా సంపాదించావు ?ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్‌డ్యూటీ ఫీజుకు 42లక్షలు రూపాయలు ఎక్కడ నుండి ఎవరి నుండి తీసుకున్నావు అనే ప్రశ్నలు సంధించారు.అయితే వీటన్నిటికీ అతని నుండి సమాధానాలు పొంతనలేకుండా వినిపించాడని సమాచారం. కాగా ఇదే కేసులో 2023లో తిరుమలలో పనిచేసిన గత సిఐ జగన్మోహన్‌రెడ్డిని, సిఐ చంద్రశేఖర్‌ను, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను పోలీసు అధికారులు విఆర్‌కు పంపడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ కేసులో వీరిని త్వరలోనే విచారణ చేపట్టే సూచనలు ఉన్నాయి. ఇంకా శనివారం పరకామణి డిప్యూటీ ఇఒ , కొందరు సిబ్బందిని సిఐడి విచారణ చేపట్టి అవసరమైన సమాచారం రాబట్టింది.

# పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడంపై సిఎం చంద్రబాబుకు శ్రద్ధ లేదు :పిసిసి అధ్యక్షురాలు షర్మిళ



**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబుకు నదుల అనుసంధానంపై ఉన్న శ్రద్ధ. పోలవరం పూర్తి చేయడంపై లేదని పీసీసీ అధ్యక్షురాలు వై.షర్మిళారెడ్డి వాఖ్యానించారు. ఈ మేరకు షర్మిళ పీసీసీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.నిన్న బనకచర్ల, నేడు నల్లమల సాగర్.. పోలవరం లింక్ ప్రాజెక్టుకు అనుమతులు రాకున్నా చంద్రబాబు ఆశ మాత్రం చావలేదని షర్మిల వ్యాఖ్యానించారు. పనికి రాని ప్రాజెక్ట్ కు డీపీఆర్‌ల మీద , నిధుల సమీకరణ మీద పెట్టే దృష్టిని ఇతర ప్రాజెక్టులపై పెట్టడం లేదన్నారుజ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై పెట్టడం లేదన్నారు. పోలవరంతో పాటు 56 ప్రాజెక్టులు పెండింగ్ లో ఉంటే, వాటిని గాలికొదిలేసి లింక్ ప్రాజెక్ట్ జలయజ్ఞానికి నిధులు లేవు కానీ.. రూ.58 వేల కోట్లతో పోలవరం నల్లమల సాగర్ లింక్ కడతారట అని ఏద్దేవా చేసారు. ఇది భారీ అవినీతికి స్కెచ్ కాకపోతే మరేంటి అని ప్రశ్నించారు. లింక్ ప్రాజెక్ట్ తో ఉపయోగం లేదని నిపుణులు మొత్తుకుంటున్నా.. డీపీఆర్ పేరిట హడావిడి ఎందుకు ? అన్నారు. పోలవరం,పెండింగ్ జలయజ్ఞం ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికున్నది సవతి తల్లి ప్రేమ అన్నారు. ఎత్తు తగ్గించి కేంద్రం అన్యాయం చేసినా నోరు మెదపనిది ఇందుకే. పోలవరం ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 కు కుదించి జీవనాడిలో జీవం తీశారు. రూ.25వేల కోట్ల ఆర్ అండ్ ఆర్ మిగులు కోసం ప్రాజెక్టుని డ్యామ్ గా మార్చారు. 7 లక్షల ఎకరాలకు, 25 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు, 30 లక్షల మందికి మంచి నీరు అందించే పోలవరం ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చి ప్రశ్నార్థకం చేశారన్నారు. బ్యారేజ్ గా తప్ప బహుళార్థక సాధకంగా పనికి రాకుండా చేశారన్నారు.సర్వం కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం అందక తీరని ద్రోహం చేశారు.జాతీయ హోదా ప్రాజెక్టుకి కేంద్రం ఇంత అన్యాయం చేస్తుంటే, మిగులు బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రయోజనాలకు సమాధి కడుతున్నారన్నారు. కూటమిలో పెద్దన్న పాత్ర పోషించే చంద్రబాబు గారు నోరుమెదపకుండా ,. లింక్ పేరుతో హంగామా చేయడం దుర్మార్గం అన్నారు. బాబుకి ఏటీఎం గా పనికొచ్చేందుకే ఈ కొత్త ప్రాజెక్టు అన్నారు.జరాష్ట్రంలో జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్ట్ ల సంఖ్య 56 అన్నారు. ఇవ్వాల్టి అంచనాల ప్రకారం పూర్తి చేయాలంటే కావాల్సిన నిధులు రూ. 60 వేల కోట్లు అవుతుందన్నారు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే అందుబాటులోకి వచ్చే సాగునీటి లభ్యత 581 టీఎంసీలు అన్నారు. సాగుబడి జరిగే అదనపు విస్తీర్ణం అక్షరాల 54 లక్షల ఎకరాలు అన్నారు. గోదావరి లింక్ ప్రాజెక్టుకు పెట్టే 80 వేల కోట్ల నిధులతో జలయజ్ఞం పూర్తి చేస్తే అదనంగా 30 లక్షల ఎకరాలకు ప్రయోజనం అన్నారు. ఇంత తెలిసి చంద్రబాబు గారు పెండింగ్ ప్రాజెక్ట్ లపై కన్నెత్తి చూడటం లేదంటే.. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎంతుందో అర్థమవుతుందన్నారు.

## న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సాయం కోసం రూ. 46 కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## జగన్ పేటియం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

**శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెంచి పోషిస్తున్న పేటీఎం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ హెచ్చరించారు. తల్లి, చెల్లిని కూడా వదలకుండా వ్యక్తిత్వ హననం చేయించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. కల్తీమద్యంతో 30 వేల మంది ప్రాణాలు తీసి ఎందరో తల్లులకు గుండెకోత మిగిల్చారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టించి వారిని జైలుకు పంపుతూ.. తల్లిదండ్రులకు ఆవేదన మిగుల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలతో జగన్ చేయిస్తున్న వికృత చేష్టల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అనురాధ సూచించారు. భాస్కర్ రెడ్డి లాంటి చెంచాలను జగన్ ఎందరిని ప్రయోగించినా.. వారంతా కటకటాల వెనక్కి వెళ్లక తప్పదని తెలిపారు. పనికిమాలిన పేటీఎం బ్యాచ్‌తో ఇంకెంత కాలం విషప్రచారం సాగిస్తారు అని ప్రశ్నించారు. తలా తోక లేకుండా అర్థం లేని వ్యాఖ్యలతో మహిళల్ని కించపరిచే మీరు అసలు మనుషులేనా అని నిలదీశారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదా అని ఆక్షేపించారు.

# ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం వైపు ఆకర్షణ పెరుగుతోంది

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు



**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతి నిధి:** ప్రపంచవ్యాప్తంగా సోషలిజం పట్ల ఆకర్షణ పెరుగుతోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. తొలి సోషలిస్టు విప్లవ దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కమిటీ ఆధ్వర్యాన రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు జరిగింది. అనంతరం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో "సోషలిజం ఔన్నత్యం సామ్రాజ్యవాద ప్రమాదం అనే అంశంపై శుక్రవారం రాత్రి బాగా పొద్దుపోయేంత వరకు జరిగిన సభలో బి.వి రాఘవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్‌లో సోషలిస్టు జోహ్రాన్ మమ్దానీ సాధించిన ఘన విజయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వ్యాప్త పెత్తనం కోసం, సామ్రాజ్యవాద విధానాల అమలుకోసం ఒత్తిడి చేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో న్యూయార్క్ ప్రజానీకం సోషలిస్టు మమ్దాని వైపు నిలిచారని చెప్పారు. ఇదొక్కటే కాదని, ఇటీవల అమెరికాలో యువతపై నిర్వహించిన ఒక సర్వేలో 60 శాతం మంది సోషలిజం కావాలని కోరుకుంటున్నారని తేలిం దని చెప్పారు. రాజరికపాలన సాగిస్తున్న ట్రంప్ విధానాలపై అమెరికాలోని 200 పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు భారీ ఎత్తున జరిగాయని తెలిపారు. పపంచ సంపదను దోచుకుని అమెరికాలో పెట్టడం తప్ప అక్కడ ప్రజలకు పెట్టుబడిదారీ విధానం చేస్తున్నదేమీ లేదని అర్థం అయిందన్నారు. దీంతో అక్కడి యువ తలో సోషలిజం వైపు మొగ్గ పెరుగుతోందని తేలిందన్నారు. గత 40 రోజుల నుండి అమెరికాలో పాలన నిలిచిపోయిందని, వేతనాలు చెల్లించకపోవడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. అమెరికాలో ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ట్రంప్ ఓడిపోతున్నారని, రాజరికం వద్దనే ప్రదర్శనలు అందులో భాగమేనని తెలిపారు. రష్యాలో సోష లిజం పాలన కూలిపోయిన తరువాత పెట్టు బడిదారీ విధానాన్ని భరించాల్సిం దేనని ప్రజలు భావించారని అన్నారు. ఇప్పుడు వారే సోషలిజం వైపు మళ్లుతున్నారని అన్నారు. ప్రపంచంలో వ్యాపారం 40 శాతం తగ్గిందని, పెట్టుబడిదారీ విధానం క్షీ ణిస్తోందని చెప్పడానికి ఇదే ప్రత్యక్ష ఉదాహరణని అన్నారు. ఆ విధానం ప్రజలకు ఉపాధి కల్పించ లేకపోతోందని చెప్పారు. కష్టాల పాల్జేస్తున్న పెట్టుబడిదారీ విధానాన్ని తొల గించుకోవాలనే నిర్ణయానికి ప్రజానీకం వస్తోందని, ఈ పరిణామాలన్ని సోషలిజానిదే భవిష్యత్తు అని స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. డాలర్ విలువ తగ్గు తోందని, అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీస్తోందని అన్నారు.

## అక్షరాలు పొందికగా రాయటం నేర్పిస్తున్న టీచర్ ఫిరోజ్‌బాషాకు అభినందన: మంత్రి లోకేష్




తరగతి గదిలో ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్‌బాషా

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** పిల్లల తలరాత మార్చే విద్యను అందిస్తూ, అందమైన అక్షరాలు పొందికగా రాయడం నేర్పిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు మెయిన్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషాకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా...అంటూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మేరకు శుక్రవారం సాయంత్రం ప్రకటన చేశారు. ప్రతి రోజూ ఉదయం ముందుగా స్కూలుకు వెళ్లి, సాయంత్రం అదనపు సమయం స్కూలులోనే ఉంటూ విద్యార్థులకు క్లాసులు తీసుకునే మీ కమిట్మెంట్‌కు హ్యాట్సాఫ్ అని పేర్కొన్నారు.. మీరు పిల్లలకు నేర్పిన తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ డిజిటల్ ప్రింటింగ్‌లా అందంగా ఉంది. పిల్లలకు వివిధ సబ్జెక్టుల్లో ఉన్న భయాలను పోగొట్టేందుకు, వారిలో ఒకరిగా కలిసిపోతూ ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. స్కూల్లో ప్రస్తుతం 200 మంది పిల్లలు చదువుతుండడం గొప్ప విషయం అని, ఇదే ప్రభుత్వ పాఠశాలల్లో నేను కోరుకుంటున్న మార్పు అని పేర్కొన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు తన శక్తి మేర కృషి చేస్తున్న షేక్ ఫిరోజ్ బాషాకు, సహకరిస్తున్న తోటి టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు అంటూ మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వారిపై సత్వరం చర్యలు తీసుకోవాలి

- 17న ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



**చిత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి చేసిన వారిపై సత్వరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిరసనతో పాటు ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ అన్నారు. చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో శనివారం ఎంఆర్‌పిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరిగి నెల రోజులు కావస్తున్న ఇప్పటి వరకు పోలీసు శాఖ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. దాడికి గురైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడు కావడంతోనే ఇతర శాఖలు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే రౌడీషీటర్లు ఎన్‌కౌంటర్లకు గురైతే స్పందించి సుమోటోగా కేసులు తీసుకునే మానవ హక్కుల కమీషన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని సుమోటోగా తీసుకోకపోవడం దళితులకు జరుగుతున్న అన్యాయాలకు నిదర్శ నంగా నిలు స్తోం దన్నారు. ఇటు పోలీసులతో పాటు న్యాయ విభా గాలు ఈ విషయంను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి అనంతరం సొంత రాష్ట్రానికి వెళ్ళిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి అక్కడ సైతం ఆయనకు అధికారులు సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహించడానికి ఈ నెల 17వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా వున్న మాదిగ సోదరులు ఛలో ఢిల్లీ కార్యక్రమంకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కుటుంబ కలహాలతో భార్యపై హత్యాయత్నం

- భర్త ఆత్మహత్య, కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 8 (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో దంపతుల మధ్య తలెత్తిన కుటుంబ కలహాల కారణంగా ఏర్పడ్డ వివాదం చివరకు భార్యపై హత్యాయత్నం చేసి ఆపై భర్త ఆత్మహత్య చేసుకోవడంతో హృదయ విధరకంగా సంఘటనగా మారింది . దీంతో వారిద్దరికీ చెందిన కుమారుడు, కుమార్తె అనాధలుగా మిగిలారు. ఒకపక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీలో చోటు చేసుకోగా.. మరోపక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ పోలీసు సర్కిల్ కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్య డ్రైవర్స్ కాలనీలో హత్యాయత్నానికి గురికాగా.. భర్త తాళ్లరేవు మండలం పటవల గ్రామ శివారులో ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించి కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు, కోరంగి ఎస్సై పి సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం ఈ ఘటనలో భార్య చీపురుపల్లి దేవి తీవ్ర గాయాల పాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఆమె భర్త చీపురుపల్లి రాజేష్ (38) ఆత్మహత్యకు పాల్పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కోరంగి ఎస్సై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. బార్బర్ వృత్తి చేసుకుంటున్న రాజేష్ భార్యాపిల్లలతో కర్ణాటకలో ఉంటున్నాడు. అయితే ఇటీవల దీపావళి సందర్భంగా రాజేష్ స్వగ్రామమైన కాజులూరు మండలం శీల గ్రామానికి వచ్చారు. రాజేష్ భార్య దేవి కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీకి వాళ్ల పుట్టింటికి వెళ్ళగా శుక్రవారం సాయంత్రం వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు ఎక్కువ అవ్వడంతో న్యాయవాది ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించి అనంతరం చాకుతో భార్య దేవిని భర్త రాజేష్ తీవ్రంగా గాయపరిచి వారి ఇద్దరి పిల్లలను తీసుకుని రాజేష్ స్వగ్రామమైన శీల వెళుతూ.. పటవల గ్రామపంచాయతీ పరిధిలోని మంజేరు రోడ్డు సమీపంలో తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తీసుకుని, భార్యపై దాడి చేసిన కత్తితో అతను పీక కోసుకుని పిల్లలను అక్కడే వదిలేసి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణకు సమాచారం రాగా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరికి తరలించారు. దీనిపై కోరింగ ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద హత్యాయత్నానికి గురైన దేవి తీవ్ర గాయాల పాలవడంతో ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నది.

9-11P g7exHMNWJQE.qxd:9-11P g7exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



# డ్వాక్రా మహిళల ఉపాధికి పెద్దపీట

## - మూడు క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
## - మరో ఆరింటికి సూత్రప్రాయ అంగీకారం

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** డ్వాక్రా మహిళల ఉపాధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కల్పనకు అవకాశమున్న కీలక రంగాలను గుర్తించి వారికి చేయూత అందిస్తోంది. ఇప్పటికే 9 ప్రాంతాలను ఎంపిక చేసి కేంద్రానికి నివేదించింది. గుంటూరు జిల్లాలో పచ్చళ్ళ తయారీ,బాప్ట,కర్నూలు జిల్లాల్లో చేనేత క్లస్టర్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. మరో ఆరు క్లస్టర్ల ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. వారం,పది రోజుల్లో వీటిని గ్రీన్ సిగ్నల్ లభించనుంది. తమ ఆమోదంతో సంబంధం లేకుండా పనులు ప్రారంభించాలని ఇప్పటికే కేంద్ర అధికారులు రాష్ట్రానికి సమాచారమిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 11,475 మందికి లబ్ధి చేకూరనుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నాయి. 9 క్లస్టర్ల ఏర్పాటుకు గాను రూ.100 కోట్ల వ్యయం కానుంది. ఈ మేరకు ఇప్పటికే నివేదికలను సిద్ధం చేసి సెర్ప్ అధికారులు కేంద్రానికి నివేదించారు. పచ్చళ్ళ తయారీ క్లస్టర్‌కు రూ.22 కోట్లు,చేనేత క్లస్టర్లకు రూ.5 కోట్ల చొప్పున ఇప్పటికే కేటాయించింది. పచ్చళ్ళ తయారీ క్లస్టర్‌తో గుంటూరు జిల్లాలో 2,500 మంది డ్వాక్రా మహిళలకు లబ్ధి చేకూరనుంది. అంపశయ్యపై ఉన్న చేనేతకు ఆధునికత జోడించేందుకు క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు,బాపట్ల జిల్లాలో చీరాల నేత చీరెల తయారీకి ప్రసిద్ధి. వీటితో పాటు తిరుపతి,విజయనగరం లోనూ మరో రెండు చేనేత క్లస్టర్లు రానున్నాయి. ఒక్కో చోట 200 మంది చేనేతలను ఒక సమూహంగా చేసి క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. విజయనగరం జిల్లాలో ప్రత్యేకంగా మిల్లెట్ క్లస్టర్ ఏర్పాటు కానుంది. దీంతో 1000 మందికి లబ్ధి చేకూరుతుంది.

ప్రకాశం జిల్లా,కొత్తపట్నం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ఇక్కడ 1500 మందికి ఉపాధి లభించనుంది. ఎన్టీఆర్ జిల్లా జక్కంపూడి పరిధిలో సాంకేతిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయనుంది.

దీనికి రూ.41 కోట్ల వ్యయం కానుంది. 5025 మందికి లబ్ధి చేకూరుతుంది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ కేంద్రంగా ఆహార ఉత్పత్తుల క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ 700 మందికి ఉపాధి లభిస్తుంది.



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మ ఆలయంలో సంకటహార చతుర్థి పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 8, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం సంకటహరచతుర్థి పూజాదికాలు వేదమంత్ర పఠనాలతో నిర్వహించారు. శ్రీ స్వామివారికి అభిషేకం నిర్వహించి హోమాది క్రతువులు పూర్తి చేశారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ పాల్గొన్నారు.

**- దుర్గమ్మవారి ఆలయాభివృద్ధి పనులకు రు.10లక్షల విరాళం:**
దుర్గమ్మవారి ఆలయంలో జరిగే పలు అభివృద్ధి పనులకు విజయవాడకు చెందిన ప్రకాష్ ఆర్ట్స్ అధినేత సిడివి సుబ్బారావు, పుష్పలత దంపతులు, వారి కుమార్తె మణి లక్ష్మి రషిత, తల్లి రామమణి, లతె కలిసి శనివారం రు.10 లక్షల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటో లను ఇఓ చైర్మన్లు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

**- సౌకర్యాలకల్పనలో రాజీ లేదు :**
దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందించే సౌకర్యాల కల్పనలో రాజీ లేదని ఇఓ వికె శీనా నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్నదాన భవనం, లడ్డూపోటు, లను పరిశీలించి ఇంజనీర్లనడిగి వివరాలు తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ త్వరితంగా నిర్మాణాలు భక్తులకు అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు**
దుర్గమ్మవారి ఆలయంలో శనివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవారు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

**- దాతల విరాళాలు:**
దుర్గమ్మ ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణ పథకానికి మంగళగిరికి చెందిన పోలవరపు వెంకట సాయి, మనోజ్ చౌదరి, నీరజ వారి కుటుంబీకులు రు.1,00,501ల విరాళాన్ని శనివారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన కొడాలి సుబ్బారావు, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం ను వారి కుమార్డు కొడాలి నగేష్‌బాబు పేరిట అందించారు.

దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటో అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# డివైడర్‌ను ఢీకొట్టి పల్టీకొట్టిన ఇన్నోవా.. హైవేపై దగ్ధం

**చిట్యాల రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామశివారులో జాతీయ రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాదుకు చెందిన ప్రకాష్ పటేల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇన్నోవా కారులో హైదరాబాదు నుంచి చైన్నై కు బయలుదేరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారుకు రాగానే యూటర్న్ వద్ద తెల్లవారుజామున డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టి అవతలి వైపు రోడ్డుపై అడ్డుగా పడింది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ఉన్నవారు గమనించి వెంటనే బయటకి వచ్చారు. ప్రమాదం చోటు చేసుకున్న కారులో 8 మంది ఉండగా ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికంగా ఉన్నటువంటి వాహనదారులు కారు పల్టీ పడిన వెంటనే కారులో ఉన్నవారికి సహాయం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికే కారులో మంటలు చెలరేగుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శకటం వచ్చేలోగా కారు పూర్తిగా దగ్ధమైంది. ఈప్రమాదంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై అడ్డంగా పడడంతో అక్కడ కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్ హెచ్ఏఐ, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వాహనాన్ని పక్కకు తరలించి, ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక వాహనదారులు వారికి సహాయం అందించడంతో స్థానిక ఎస్సై మామిడి రవికుమార్ వారిని అభినందించారు.

# ఏపీఎస్ ఆర్టీసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా గుడిసె దేవానంద్

## ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎవి రాజు



నూతనంగా ఎన్నికయిన పీఎస్ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం,సభ్యులు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ను ఎన్నుకున్నట్లు ఆ సంస్థ జనరల్ సెక్రటరీ ఏవీ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్థానిక రైల్వే ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ హాలులో జనరల్ సెక్రటరీ ఏవీ రాజు అధ్యక్షన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ ఏవీ రాజు మాట్లాడుతూ రాష్ట్ర సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. 09 జనవరి 2026 న ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 36 వ వార్షిక సమావేశాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నట్లు సమావేశం తీర్మానించిందన్నారు. అంతేకాకుండా జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా ను ఆ సమావేశానికి అతిధిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 36 వ వార్షికోత్సవానికి రాష్ట్రంలోని ఎస్సీ,

ఎస్టీ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆహ్వానిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. రాజ్యలక్ష్మి మ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ జేవీ రావు మరియు పీపీ రావు, విజయలక్ష్మి మ్మ, టీకే రాజా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం - బనకచర్ల నిర్మాణంపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం!

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కారణమైన పోలవరం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపకల్పన కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసింది. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలపై స్పష్టత రానప్పటికీ, ఒకవైపు రాష్ట్రంలో ఈ ప్రాజెక్టును సీపీఐ, సీపీఎం, ఇతర వామపక్షాలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు వ్యతిరేకిస్తుండటం, మరోవైపు తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వివరాల్లోకి వెళితే.. బనకచర్ల ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని భావించిన ఏపీ ప్రభుత్వం, డీపీఆర్ తయారీ కోసం అక్టోబర్ 11వ తేదీన టెండర్లను ఆహ్వానించింది. టెండర్లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 31వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించింది. అయితే, తాజాగా ఆ టెండర్లను పూర్తిగా రద్దు చేసింది. ఈ విషయం ఏపీ ప్రభుత్వ ఈప్రొక్యూర్మెంట్ పోర్టల్ టెండర్ స్థితిలో ఖిక్యాన్సిల్‌ఖి అని పేర్కొంది. అయితే, ప్రభుత్వం ఇంత వరకు దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. తమకు నష్టం వాటిల్లుతుందని వాదిస్తూ కేంద్రం దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లింది. మరోవైపు రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం వామపక్షాలు, ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాయి. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం ముందుకే వెళ్లి టెండర్లను పిలిచింది. ఇప్పుడు అకస్మాత్తుగా టెండర్లను రద్దు చేయడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ టెండర్ల రద్దుకు అసలు కారణం ఏమిటనే దానిపై సందిగ్ధత నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? లేక డీపీఆర్ తయారీకి ఏ సంస్థ కూడా ఆసక్తి చూపలేదా అనే విషయం తెలియాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇక పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు స్థానంలో పోలవరం -నల్లమలసాగర్ అనుసంధానం చేపట్టేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం .ఇందులో భాగంగా తొలుత బొల్లాపల్లి జలాశయానికి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనేది తాజా ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం.

# రాత్రికిరాత్రి రూ 240 కోట్లకు అధిపతి అయిన భీమవరం వాసి!

**సత్తుపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త:** సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువకుడు లాటరీ టికెట్ ద్వారా రాత్రికి రాత్రి కోట్లకు అధిపతి అయిన బృహత్తర



సంఘ టన వెలుగు చూ సింది. వివరాల్లో కెళితే.. సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూర్ మండలం భీమవరంలో గొల్ల మాధవరావు, తల్లి గొల్ల భూలక్ష్మి మ్మ దంపతుల కుటుంబంలో జన్మించిన గొల్ల అనిల్ కుమార్ యేడాదిన్నరగా యూఏఈలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల తన తల్లి పుట్టినరోజు 11 అనే సంఖ్యతో టిక్కెట్టు కొనుగోలు చేసి దుబాయిలో నిర్వహించే లాటరీ దక్కించుకున్నాడు. ఆ దుబాయ్ లాటరీ టికెట్ పేరుతో రాత్రికిరాత్రే 240 కోట్ల రూపాయలు విలువగల లాటరీ టికెట్ తగల దంతో అనిల్‌కుమార్ రాత్రికి రాత్రి జీవితం మారి కోట్లకు అధిపతి అయ్యాడు. యువకుడు ఉద్యోగరీత్యా కొంతకాలంగా యూఏఈలో జీవిస్తున్నట్లు గ్రామ వాసులు తెలిపారు. గ్రామానికి చెందిన యువకుడికి అన్ని కోట్ల రూపాయల విలువైన లాటరీ తగలటంతో గ్రామంలో పలువురు ఆ కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# దూకుడు పెంచిన హైడ్రా.. 954 కబ్జాల తొలగింపు



## 1,045.12 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ
## వాటి విలువ రూ. 50వేల కోట్ల పైనే..
## ప్రజల మద్దతు మాకు స్ఫూర్తి : హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాలు వేదికగా.. వేల ఇళ్లను హైడ్రా కూల్చిందంటూ కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని ర్యాలీలు, ప్రదర్శనల ద్వారా తిప్పి కొట్టిన వారికి హైడ్రా ధన్యవాదాలు తెలిపింది. ప్రజల నుంచి వచ్చిన మద్దతు హైడ్రాకు మరింత స్ఫూర్తినిచ్చింది అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని.. పర్యావరణ హితమైన నగరంలో ప్రజలు మెరుగైన జీవనాన్ని కొనసాగించాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు హైడ్రా పని చేస్తోందని స్పష్టం చేశారు. హైడ్రా వల్ల జరిగిన మేలును వివరిస్తూ.. పెద్దలు, పిల్లలు, మహిళలు, యువకులు ర్యాలీలు నిర్వహించి హైడ్రాకు మద్దతు తెలపడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా వల్ల లక్షల మందికి లాభం చేకూరిందంటూ.. నగరవ్యాప్తంగా జరిగిన మేలును వివరిస్తూ ప్లకారు లు ప్రదర్శించి తీరుమాలో స్ఫూర్తిని నింపిందన్నారు. మీడియా సంస్థలతో పాటు.. చాలా వరకు సామాజిక మాధ్యమాలు కూడా హైడ్రా కార్యక్రమా లను ప్రజలవద్దకు చేరవేసిన తీరును అభినందిస్తు న్నామన్నారు.

**చట్టాలను గౌరవిస్తూనే..**
చట్టంలో ఉన్న అక్షరాల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం, ఆంతర్యం, లక్ష్యం తెలుసుకుని హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ తెలిపారు. రాజ్యాంగం, న్యాయస్థానాలు, చట్టాలపైన హైడ్రాకు ఎనలేని గౌరవం ఉందని.. వాటి స్ఫూర్తితోనే ప్రకృతి పరిరక్షణకు పాటుపడుతున్నా మ న్నారు. పేదవారిని అడ్డం పెట్టుకొని బడాబాబులు సాగిస్తున్న కబ్జాలను వెలికి తీస్తుందన్నారు. ధనదాహంతో ఇష్టానుసారం కబ్జాలు చేసి ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నవారు హైడ్రాపై దాదాపు 700ల వరకూ కేసులు పెట్టారని.. వ్యక్తిగతంగా తనపై కూడా 31 వరకూ కంటెంప్ట్ కేసులు వేశారని గుర్తు చేశారు. చట్టాలను గౌరవిస్తూ.. ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో పర్య వరణాన్ని, ప్రజల ఆస్తులను పరిరక్షి ంస్తామన్నారు. ప్రభుత్వం దిశానిర్దేశం చేసిన విధంగా చెరువులు, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కాపాడుతూ ప్రకృతిని పరిరక్షి ంచేందుకు పని చేస్తున్నామన్నారు. 2024 జూలైకి ముందు నుంచే నివాసం ఉన్నవారి ఇళ్ళ జోలికి హైడ్రా వెళ్ళదని స్పష్టం చేశారు. తప్పనిసరి అయి తొలగించాల్సి వస్తే వారికి ప్రత్యామ్నాయం, పరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. హైడ్రా ఏర్పాటయిన నాటి నుంచి నేటి వరకు మొత్తం 181 డ్రైవ్స్ నిర్వహించి 954 కబ్జాలను తొలగించామని మొత్తం 1,045.12 ఎకరాల భూమిని హైడ్రా కాపాడిందని.. వీటి విలువ సుమారు ..50,000 కోట్ల నుండి ..55,000 కోట్ల వరకు ఉంటుందన్నారు. ఇందులో ప్రభుత్వ భూములు 531.82 ఎకరాలు కాగా.. రహదారుల కబ్జాలు 222.30 ఎకరాల వరకూ ఉన్నాయి. చెరువుల కబ్జా 233.00 ఎకరాలు, పార్కుల కబ్జాలు 35 ఎకరాలు ఇలా.. మొత్తం 1045.12 ఎకరా లను హైడ్రా స్వాధీనం చేసుకుందన్నారు. వర్షాలు వచ్చిన ప్పుడు కాకుండా.. ముందుగానే జాగ్రత్తలు తీసుకోవ డంతో.. ఈ ఏడాది వరదలు చాలావరకు నియంత్రిం చామన్నారు. క్యాచ్‌పిట్స్ క్లీనింగ్ 56,330, నాళాల క్లీనింగ్ 6,721, నీటి నిల్వ పాయింట్లు క్లియర్ చేయడం 10,692, కల్వర్టు క్లియర్ చేయడ వల్ల 1,928, ఇతర పనులు 21,301 ఇలా మొత్తం 96,972 పనులు హైడ్రా ఈ వర్షాకాలంలో చేపట్టిందన్నారు.

అలాగే రూ. 58.40 కోట్లతో చెరువుల పునరుద్ధరణ చేపట్టామని మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల్లో ఇప్పటికే బతుకమ్మకుంట ప్రారంభమవ్వగా.. తమ్మిడికుంట (మాధాపూర్),కూకట్‌పల్లి నల్ల చెరువు, పాతబస్తీలోని బమ్‌రుక్ ఉద్‌దౌలా చెరువులు ఈ నెలాఖరుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సున్నం చెరువు (మాదాపూర్), నల్లచెరువు (ఉప్పల్) చెరువుల పునరుద్ధరణతో వరద ముప్పును తగ్గించామని అంతే కాకుండా చెరువుల ఆక్రమణలను తొలగించి 105 ఎకరాల నుండి 180 ఎకరాలకు పెంచామన్నారు. 75 ఎకరాల భూమి తిరిగి ప్రజలసొంతమయింది. బతుకమ్మకుంట పునరుద్ధరణతో అక్కడ లోతట్టు ప్రాంతాలను, కూకట్‌పల్లి నల్లచెరువుతో చుట్టూ ఉన్న బస్తీలు, తమ్మిడికుంటతో శిల్పారామం ప్రధాన రహదారిపై వరద లేకుండా చేశామని కమిషనర్ తెలిపారు. ప్రాధాన్య క్రమంలో మరిన్నిచెరువులు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో హైడ్రా పని చేస్తోందని చెప్పారు.

# కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో జియోకు 2 ఎకరాలు కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 8:** కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో రిలయన్స్ కంపెనీ జియో డిజిటల్ ఫైబర్ ప్రైవేట్ లిమిటెడ్ దాదాపు 2 ఎకరాల అటవీ భూమిని ప్రభుత్వం కేటాయించింది. మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజన్‌లో ఈ భూమిని ఇచ్చారు. ఆ సంస్థ ఆ భూమిలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్ చేయనుంది. ప్రభుత్వం కొన్ని షరతులతో జీఓ విడుదల చేసింది. కేంద్ర అటవీ నిబంధనలకు లోబడి ఈ భూమిని కేటాయిస్తున్నట్లు వెల్లడించింది.

## చేవెళ్ల రోడ్డుప్రమాద కారకుడు టిప్పర్ డ్రైవర్ ఆకాష్‌కామ్లే
# మద్యం తాగలేదని ఎఫ్ఎస్ఎల్ నివేదిక

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడలో ఈ నెల మూడవ తేదీ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం అనేక కుటుంబాలను చిధ్రం చేయడం తెలిసిందే. తాండూరు నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సును చేవెళ్ల నుంచి వికారాబాద్ వైపు ఓవర్ లోడ్ కంకరతో ఓవర్ స్పీడ్‌లో వెళుతున్న టిప్పర్ ఢీకొనడం వల్ల జరిగిన ఈ ఘటనలో మొత్తం 19 మంది మరణించడం విదితమే. మృతుల్లో టిప్పర్ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిర ఆకాష్ కామ్లే కూడా వున్నాడు. వాహనం నడిపే సమయంలో అతను మద్యం తాగివున్నట్లు అనుమానాలు రావడంతో అతని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన సమయంలో అతని శరీరంలో ఏమైనా మద్యం ఆనవాళ్లు వున్నాయేమోనని పరీక్షించారు. అనంతరం ఎఫ్ఎస్ఎల్ నిపుణులను కూడా సంప్రదించారు. నిపుణుల పరీక్షలో కామ్లే మద్యం తాగినట్లు నిర్ధారణ కాలేదు. ఇదే విషయాన్ని సైబరాబాద్ ఉన్నతాధికారులు శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. అయినప్పటికీ దీనిపై తుది నివేదిక వచ్చాకే అధికారికంగా ప్రకటిస్తామని వారు వెల్లడించారు.

# సైబర్ నేరగాళ్లు కొట్టేసిన డబ్బులో రూ.5 లక్షలు జప్తు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** ఎపికె ఫైల్ ద్వారా ఓ విశ్రాంత ఉద్యోగిని బురిడీ కొట్టించి అతని ఖాతా నుంచి పది లక్షల రూపాయలను కొట్టేసిన సైబర్ నేరగాళ్లకు సైబర్ క్రైం పోలీసులు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. విశ్రాంత ఉద్యోగి నుంచి కొట్టేసిన డబ్బులో ఐదు లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలలో వుండగా జప్తు చేశారు. వివరాలు ఇలావున్నాయి. ఈ నెల నాలుగవ తేదీన నగరానికి చెందిన ఓ విశ్రాంత ఉద్యో గి పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆన్‌లైన్ సేవ విభాగంలో తన ఫించన్ కోసం వాకబు చేస్తుండగా కొట్టేసారు.

# జాతీయస్థాయి క్రీడలకు 59 మంది ఇఎంఆర్ఎస్ విద్యార్థులు

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ ఇఎంఆర్ఎస్



రాష్ట్రస్థాయి ట్రోఫీతో విద్యార్థులు, ప్రిన్సిపాల్

**చింతూరు, నవంబరు 8, ప్రభాతవార్త:** చింతూరు మండలం లక్కవరం కేంద్రంగా నిర్వహించ బడుతున్న ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రస్థాయి క్రీడల్లో చరిత్ర సృష్టించింది. మొత్తం 28 ఇఎంఆర్ఎస్ పాఠశాలల రాష్ట్రస్థాయి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. అదే పాఠశాలకు చెందిన 59 మంది విద్యార్థినీవిద్యార్థులు ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలోని రూర్‌కేలాలో ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి క్రిడలకు ఎంపిక అయ్యారు.

ఎపిలోని మొత్తం 28 ఎకలవ్య మోడల్ పాఠశాలల నుండి జాతీయ స్థాయి క్రిడలకు 428 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయితే వారిలో చింతూరు ఇఎంఆర్ఎస్ నుంచి 59 మంది విద్యార్థినీవిద్యార్థులు ఎంపిక కావటం మరో విశేషం.అదే పాఠశాలకు చెందిన ప్రధానాచార్యులు డాక్టర్ ధలీప్‌సింగ్‌ను ఎపిలోని ఇయంఆర్‌యస్ పాఠశాలల నుండి ఓవరాల్ కంటిన్‌జెంట్ మేనేజర్‌గా సైతం భాధ్యతలు అప్పగించారు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి కేంద్రంగా మొత్తం ఎపిలోని 28 ఇయంఆర్‌యస్ పాఠశాలలకు రాష్ట్రస్దాయి క్రిడా పోటిలను ఈనెల 3నుండి 5వరకు నిర్వ హించారు.

మొత్తం 980 మంది విద్యార్దిని,విద్యార్దులు ఈ క్రిడల్లో పాల్గొనగా చింతూరు ఇఎంఆర్ఎస్ సంగీతం, కళలు, సాహిత్య కార్యక్రమాల్లో 13 బహుమతులు గెలుపొంది రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ సాధిం చింది. దాంతో రాష్ట్రస్థాయి 2025 సాంస్కృతిక, సాహిత్య ఉత్సవం చాంపియన్‌గా ఇఎం ఆర్ఎస్ చింతూరు ఎంపిక అయినట్టు ప్రకటించారు. మన్యంలో మారుమూల ఉన్న పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ కావటం, జాతీయ స్థాయి పోటీలకు అదే పాఠశాల నుండి 59 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఎంపిక కావటం మన్యం ప్రాంతానికే గర్వకారణంగా మారింది.

# రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో కలిసి ఆఫ్రికా వెళ్లిన ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి విదేశీ యాత్రలకు బిజెపి ఎంపి డికె అరుణ వెళ్లారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం,



సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డికె అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్ ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడింప చేస్తుందన్నారు.

# వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు బిజెపిపై నిందలా?

## కాంగ్రెస్‌పై ఎంపి డా.లక్ష్మణ్ ఆగ్రహం

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు బిజెపిపై నిందలు వేస్తుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఫ్రస్టేషన్లో ఉన్న సిఎం రేవంత్‌రెడి బిజెపిపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటికొక ఉద్యోగం అంటూ.. మీ మిత్రుడు బిహార్లో హామీ ఇచ్చారు. ఏడు కోట్ల మంది ఉన్న బిహార్‌లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చెట్టాపట్టాలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారని ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు.

9-11Pg5.qxd:9-11Pg5.qxd 1/1/02 6:19 AM Page 1



# మునిగేందుకు అది ప్రాక్టీస్..

## రాహుల్ గాంధీపై ప్రధాని మోడీ సెటైర్లు!





**పాట్నా, నవంబరు 8:**బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఇటీవల చేపల వేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోడీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సిఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకు గాను సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్‌గాంధీ సైతం నీళ్లలోకి దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపట మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్యసంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది. రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టవచ్చని బిజెపి భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోడీ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ స్నేహితులకు అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి ప్రజలను రెచ్చిగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## రూ.200 కోట్ల భూమి మూడు కోట్లకే కొనుగోలు!

### మహారాష్ట్రలో మరో మంత్రి నిర్వాకం



**ముంబయి, నవంబరు 8:** మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ.3కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చిఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.



## భారత్‌పై మరోసారి అగ్గిరాజేసిన యూనస్ సర్కార్

### భారత్ ఈశాన్యప్రాంత మ్యాప్ ఉన్న బుక్ విదేశీ ప్రతినిధులకు అందచేత

**ఢాకా, నవంబరు 8:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని ముహమ్మద్ యూనస్ మరోసారి మ్యాప్ వివాదాన్ని రాజేశారు. గత నెలలో పాకిస్తాన్ జనరల్‌కు బహుమతిగా ఇచ్చి ఆర్ట్ ఆఫ్ ట్రయాంప్ అనే పుస్తకాన్ని ఈసారి తుర్కియే పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి బహుకరించి మరోసారి వివాదాన్ని రాజేశారు. ఇంతకు ఆ పుసక్తంలో ఏం ఉంది అంటే ఇది ప్రధానంగా గ్రేటర్ బంగ్లాదేశ్ ఉద్దేశాన్ని తెలుపుతుంది. అంటే బంగ్లాదేశ్‌లో భారతదేశం ఈశాన్య ప్రాంతాలు మరీ ముఖ్యంగా అస్సాంను కలుపుకుని గ్రేటర్ బంగ్లాదేశ్‌గా అవతరించబోతున్నామనే సంకేతాలను ఇస్తోంది. ఇది యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఉద్దేశ్యాలపై కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. బంగ్లాదేశ్ మీడియా ప్రకారం, నవంబర్ 3న ఢాకాను సందర్శించిన మెహ్మెట్ అకిఫ్ యిల్మాజ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల తుర్కియే పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి యూనస్ ఆర్ట్ ఆఫ్ ట్రయంఫ్ అనే పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ పుస్తకంలో గత ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూలదోసిన నిరసనల సమయంలో చోటు చేసుకున్న ఘటనలు, ఆ తర్వాత విద్యార్థులు, యువత గీసిన గ్రాఫిటీ గురించి రచించినట్లు సమాచారం. ఈ పుస్తకంలోని మ్యాప్ భారతదేశ ఈశాన్య రాష్ట్రాలను, ముఖ్యంగా అస్సాంను బంగ్లాదేశ్ ఊహాజనిత భవిష్యత్తులో కలుపుకునే గ్రేటర్ బంగ్లాదేశ్ ప్రణాళికను వివరిస్తుంది అని సమాచారం. ఇంటిలిజెన్స్ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఆ పుస్తకంలో యుద్ధ ప్రణాళికలు, విజయానంతర నిర్వహణ ఫ్రేమ్ వర్క్‌లు ఉన్నాయని తెలుస్తోంది. అలానే అస్సాంను ఢాకా నియంత్రణలో ఉత్పాదక , లాభదాయక ప్రాంతంగా మార్చే ప్రస్తావనలు కూడా ఉన్నాయని సమాచారం. యూనస్ తాత్కాలిక ప్రభుత్వ ఈ చర్యలు యాదృచ్ఛికంగా రెచ్చగొట్టడం కన్నా ఉద్దేశపూర్వక సైద్ధాంతిక సంకేతంగా కనిపించిందని ఇంటిలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. పైగా ఇది కళా ప్రదర్శన ఎంత మాత్రం కాదని ఇది బంగ్లాదేశ్ భారతదేశానికి ఇస్తోన్న సందేశం అని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో కొలువుదీరిన తాత్కాలిక ప్రభుత్వం విస్తృత వ్యూహాత్మక ధోరణులను ఇది స్పష్టం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మ్యాప్ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ప్రాదేశిక ఆశయాలకు మొదటి స్పష్టమైన సంకేతం అంటున్నారు.

## పాక్ అణ్వాయుధ కార్యాచరణ ధ్వంసానికి ఇందిరాగాంధీయే తిరస్కరించారు


### అమెరికా సిఐఎ మాజీ డైరెక్టర్ రిచర్డ్ బార్లో

**వాషింగ్టన్, నవంబరు 8:** పాకిస్థాన్ అణ్వాయుధ కార్యాచరణను అడ్డుకునేందుకు భారత్- ఇజ్రాయెల్ కలిసి చేసిన రహస్య ప్రణాళికను అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తిరస్కరించారని అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి రిచర్డ్ బార్లో వెల్లడించారు. అప్పటి ప్రభుత్వం ఈ ఆపరేషన్‌ను తిరస్కరించడాన్ని ఆయన సిగ్గుచేటుగా అభివర్ణించారు. పాక్‌లోని కహూతా అణుకేంద్రాన్ని బాంబులతో ధ్వంసం చేసేందుకు రూపొందించిన ఈ ఆపరేషన్‌కు ఇందిర ఆమోదం తెలిపి ఉంటే ప్రపంచానికి ఎన్నో సమస్యలు తప్పి ఉండేవని ఆయన అభిప్రాయపడ్డారు. 1980లో పాక్ రహస్య అణు కార్యకలాపాలను అభివృద్ధి చేస్తున్న సమయంలో అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో బార్లో పని చేశారు. ఆసమయంలో ఈ ప్రణాళిక గురించి తాను విన్నట్లు ఓ ఇంటర్వ్యూలో బార్లో తెలిపారు. 'ఆసమయంలో నేను ప్రభుత్వ సర్వీసులో లేను. కానీ ఇంటెలిజెన్స్ వర్గాల్లో ఈ ఆపరేషన్ గురించి విన్నాను. అది కార్యరూపం దాల్చలేదు. ఇందిరా గాంధీ ఈ ప్రణాళికను అడ్డుకున్నారు. అలా చేయడం సిగ్గుచేటు. ఆ ఆపరేషన్‌ను ఆమోదించి ఉంటే చాలా సమస్యలు పరిష్కారమయ్యేవి' అని ఆయన వివరించారు. నివేదికల ప్రకారం పాక్‌లోని కహూతా అణుకేంద్రాన్ని



బాంబులతో ధ్వంసం చేసేందుకు ఇజ్రాయెల్, భారత్ ప్లాన్ చేశాయి. అణ్వాయుధాలను పాక్ అభివృద్ధి చేయకుండా, వాటిని ఇతర దేశాలకు అందించకుండా నిరోధించేందుకు దాడి చేయాలని ప్రణాళిక రచించాయి.

## నెతన్యాహు, మంత్రులకు తుర్కియే అరెస్టు వారంట్లు



**ఇస్తాంబుల్, నవంబరు 8:** ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సహా ఆయన ప్రభుత్వంలోని సీనియర్ అధికారులపై.. మారణహోమం సృష్టించారనే ఆరోపణలతో తుర్కియే అరెస్ట్ వారెంట్లను జారీ చేసింది. గాజాలో ఇజ్రాయెల్ పద్ధతి ప్రకారం పాల్పడిన మారణహోమం, మానవత్వానికి వ్యతిరేకమైన నేరాలపై తుర్కియే చట్టపరమైన చర్యకు పూనుకుంది. ఇస్తాంబుల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ కేసులో మొత్తం 37 మంది అనుమానితుల జాబితాను రూపొందించింది. ఈ జాబితాలో నెతన్యాహుతో పాటు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్, జాతీయ భద్రతా మంత్రి ఇతమార్ బెన్ గ్విర్, ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎయాల్ జమీర్ వంటి కీలక అధికారులు ఉన్నారు. అయితే పూర్తి జాబితాను మాత్రం ప్రాసిక్యూటర్ కార్యాలయం వెల్లడించలేదు. టర్కీ ఆసుపత్రిని లక్ష్యంగా చేసుకోవడంపై ఫిర్యాదు వచ్చింది. ఈ అరెస్ట్ వారెంట్ల జారీకి సంబంధించిన ఫిర్యాదులో గాజా స్ట్రిప్‌లో టర్కీ సర్కారు నిర్మించిన టర్కిష్‌పాలస్తీనియన్ ఫ్రెండ్‌షిప్ హాస్పిటల్ అంశాన్ని కూడా ప్రస్తావించింది. మానవతా సేవలకు అంకితమైన ఈ ఆసుపత్రిని ఇజ్రాయెల్ సైన్యం మార్చి నెలలో బాంబు దాడి చేసి ధ్వంసం చేసిందని ఫిర్యాదులో తెలిపింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘన కిందకు వస్తాయని టర్కీ బలంగా వాదిస్తోంది.

## లాలూ కుటుంబంపై ప్రజలను రెచ్చగొడుతున్న మోడీ

### జన్‌సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్‌కిశోర్ ధ్వజం



**పాట్నా, నవంబరు 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీహార్ ఎన్నికల్లో ఓట్లు దక్కించుకోవడం కోసం, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) పాలన గురించి ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈసారి బీహార్ ప్రజలు ఓటు వేయడానికి జన్ సురాజ్ రూపంలో ఒక కొత్త ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఆర్జేడీ భయాన్ని చూపించి ఓట్లు రాబట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారు, ఎందుకంటే ఆయన చెప్పడానికి మరేమీ లేదు. దశాబ్దాలుగా ఎన్డీయే, బీజేపీ, నితీశ్ కుమార్ ఓట్లు పొందడానికి లాలూ భయాన్ని చూపడమే ఉత్తమ మార్గంగా ఎంచుకున్నారు. పనులు జరిగాయా? లేదా? అన్నది పక్కనపెడితే, కనీసం జంగిల్ రాజ్ తిరిగి రాలేదు కదా అని ప్రజలు అనుకునేలా చేశారు. కానీ ఈసారి పరిస్థితి మారింది. జంగిల్ రాజ్ తిరిగి రాకూడదంటే, మరి మీకెందుకు ఓటేయాలి? జన్‌సురాజ్ ఒక కొత్త ప్రత్యామ్నాయంగా ఉందని కిశోర్ వివరించారు. ఆర్జేడీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ పాలన కాలాన్ని జంగిల్ రాజ్‌గా బీజేపీ అభివర్ణిస్తుంటుంది. లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉన్న నేపథ్యంలో బీజేపీ ఈ పదాన్ని విపక్షాలపై విమర్శలకు అస్త్రంగా వాడుతోంది. గత వారం ప్రధాని మోదీ మాట్లాడుతూ బీహార్‌లోని జంగిల్‌రాజ్‌ను మరో 100 ఏళ్లయినా మర్చిపోలేరని అన్నారు. ఆనాటి పరిస్థితులను యువతరానికి వివరించాలని రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలకు, వృద్ధులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్ష కూటమిని ఘట్‌బంధన్ (కూటమి) కాదని, లఠ్‌బంధన్ (నేరగాళ్ల గుంపు) అని అభివర్ణించారు. ఢిల్లీ నుంచి బీహార్ వరకు ఉన్న విపక్ష నేతలంతా బెయిల్‌పై బయట ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో రికార్డుస్థాయిలో 64.66శాతం ఓటింగ్ నమోదైంది. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధికం. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.


## తీవ్రస్థాయికి చేరిన ఢిల్లీ వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. తాజాగా శనివారం ఉదయం కూడా ఢిల్లీలో కాలుష్యం వెరీపూర్ కేటరిగీలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం శనివారం ఉదయంఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 355గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 332గా, అలీపూర్ వద్ద 316, అశోక్ విహార్‌లో 332,ఇండిగా గేట్ వద్ద ఏక్యూ 322గా, పాలెం ప్రాంతంలో 320, ధౌలా కువాన్‌లో 269, అశోక్ విహార్ ప్రాంతంలో 332, బవానాలో 366, బురారి క్రాసింగ్ వద్ద 345, ఛాందిని చౌక్ ప్రాంతంలో 354, ద్వారకా సెక్టార్8లో 310,ఐటీఓ ప్రాంతంలో 337, జహాంగీర్‌పురిలో 342, ముండ్కా ప్రాంతంలో 335, నరేలా వద్ద 335, ఓఖ్లా ఫేజ్2లో 307, పట్పర్‌గంజ్ వద్ద 314,పంజాబీ బాగ్ 343, ఆర్‌కే పురంలో 321, రోహిణి ప్రాంతంలో 336, సోనియా విహార్ వద్ద 326గా ఏక్యూఐ వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది.

## పోలీసు విభాగంలో 'గీతా'పఠనం

### మధ్యప్రదేశ్‌లో 4వేల మంది సిబ్బందికి ఆదేశాలు






**భోపాల్, నవంబరు 8:** మధ్యప్రదేశ్ పోలీస్ ట్రైనింగ్ విభాగం ఇటీవల తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. భగవద్గీత పఠనాన్ని తప్పనిసరి చేయాలంటూ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) ట్రైనింగ్ రాజా బాబు సింగ్ జారీ చేసిన ఆదేశాలు వివాదానికి తెర తీశాయి. దాదాపు 4 వేల మంది కానిస్టేబుల్ అభ్యర్థులు ఈ ఆదేశాల పరిధిలోకి వస్తారు. ఈ నిర్ణయాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విరుద్ధమంటూ తీవ్రంగా విమర్శించింది. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని అనుసరించే స్వేచ్ఛ ఉండాలని.. పోలీసు బలగాలను కాషాయీకరణ చేసి రాడికలైజ్ చేసే ప్రయత్నం మధ్యప్రదేశ్‌లో మొదలైందని ఇది రాజ్యాంగ వ్యవస్థకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్య అని హస్తం పార్టీ ఆరోపించింది. ఇలాంటి ఆదేశాలు జారీ చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై అధికార బీజేపీ ఘాటుగా స్పందించింది. భారత్ వంటి దేశంలో భగవద్గీతను మతపరమైనదిగా ఎవరైనా భావిస్తే వారి భారతీయతపై అనుమానం ఉందని ఇది తన స్పష్టమైన ఆరోపణ అని బీజేపీ అధికార ప్రతినిధి పంకజ్ చతుర్వేది పేర్కొన్నారు. భగవద్గీత కేవలం మతం గురించి కాదని తత్వశాస్త్రం గురించి చెబుతుందని దాని సారాంశాన్ని అర్థం చేసుకుంటే పోలీసుల పనితీరు మెరుగుపడుతుందని వెల్లడించారు. దాని వల్ల సమాజం మెరుగుపడుతుందని పంకజ్ చతుర్వేది సమర్థించారు. అప్పుడే భారత్ విశ్వగురువుగా ఎదుగుతుందని.. దీన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని వ్యాఖ్యానించారు. ఇక ఈ భగవద్గీత పఠనం నిర్ణయాన్ని సమర్థించుకున్న ఏడీజీపీ రాజా బాబు సింగ్ మార్గశిర మాసం ప్రారంభమైందని.. ఇది శ్రీకృష్ణుడి మాసమని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ధ్యానానికి ముందు భగవద్గీతలోని ఒక అధ్యాయాన్ని ట్రైనీ కానిస్టేబుల్‌లు చదివితే వారికి ధర్మబద్ధమైన జీవితానికి మార్గనిర్దేశం లభిస్తుందని వివరించారు. భగవద్గీత పఠనంతో పాటు.. గతంలో కూడా ఈ పోలీస్ ట్రైనింగ్ సంస్థల్లో తులసీదాస్ రచించిన రామచరితమానస్ పద్యాలను పఠించేలా రాజా బాబు సింగ్ ప్రోత్సహించారు. ప్రస్తుతం శిక్షణార్థులు భగవద్గీత, రామచరితమానస్ పఠనం, అరగంట ధ్యానంతో కూడిన దినచర్యను అనుసరిస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిసెంబర్ 21వ తేదీన ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ సెషన్‌లను నిర్వహించాలని కూడా మధ్యప్రదేశ్ పోలీసులు నిర్ణయించారు. భోపాల్‌లోని అప్పర్ లేక్, ఉజ్జయినిలోని మహాకాళేశ్వర ఆలయం వంటి ముఖ్యమైన చారిత్రక ప్రదేశాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఏడు జన్మలెత్తినా లాలూ తరహా కుంభకోణాలు మోడీకి చేతకావు

### తేజస్వి కామెంట్‌కు అమిత్‌షా కౌంటర్



**పాట్నా, నవంబరు 8:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీనేత తేజస్వీ యాదవ్‌లు సీమాంచల్‌ను చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని కేంద్రమంత్రి అమిత్ షా ఆరోపించారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తేజస్వి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోడీ కుంభకోణాలు చేయలేరని చురకలంటించారు. బీహార్‌లో 160స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే సగం రాష్ట్రం కాంగ్రెస్, ఆర్జేడీ కూటమికి తలుపులు మూసివేసింది. రాహుల్, తేజస్విలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తాం. వారి దేశానికి పంపిస్తాం అని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వేలో లాలూప్రసాద్ యాదవ్ తీసుకొచ్చిన లాభాలను ప్రధాని మోడీ ఏడు జన్మలెత్తినా తీసుకురాలేరంటూ ఇటీవల తేజస్వి యాదవ్ చేసిన విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోడీ కుంభకోణాలు చేయలేరంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవి రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఉద్ఘాటించారు. అందుకు సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని సూచించారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచారసభలో రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అనేక సవాళ్లను మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయుధ బలగాలను రాజకీయాల్లోకి లాగొద్దని ఈ సందర్భంగా రాహుల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## స్కూల్ పిల్లలకు న్యూస్‌పేపర్‌లో భోజనం పెడతారా! నా హృదయం ముక్కలైంది..

### రాహుల్ తీవ్ర ఆవేదన



**భోపాల్, నవంబరు 8:**మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయస్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లో కొంత మంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.


## సంక్షిప్తంగా..

### మాలిలో ఐదుగురు భారతీయులు కిడ్నాప్



**బమాకో, నవంబరు 8:**మాలిలో ఐదుగురు భారతీయులు కిడ్నాప్‌నకు గురయ్యారు. కోబ్రి ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని భద్రతా వర్గాలు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. విద్యుద్దీకరణ ప్రాజెక్టులకు సంబంధించి ఆ భారతీయులు స్థానికంగా ఓ కంపెనీలో పని చేస్తున్నారని మాలి భద్రతా వర్గాలు తెలిపాయి. గురువారం కొందరు దుండగులు ఈ ఉద్యోగులపై అకస్మాత్తుగా దాడులు జరిపారని పేర్కొన్నాయి. అనంతరం ఐదుగురు భారతీయులను అపహరించుకుని వెళ్లిపోయారని తెలిపాయి. ఘటన నేపథ్యంలో ఈ కంపెనీలో పనిచేసే మిగతా భారతీయులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు అధికారిక వర్గాలు వివరించాయి. ఈ కిడ్నాప్‌ను కంపెనీ ప్రతినిధులు కూడా ధ్రువీకరించారు. అయితే బాధితుల వివరాలను మాత్రం వారు వెల్లడించలేదు.

### డిఎన్‌ఎ ఆవిష్కర్త జేమ్స్ వాట్సన్ కన్నుమూత



**న్యూయార్కు, నవంబరు 8:** ఆధునిక విజ్ఞాన శాస్త్ర గతిని మార్చేసిన డీఎన్ఏ డబుల్ హెలిక్స్ నిర్మాణ ఆవిష్కర్తల్లో ఒకరైన, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ జేమ్స్ డి.వాట్సన్ (97) కన్నుమూశారు. న్యూయార్క్‌లోని ఈస్ట్ నార్త్ పోర్ట్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన్ను ఈ వారం ప్రారంభంలో హాస్పైస్ కేర్‌కు తరలించగా, అక్కడ ప్రశాంతంగా మరణించినట్లు ఆయన కుమారుడు డంకన్ వాట్సన్ ధ్రువీకరించారని ఆంగ్లపత్రిక ఒకటి పేర్కొంది. 1928 ఏప్రిల్ 6న షికాగోలో జన్మించిన వాట్సన్, కేవలం 24 ఏళ్ల వయసులోనే కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఫ్రాన్సిస్ క్రిక్‌తో కలిసి డీఎన్ఏ నిర్మాణంపై పరిశోధనలు చేశారు. 1953లో వారు ప్రతిపాదించిన డబుల్ హెలిక్స్ నమూనా, జీవులలో అనువంశిక సమాచారం ఒక తరం నుంచి మరో తరానికి ఎలా వెళ్తుందో వివరించి, సైన్స్ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఈ ఆవిష్కరణకు గాను వాట్సన్, క్రిక్‌లతో పాటు మరో శాస్త్రవేత్త మారిస్ విల్కిన్స్‌కు 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

### దక్షిణాఫ్రికా జి20 సమావేశాలు బాయ్‌కాట్: ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 8:** దక్షిణాఫ్రికాలో జరుగ నున్న జీ20 శిఖరాగ్ర సమావేశానికి అమెరికా అధికారులెవరూ హాజరుకాబోరని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల చివర్లో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశానికి తాను హాజరు కాబోనని ట్రంప్ గతంలోనూ ప్రకటించారు. నవంబర్ 22,23 తేదీల్లో జరిగే ప్రపంచంలోని ప్రముఖ, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల దేశాధినేతల వార్షిక శిఖరాగ్ర సమావేశానికి తాను హాజరు కాబోనని ట్రంప్ గతంలో తెలిపారు. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ తనస్థానంలో హాజరవుతారని భావించారు. వాన్స్ కూడా ఈ సమావేశానికి వెళ్లరని ట్రంప్ పేర్కొన్నారు. జీ20శిఖరాగ్ర సమావేశం దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తిగా అవమానకరమని ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

### వివేక్ రామస్వామికి ట్రంప్ ప్రశంసలు



**ఒహాయో, నవంబరు 8:** భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయనను ప్రత్యేకమైన వ్యక్తి (సమ్‌థింగ్ స్పెషల్) అంటూ ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. వచ్చే ఏడాది జరగనున్న ఈ ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా ట్రంప్ ఈ పోస్టు పెట్టారు. ఒహాయో రాష్ట్రాన్ని గ్రేట్ స్టేట్‌గా అభివర్ణిస్తూ, వివేక్ రామస్వామి ఎన్నికైతే గొప్ప గవర్నర్ అవుతారని ట్రంప్ పేర్కొన్నారు. ది గ్రేట్ ఒహాయో రాష్ట్రానికి వివేక్ రామస్వామి పోటీ చేస్తున్నారు. నాకు ఆ ప్రాంతం అంటే ఎంతో ఇష్టం. 2016, 2020, 2024 ఎన్నికల్లో నేను భారీ విజయం సాధించాను. వివేక్ నాకు బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతోనే పోటీకి వచ్చాడు. అతడు ప్రత్యేకమైన వ్యక్తి. వివేక్ యువకుడు, తెలివైనవాడు, చాలా మంచి వ్యక్తి. అతనికి మన దేశం అంటే ఎంతో ఇష్టం అని ట్రంప్ తన ట్రూత్ సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు.

9-11pg6exHMNWJQE.qxd:9-11pg6exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొందాలి

## మంత్రి కొలుసు పార్థసారథి

**ముసునూరు, నవంబరు 08: ప్రభాతవార్త** ముసునూరు మండలం కొర్లగుంట గ్రామం కో ఆపరేటివ్ సొసైటీ నందు నూజివీడు నియోజకవర్గంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోళ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే వారి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రైతులు తమ పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు లేక మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని స్పష్టం చేశారు. ఈపంట నమోదు చేసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకున్న రైతులు వద్ద మాత్రమే ధాన్యము కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు ధాన్యం అమ్ముకోవడానికి పడేకష్టాలు తీరాయని అన్నారు. గతంలో ప్రభుత్వం సూచించిన సుదూర ప్రాంతంలో ఉన్న మిల్లులకే ధాన్యాన్ని తోలవలసి వచ్చేదని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. పంట కోతకు వచ్చిన అన్ని ప్రదేశాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి యం.పి. యల్.సుందరి, వ్యవసాయ సహాయ సంచాలకులు వై.సుబ్బారావు, తహశీల్దారు డి.ప్రశాంతి, యంపిడివో పి.ఏసుబాబు, వివిధ శాఖల అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.చాముండేశ్వరి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి భాస్కర్‌రెడ్డికి 21 వరకు రిమాండ్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** సీఎం, డిప్యూటీ సీఎం సహా వారి కుటుంబ సభ్యులు, మహిళలు, కూటమి ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుడు భాస్కర్‌రెడ్డికి కోర్టు రిమాండ్ విధించింది. విజయవాడలోని రెండో ఏసీఎంఎం కోర్టు ఈ నెల 21 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నిందితుడు, వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి భాస్కర్‌రెడ్డి విదేశాల్లో ఉండి సామాజిక మాధ్యమాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన నేతలు, మహిళలపై అసభ్యకరంగా, నీచంగా పోస్టులు పెడుతున్నాడు. అతడ్ని పెనమలూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అరెస్ట్ సమయంలో పోలీసులపై దాడి చేసిన అతని సోదరుడు ఓబుల్‌రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. ఇద్దరినీ వేర్వేరుగా కోర్టుల్లో హాజరుపర్చగా న్యాయాధికారులు వారికి రిమాండ్ విధించారు. అనారోగ్యంతో విజయవాడ పోరంకిలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన అతన్ని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసు విచారణలో తనను కొట్టారని నిందితుడు కోర్టులో చెప్పడంతో సీఐ, ఎస్సైలు వివరణ ఇవ్వాలని న్యాయాధికారి ఆదేశించారు. రిమాండ్‌కు తరలించేటప్పుడు ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల మేరకు భాస్కర్‌రెడ్డిని నెల్లూరు జైలుకు, అతని అన్న ఓబుల్‌రెడ్డిని అవనిగడ్డ జైలుకు తరలించారు.

## పరిశ్రమలు, మౌలిక వనరుల సంస్థకు కొత్తగా 15 మంది డైరెక్టర్లుగా నియామకం

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:**రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వనరుల సంస్థకు కొత్తగా 15 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ పరిశ్రమలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొరడా భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, చల్లా లక్ష్మీప్రసాద్, చెన్నమల్ల చంద్రశేఖర్, దోమా జగదీష్‌గుప్తా, గొల్లపూడి పెద్దిరాజు, కద్లి గోపాలరావు, జి ప్రేమ్‌కుమార్, కంచర్ల మాధవి, కనికళ్ల చిరంజీవి, మండలి రాజేష్, పాతూరి నారాయణస్వామి మహేష్, ప్రసాద్‌రెడ్డి, వంగూరు సంతోష్‌కుమార్, మార్గాని సత్యనారాయణ్‌ను నియమించారు.

## రాష్ట్రం మీదుగా ఒడిశా కర్ణాటక మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 08, ప్రభాత వార్త:** ప్రయాణీకుల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ ఆంధ్రప్రదేశ్ మీదుగా ఒడిస్సా కర్ణాటక రాష్ట్రాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసుల ను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సాంభల్పూర్‌బెంగళూరు ప్రత్యేక రైళ్ళు: సాంభల్పూర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నంబర్ 08335 ప్రత్యేక రైలు ఈనెల 20న గురువారం సాంభల్పూర్ నుంచి బయలు దేరుతుంది. తిరుగు ప్రయాణం లో బెంగళూర్ కంటోన్మెంట్ నుండి సాంభల్పూర్ వెళ్ళే నెంబర్ 08336 రైలు ఈనెల24న సోమవారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలు దేరుతుంది. మార్గమధ్యంలో ఈరైళ్ళురాష్ట్రం లోని బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ,రాజమండ్రి,

విజయవాడ,నంద్యాల,గుత్తి,ధర్మవరం,సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) స్టేషన్ లతోపాటు ఒడిస్సాలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. కటక్‌బెంగళూరు ప్రత్యేక రైళ్ళు.

# పట్టణాభివృద్ధి స్మార్ట్‌సిటీలు పురపాలనలో నూతన సంస్కరణలు



న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ అర్బన్ కాన్‌క్లేవ్-2025లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 8, ప్రభాతవార్త :** భారత ప్రభుత్వ గృహ నిర్మాణ, పట్టణ ప్రణాళిక వ్యవహారాల మంత్రిత్వశాఖ గ్రాంట్ల వినియోగంపై నేషనల్ అర్బన్ కాన్‌క్లేవ్-2025 శనివారం నిర్వహించిన తొలిరోజు కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమెరికాలో ఐదేండ్లపాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగంచేసి సొంత ఊరైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి తిరిగివచ్చి రాజకీయ రంగ ప్రవేశం చేసిన రాఘవేంద్ర మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి ఛైర్మన్‌గా గత మూడున్నరేండ్లుగా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే అనర్గళంగా ఆంగ్ల సంభాషణ, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్స్‌తో పలు సదస్సులో తన ప్రతిభను ప్రదర్శించారు. పట్టణాభివృద్ధి స్మార్ట్‌సిటీలు పురపాలనలో నూతన సంస్కరణలపై ఆయన ఇచ్చిన సూచనలు సభికులను ఆకట్టుకున్నాయి. న్యూఢిల్లీలోని యశ్భూమి, ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ద్వారకాలో సూటబుల్ అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ గవర్నెన్స్ అనే ప్రధాన అంశంపై రెండు రోజుల సదస్సులు ప్రారంభమయ్యాయి. కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. దేశ వ్యాప్తంగాగల మేయర్లు, ఛైర్మన్లు, ఉన్నతాధికారుల మధ్య చర్చలు, సమీక్షలు నిర్వహించనున్న ఈ కాన్‌క్లేవ్‌లో విశాఖపట్నం, గుంటూరు మేయర్లతోపాటు ఆంధ్ర రాష్ట్రం నుండి ఏకైక మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర ఒక స్పీకర్‌గా ప్రత్యేక ఆహ్వానం అందుకుని పాల్గొన్నారు. ఏపి సిడిఎంఎ సంపత్‌కుమార్ కూడా పాల్గొన్నారు. భారతదేశ అభివృద్ధిలో కీలకపాత్రను పట్టణాలు పోషిస్తున్నాయని, ప్రతి నగరంలో పరిపాలన పారదర్శకత, సాంకేతికత, ప్రజాభాగస్వామ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సభలో సూచించినట్లు ఛైర్మన్ రాఘవేంద్ర మీడియాకు తెలియపర్చారు. నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవటం, సౌరశక్తి వినియోగం, వ్యర్థాల నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పట్టణాభివృద్ధి వంటి పలు అంశాలపై చర్చ జరిపినట్లు ఆయన తెలిపారు. పురపాలనలో సరికొత్త ఆలోచనలు ఆవిష్కృతం అయ్యాయని సంతోషం వ్యక్తంచేశారు. జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, పట్టణ ప్రజల సహకారం, విశ్వాసాలపట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇద్దరు పిల్లలు సహా బావిలో దూకి తల్లిఆత్మహత్య

### ఉగ్గుముడిలో విషాదం

**సూళ్లూరుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త** ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో ఏమో తెలియదు గాని కన్న బిడ్డలతో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని ఉగ్గమడి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఉగ్గుముడి వరలక్ష్మి (24) ఆమె కుమారులు వర్షిత్ (4), ప్రశాంత్ (2)లను తీసుకొని గ్రామ సమీపంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఉగ్గుముడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉగ్గుముడి గ్రామానికి చెందిన మాధవయ్యతో వరలక్ష్మి ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇద్దరు మగ బిడ్డలకు జన్మనిచ్చారు. గత కొద్దిరోజులుగా కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఇంట్లో అందరూ పనులకు వెళ్లిన సమయంలో వరలక్ష్మి తన ఇద్దరు పిల్లలను తీసుకుని బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. విగతజీవులైన తల్లి బిడ్డలను చూసి ఉగ్గుముడి గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఎస్సై బ్రహ్మానాయుడు సంఘటన ప్రదేశానికి వెళ్లి బావి నుండి మృతదేహాలను వెలికితీసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కే శాట్ శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించిన ఎంపి పుట్టా మహేష్ కుమార్ బృందం

**ఏలూరుట్రోంసోనార్వే, నవంబర్ 08:** ప్రభాతవార్త నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీల బృందం పలు సమావేశాలు, పలు సంస్థల సందర్శనలో బిజీగా గడిపింది. ఉదయం ట్రోంసో నగరంలో స్థానిక వ్యాపారవేత్తలు, పలు పరిశ్రమల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో భారత ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్ నార్వే దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి చర్చల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. భారత్ సందర్శించవలసిందిగా నార్వే పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రెస్ట్‌వానెట్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇక్కడ అమలు చేస్తున్న విద్యా విధానం గురించి అకాడమీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ భారత ఎంపీలకు వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఎంపీల బృందం వాతావరణ, నిఘా సమాచారాన్ని అందించే ప్రఖ్యాత "కే శాట్" శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించారు.

రాడార్ మరియు ఆప్టికల్ వనరుల నుండి డేటాను ఉపయోగించి సముద్ర పర్యవేక్షణ మరియు నిఘా సేవలందించడంలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ అయిన కే సాట్ సందర్శించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు. "నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాంలో భాగంగా నార్వేలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న భారత ఎంపీల పర్యటన శనివారంతో ముగుస్తుంది.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), నవంబర్ 8, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ



నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయిస్వామి తదితరులు నిర్వహించారు.



కుప్పంలో పలు ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

## సంజీవిని పథకం కుప్పంలో
# పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు


- కుప్పం నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా తీర్చిదిద్దుతాం
- కుప్పాన్ని విద్యా కేంద్రంగా రూపొందించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.
- ఈ ఏడాది చివరికల్లా ఎల్పీజీ క్రెమెటోరియం, కుప్పం సెంట్రల్ పార్క్...
- మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం
- కుప్పంలో ఏడు ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:**కుప్పంలో ఏడు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. శనివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ఏడు ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పంలో పరిశ్రమలు స్థాపించనున్న ప్రతినిధులతో మాట్లాడారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ప్రారంభించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. తాము పరిశ్రమలను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయా సంస్థల ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.కుప్పంలో ఏర్పాటు చేయనున్న తమ పరిశ్రమలకు సంబంధించిన నిర్మాణ ప్రణాళికలను సీఎంకు పారిశ్రామికవేత్తలు వివరించారు. మొత్తం రూ.2,203 కోట్లతో కుప్పంలో ఏడు సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఏడు సంస్థలకు కుప్పంలో 241 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. డెయిరీ, ల్యాప్ టాప్, మొబైల్ ఎక్సెసరీస్, వంట నూనెల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి వంటి పరిశ్రమలు కుప్పంలో ఏర్పాటు కానున్నాయి.హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ,ఈ రోజీ ఇవి, ఎఎల్ఇఏపి మహిళా పార్కులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ 23 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. కుప్పంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.సంజీవని పైలెట్ ప్రాజెక్టును కుప్పంలోనే అమలు చేస్తున్నామన్నారు.కుప్పం నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు.కుప్పాన్ని విద్యా కేంద్రంగా రూపొందించాలే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.కడా ద్వారా 400 ఇసైకిళ్లు స్వయం సహాయక సంఘ సభ్యులకు అందించాం.స్వచ్ఛస్వర్ణ కుప్పం సాధనలో భాగంగా చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్‌దివిబి ఆటోలు వినియోగంలోకి తెచ్చామన్నారు.వచ్చే ఏడాది మార్చి కల్లా రాష్ట్రంలోనే తొలి జీరో ల్యాండ్‌ఫిల్ నియోజకవర్గంగా కుప్పం నిలుస్తుందన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం. ఈ ఏడాది చివరికల్లా ఎల్పీజీ క్రిమటోరియం, కుప్పం సెంట్రల్ పార్క్... వచ్చే ఏడాదిలో డీకే పల్లి పార్క్, మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం అవుతున్నాయన్నారు.కుప్పానికి ఇన్ని పరిశ్రమలు వచ్చాయంటే లిటిగేషన్లు లేకుండా భూములిచ్చి సహకరించారు. అమరావతి రైతులు రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్నామన్నారు.కుప్పంలో జరుగుతున్న అభివృద్ధిపై ఇంటింట చర్చ జరగాలి అన్నారు.పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది... సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలది అన్నారు.ప్రజలు సహకరిస్తే... ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకోవచ్చు.ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు స్థాపించాలి... దీని వల్ల రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.పారిశ్రామిక వేత్తలు కూడా లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలను పూర్తి చేయాలి... ఉత్పత్తులు ప్రారంభించాలన్నారు.లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను అన్నారు.కుప్పం అభివృద్ధి అధికారులూ చక్కగా పని చేస్తున్నారు.8 సార్లు ఓట్లేసిన గెలిపించిన ప్రజలకు మేలు జరిగేలా పరిశ్రమలు తీసుకురావడం నాకు చాలా సంతోషాన్నిస్తోందన్నారు.నా జీవితంలో ఇది మరిచిపోలేని రోజు అన్నారు. పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నాం అన్నారు.ఎస్ఐబీపీల ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం తెలుపుతున్నాం అన్నారు.స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నాంఅన్నారు. డ్వాక్రా వ్యవస్థను ప్రారంభించాం.

# పెరిగిన అమరావతి బ్రాండ్ ఇమేజ్

## రాజధానికి మరో రూ.9వేల కోట్ల రుణం మంజూరు - మీడియాతో సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 22ఏ నిషేధిక జాబితా భూములపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు.శనివారం మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో సీఎం మాట్లాడుతూ అమరావతి ఇప్పుడు అత్యంత గుర్తింపు హైదరాబాద్ స్థాయిలో ఇక్కడా భారీ ఈవెంట్లు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోందన్నారు. థమన్ మ్యూజికల్ నైట్, విజయవాడ ఉత్సవ్, ప్రస్తుతం జరుగుతున్న ఇళయరాజా మ్యూజికల్ నైట్ వంటివి అమరావతికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నాయని పేర్కొన్నారు. ఓ వైపు భారీ ఈవెంట్లు, మరోవైపు భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తోందన్నారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్.. నెల్లూరు జిల్లా నాయుడుపేటలో దాదాపు 6 వేల కోట్ల పెట్టుబడి పెడుతుండటం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కమిటీలను వీలైనంత వరకు నెలాఖరులోగా పూర్తి చేస్తామని... పార్లమెంట్ కమిటీల మీద కసరత్తు ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. డిసెంబర్ చివరి నాటికి అన్ని కమిటీలు పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు విధిగా ప్రజాదర్బార్‌లు నిర్వహించాల్సిందే అని... ప్రజా సమస్యలు పట్టించుకోమంటే కుదరదని స్పష్టం చేశారు. లోకేష్ ఆదేశాల తర్వాత ఎమ్మెల్యేల్లో కదలిక వచ్చి అన్ని నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్‌లు నిన్న జరిగాయన్నారు. సమస్య తన వద్దకు వస్తేనే పరిష్కారమవుతుందనే భావన ఉండకూడదని అన్నారు. ప్రతీ సమస్య ఎక్కడికక్కడ పరిష్కారమయ్యే వ్యవస్థను ఏర్పాటు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలో దాదాపు 6,000 కోట్ల పెట్టుబడి పెడుతుండటం శుభపరిణామమన్నారు. పార్టీ కమిటీలు వీలైనన్ని నెలాఖరులోగా పూర్తి చేస్తామని, పార్లమెంట్ కమిటీల మీద కసరత్తు ముమ్మరంగా సాగుతోందని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి అన్ని కమిటీలు పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామన్నారు. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడుల సదస్సు ఈసారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రెజెంటేషన్, ఎగ్జిక్యూషన్, ఎగ్జిబిషన్, ఒప్పందాలు ఇలా వివిధ రూపాల్లో రెండు రోజుల పాటు సదస్సు సాగనుందన్నారు. ప్రజలకు అధునాతన అవసరాలు, అత్యాధునిక సాంకేతిక అంశాలపై అధ్యయనం కూడా ఉంటుందని తెలిపారు.ఇప్పుడు జరుగుతున్న ఒప్పందాలు, పెట్టుబడుల సదస్సుకు సంబంధం లేకుండా దేనికదే విడివిడిగా నడుస్తాయని తెలిపారు. పెట్టుబడుల సాధనలో లోకేశ్ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చే ప్రముఖులు, పెట్టుబడిదారులకు విశాఖ సదస్సు కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు స్పందిస్తున్నాం. తర్వాత వదిలేస్తున్నాం అని చంద్రబాబు అసంతృప్తి వెలిబుచ్చారు. "ఒక ఘటన జరిగాక దానిపై మేధోమథనం చేయాలి. సమగ్ర నిర్వహణ విధానాలు రూపొందించి అమలుచేయాలి. ఎవరు చనిపోయినా పర్వాలేదని వదిలిపెడితే అదే పెద్ద నేరం. మరో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసిన బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. కర్నూలులో దగ్ధమైంది. కొన్ని రాష్ట్రాల్లో తక్కువ రుసుముకే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. వాటిపై ఆయా రాష్ట్రాల పర్యవేక్షణ లేదు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.



పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్‌ను కలసి వినతి పత్రం సమర్పిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు

## బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా చొరవ చూపండి

### - మంత్రి నారాలోకేష్‌కు వాల్మీకి ప్రజాప్రతినిధుల విన్నపం

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** వెనకబడ్డ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ వేగవంతమయ్యేలా చూడాలని మంత్రి నారా లోకేష్ బాబుకు వాల్మీకి ప్రజాప్రతినిధులు విన్నవించారు. ఈ మేరకు పుట్టపర్తిలో శనివారం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన ఈ సమయంలో రాష్ట్రంలోని వాల్మీకి, బోయ సమాజం తమ న్యాయమైన హక్కులు పొందుతామని ఎంతో ఆశ, ఆతృతతో ఎదురు చూస్తోందని విజ్ఞప్తి చేశారు. 2016లో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ సత్యపాల్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించి ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయమని ఆదేశించారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి వాల్మీకి, బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేసిందని తెలిపారు. 2017లో చంద్రబాబు నాయకత్వం లో అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. తదనంతరం భారత జనగణన కమిషన్ ఉప డైరెక్టర్ జనరల్ ఆరు ప్రశ్నలతో రాష్ట్రాన్ని వివరణ కోరారని వెల్లడించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ ప్రభుత్వం తగిన సమాధానం ఇవ్వకపోగా మరో కమిషన్‌ను నియమించి రాయలసీమ ప్రాంతానికి చెందిన వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయం తీసుకుందని తెలిపారు. దాంతో రాజకీయ పరంగా సమాజంలో విభేదాలు సృష్టించే చర్యగా మారిందని వివరించారు. దశాబ్దాల కాలంగా వాల్మీకి, బోయ సమాజం వేట, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి అత్యంత దారిద్ర్యంలో జీవిస్తోందని పేర్కొన్నారు. భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఒకే విధంగా ఉన్నందున పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తున్నారని వివరించారు. వాల్మీకి బోయ సమాజ పరిస్థితి పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించి కేంద్రం వ్యక్తపరిచిన ఆరు అంశాలపై త్వరితగతిన అధికారుల ద్వారా కేంద్రానికి నివేదిక అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సహృదయ చర్యకు తామే కాకుండా వాల్మీకి, బోయ కృతజ్ఞతతో ఉంటుందన్నారు.

## ఆసియా కప్ అర్చరీ పోటీలకు అర్హత సాధించిన యుక్తశ్రీ

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** విలు క్రీడ(అర్చరీ)లో రాష్ట్రీయంగాను. జాతీయంగాను,అంతర్జాతీయంగా పతకాల పంటను పండిస్తుంది కృష్ణాజిల్లాకు చెందిన యువతి.విలు క్రీడల్లో రాణించడమంటే అంత సాదాసీదా విషయం కాదు.గురిపై లక్ష్యంతో కూడిన సాధన ఈ విద్యను అవసరం. అటువంటిది ఏకంగా పతకాలకు గురిపెట్టి విజయాల పరంపరం కొనసాగిస్తుంది కృష్ణా జిల్లా కొండపావులూరి యుక్తశ్రీ ,ఆమె ఆసియా కప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఇక్కడితో ఆగకుండా ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని తాను అనుకున్న లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తా అంటుంది.యుక్తశ్రీది కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మడిచర్ల అనే గ్రామం. చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టమున్న ఆమె 2018లో వేసవి సెలవుల్లో ఆర్చరీ నేర్చుకోవాలనని నిర్ణయించుకుంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు విజయవాడలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో చేర్చారు. ఆ తర్వాత రోజుల వ్యవధిలోనే ఈ క్రీడపై తను ఇష్టాన్ని పెంచుకుంది. దాన్నే కెరియర్‌గా మలుచుకుని ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఝాన్సీలక్ష్మి, సాయి వెంకటగిరి తనను ప్రోత్సహిస్తూ అందుకు కావలసిన అవసరాలను చేకూరుస్తూ విజయవాడకు మకాం మార్చేశారు. యుక్త ఓ పక్క చదువుకుంటూనే విలు విద్యలో నైపుణ్యాలను ఒంటబట్టించుకోవడం ఆరంభించింది. 14 ఏళ్ల వయసులోనే సబ్ జూనియర్ విభాగంలో జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది యుక్తశ్రీ.



దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత ఈ ఘనత సాధించిన తెలుగు అమ్మాయి యుక్తనే కావడం విశేషం. దీంతో ఈమెలోని ప్రతిభను గుర్తించిన జంషెడ్‌పూర్‌లోని ఖిటాటాఖి ఆర్చరీ అకాడమీ శిక్షణకు ఆహ్వానించింది. ఆ తర్వాత అనేక టోర్నీల్లో సత్తా చాటిన యుక్త వచ్చే నెల సౌదీ అరేబియాలో జరగనున్న ఆసియా కప్ (స్టేజ్3)లో పాల్గొనేందుకు సిద్ధమైంది.

హరియాణాలోని సోనిపట్‌లో ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అలా తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై బరిలోకి దిగే అవకాశం దక్కించుకుంది.

9-11 pg 9.qxd:9-11 pg 9.qxd 1/1/02 6:34 AM Page 1



# కొబ్బరిపాలతో వంటలు

కొబ్బరి కమ్మదనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందేం ఉంది?! కూర, రసం, చారుల్లో కొన్ని పాలు చేర్చామంటే వాటి రుచి రెట్టింపైపోతుంది. అంతేనా.. వీటితో కొబ్బరన్నం, పాయసం, బిస్కెట్లు ఇలా ఎన్నెన్నో వంటలు చేయొచ్చు. మహత్తరమైన మరి కొన్ని కొబ్బరిపాల రెసిపీలు మీ కోసం..

## కేక్



**కావలసినవి..** పంచదార అర కప్పు, మిల్క్ పౌడర్ అర కప్పు, నెయ్యి 3 టేబుల్‌స్పూన్లు, తాజా కొబ్బరి తురుము కప్పు, పిస్తా పలుకులు 2 చెంచాలు, కొబ్బరి పాలు అర కప్పు **తయారీ..** ప్యాన్‌లో పంచదార, అర కప్పు నీళ్లు పోసి మరిగించాలి. నాలుగు నిమిషాల తర్వాత మిల్క్ పౌడర్, కొబ్బరి పాలు జతచేసి కలుపుతూ.. ఇంకో మూడు నిమిషాలు చేయాలి. చిక్కగా అయ్యాక నెయ్యి, కొబ్బరి తురుము వేసి కలపాలి. మరో నాలుగు నిమిషాల తర్వాత సెగ తీయాలి. ఈ మిశ్రమాన్ని బటర్ పేపర్ పరిచి, నెయ్యి రాసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. పైన పిస్తా పలుకులు, కాస్త కొబ్బరి తురుము చల్లి.. ఓ గంట ఫ్రీజర్లో ఉంచాలి. బయటకు తీసి ముక్కలుగా కోసుకుంటే సరిపోతుంది..

## పాస్తా...



**కావలసినవి....** టొమాటో గుజ్జు కప్పు, తుంచిన బ్రోకలీ పూలు అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు కొబ్బరిపాలు అర లీటర్, ఉప్పు రుచికి తగినంత, మిరియాల పొడి అర చెంచా, ఉల్లిపాయ ముక్కలు అర కప్పు, పాస్తా 400 గ్రాములు, చిల్లీ ఫ్లేక్స్ చెంచా, ఆలివ్ నూనె 2 టేబుల్ స్పూన్లు, చీజ్ తరుగు 2 చెంచాలు, పుదీనా ఆకులు ఏడెనిమిది **తయారీ...** వెల్లుల్లిని సన్నగా తరగాలి. పాస్తాను తెర్లుతున్న నీళ్లలో వేసి ఉడికించి, ఆ నీళ్లు వడకట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లిపాయ ముక్కలను కాస్త వేయించి.. సగం వెల్లుల్లి తరుగు వేయాలి. అందులో టొమాటో గుజ్జు, బ్రోకలీ, చిల్లీ ఫ్లేక్స్ జోడించి మీడియం సెగ మీద కలియతిప్పుతుండాలి. రెండు నిమిషాల తర్వాత ఉప్పు, మిరియాల పొడి జతచేయాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ పన్నెండు నిమిషాలు ఉడికించి దించాలి. చల్లారాక గ్రైండ్ చేసి... మళ్లీ ప్యాన్‌లో వేసి, రెండు కప్పుల నీళ్లు, కొబ్బరిపాలు, పాస్తా వేసి దగ్గరగా ఉండే వరకు ఉడికించాలి. చివర్లో మిగిలిన వెల్లుల్లి తరుగు వేసి కలియబెట్టి సెగ తీయాలి. పుదీనా, చీజ్ చల్లి.. వేడివేడిగా ఆస్వాదించండి.

## ఐస్‌క్రీమ్



కావలసినవి: తాజా క్రీమ్ కప్పు, మొక్కజొన్న పిండి 4 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు 1 కప్పులు, కొబ్బరి తురుము, పంచదార కప్పు చొప్పు తయారీ.. కొబ్బరితురుములో కొబ్బరిపాలు అర కప్పు, మొక్కజొన్న పిండి వేసి పక్కనుంచాలి. ప్యాన్‌లో మిగిలిన కొబ్బరిపాలను వేడిచేయాలి. అందులో పంచదార జోడించి మధ్యమధ్యలో కలియతిప్పుతుండాలి. నాలుగైదు నిమిషాల తర్వాత మొక్కజొన్న పిండి కలిపిన కొబ్బరిపాలు జతచేసి కలియబెడుతూ చిక్కగా అయ్యాక సెగ తీయాలి. చల్లారాక మరో పాత్రలోకి తీసి అల్యూమినియం ఫాయిల్‌తో కప్పేసి ఆరేడు గంటలు ఫ్రీజర్‌లో ఉంచాలి. బయటకు తీసి మెత్తగా అయ్యేవరకూ గ్రైండ్ చేసి మళ్లీ ఇందాకటి పాత్రలో వేసి.. అల్యూమినియం ఫాయిల్ చుట్టి.. నాలుగైదు గంటలు ఫ్రీజర్‌లో ఉంచాలి. అంతే నోరూరించే కొబ్బరి ఐస్క్రీమ్ తయారైపోతుంది.

## బర్ఫీ..



**కావలసినవి ...** ఫుల్ క్రీమ్ పాలు, కొబ్బరిపాలు 2 కప్పుల చొప్పున, పంచదార అర కప్పు, యాలకుల పొడి పావు చెంచా, నెయ్యి 2 చెంచాలు, పిస్తా, బాదం పలుకులు గుప్పెడు, కుంకుమ పువ్వు కొద్దిగా **తయారీ..** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలు, కొబ్బరిపాలను వేడిచేయాలి. మీడియం సెగ మీదుంది.. నిమిషానికోసారి కలియతిప్పుతుండాలి. నాలుగు నిమిషాల తర్వాత పంచదార, పిస్తా పలుకులు, కుంకుమ పువ్వు, బాదం పలుకులు జోడించి. ఇక కలుపుతూనే ఉండాలి. కొంచెం చిక్కబడ్డాక.. యాలకుల పొడి వేసి మరింత గట్టిపడే వరకూ ఉంచి సెగ తీసేయాలి. చల్లారాక ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కోసుకుంటే.. తియ్యటి బర్ఫీ తిని ఆనందించవచ్చు. ◻

# ఆమె పరిశోధనకు కోట్ల బహుమానం



**కోరుకున్న చదువు, మంచి ఉద్యోగం! కానీ విధుల్లో భాగంగా ఆమెకు ఎదురైన సంఘటన ఆమె ఆలోచనలో పడేసింది. దాంతో పరిశోధనకు వెళ్లారు. ఏళ్ల తరబడి దానికి అంకితమయ్యారు. తాజాగా ఆ కృషికిగానూ ప్రతిష్టాత్మక 'మ్యాక్ ఆర్థర్' ఫెలోషిప్ అందుకున్నారు... థెరెసా పుతుస్సెరి!**

చదువు పూర్తయ్యాక ఓ ఆసుపత్రిలో ఆప్టోమెట్రిస్ట్‌గా చేరారు థెరెసా. తన వద్దకు ఓ 20 ఏళ్లబ్బాయి చూపు తగ్గుతోందంటూ వచ్చాడు. అతనికి 'రెటినైటిస్ పిగ్మెంటోసా' అని తేలక ఆలోచనలో పడ్డారామె. ఇంత చిన్న వయసులో చూపుకొల్పోతే అతని భవిష్యత్తేంటి అనుకున్నా... దీనికి పరిష్కారం కనుక్కోవాలి అనుకున్నారు. పరిశోధనల వైపు వెళ్లారు. భారతీయ సంతతికి చెందిన ఈమె చిన్నప్పుడే ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. తల్లిదండ్రులిద్దరూ ఉపాధ్యాయులే. ఇంట్లో తండ్రికి చిన్న బయాలజీ ల్యాబ్ ఉండేది. స్కూలు నుంచి రాగానే నాన్నతోపాటు దానిలోకి వెళ్లడం, జీవశాస్త్ర అంశాలను అధ్యయనం చేయడం ఆమెకు ఇష్టమైన వ్యాపకం. దానివల్లే ఆరోగ్య రంగాన్ని ఎంచుకున్నారు థెరెసా. మానవ మెదడు, ఇంద్రియ వ్యవస్థలపై ఆసక్తితో 'ఆక్యులర్ థెరప్యూటిక్స్'లో పీజీ చేసి, ఆప్టోమెట్రిస్ట్‌గా మారారు.

రిసెర్చ్ వైపు వెళ్లాలనుకున్నాక ఉద్యోగాన్ని వదిలి, న్యూరోసైన్స్‌లో పిహెచ్ చేశారు. ఒరెగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ పూర్తిచేసి... ప్రస్తుతం ఆప్టోమెట్రీ అండ్ విజన్ సైన్సెస్లో అసోసియేట్ ప్రొఫెసర్గా చేస్తున్నారు. దానితోపాటే కంటి సమస్యలు, దృష్టి లోపానికి గల కారణాలపై లోతుగా అధ్యయనం చేస్తున్నారు. మెరుగైన కంటి చూపు రెటీనాపైనే ఆధారపడి ఉంటుంది. కానీ, రెటినైటిస్ పిగ్మెంటోసా, వయసు పెరుగుతున్న కొద్దీ వచ్చే కంటి సమస్యలు రెటీనాపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా దృష్టిలోపల బారిన పడుతున్నారు. అయితే వీటికి సరైన చికిత్స లేదు. ఈ అంతరాన్ని తొలగించాలన్నదే నా ప్రయత్నం అంటారీమె. ఇదే కాదు, ఇతర పరిశోధకులతో కలిసి 'మూన్‌షాట్' అనే ప్రాజెక్ట్ చేస్తున్నారు థెరెసా. తన పరిశోధనలకు గుర్తింపుగా మ్యాక్ ఆర్థర్ జీనియస్ గ్రాంట్‌కి ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశేష పరిశోధనలు చేసినవారికి 'మ్యాక్ ఆర్థర్ ఫౌండేషన్' ఈ ఫెలోషిప్ అందిస్తుంది. ఈ ఏడాదికిగానూ 22 మందిని ఎంపిక చేయాలి... భారత సంతతికి చెందినవారు థెరెసా ఒకరే. దీనికి దాదాపు రూ.7 కోట్లు అందుకోనున్నారామె. ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌కి ఎంపికవ్వడం ఆనందంగా ఉంది. ఈ నగదు కంటి సమస్యలపై అధ్యయనానికే వినియోగిస్తా. బాధితులు తిరిగి కంటిచూపు పొందేలా కొత్త చికిత్సలు అందజేయడమే నా లక్ష్యం అంటోన్న ఈమెను అభినందించాల్సిందే! ◻



# ప్రార్థిస్తే..ఫలితం తప్పనిసరి

'అంతట ఏలీ-నీవు క్షేమముగా వెళ్లుము, ఇశ్రాయేలు దేవునితో నీవు చేసికొనిన మనవిని ఆయన దయచేయును గాక అని ఆమె(హన్నా)తో చెప్పగా..'(1 సమూయేలు 1:17). ఏలీ దేవుడి మందిరంలో ఉండే యాజకుడు. హన్నా పిల్లలు లేక బాధపడుతున్న స్త్రీ. షిలోహులో ఉన్న దేవుడి వద్దకు వచ్చి, తనకు సంతానం ఇవ్వాలని ప్రార్థన చేసుకున్నది. అదే విషయం ఆమె ఏలీకి చెప్పింది. తాను దేవుడికి మొఱపెట్టుకుంటున్నట్లుగా చెప్పడంతో ఏలీ పైవిధంగా సమాధానం ఇచ్చాడు. అన్నట్లుగానే దేవుడు ఆమె ప్రార్థన విని, సంతానాన్ని ఇచ్చాడు. నిజమే కదా! మనం కూడా దేనిగురించి అయినా ప్రార్థన చేస్తే, దేవుడు తప్పనిసరిగా సమాధానం ఇస్తాడు. హన్నా కూడా మనలాంటి సామాన్యమైన గృహిణే. సంతానం కోసం ప్రార్థిస్తే ఆ ఫలాన్ని పొందింది. మనం కూడా నిజమైన విశ్వాసంతో ప్రార్థన చేస్తే, దేవుడు తప్పనిసరిగా జవాబు ఇస్తాడు. అయితే ప్రార్థనలో మనకు పట్టుదల ఉండాలి. ఇలాంటి విశ్వాసం, పట్టుదలతో దేవుడిని వేడుకుందాం..

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# ఒత్తిడిని తగ్గించే జాబితా



ఆర్గనైజ్డ్ ఉండాలని కోరుకొని మహిళలు ఉంటారా! రేపేం చేయాలో ముందు రోజు రాత్రే ఆలోచిస్తారు. కొందరికైతే వారానికి సరిపడా ప్రణాళిక ఉంటుంది. ఉద్యోగినులకైతే లక్ష్యాలు, డెడ్‌లైన్ల పేరుతో నెల మొత్తానికి చేయాల్సిన పనులు సిద్ధంగా ఉంటాయి. వీట నిలబడి 'టు డు లిస్ట్' అని రాసుకుంటారు చాలామంది మహిళలు. ప్రణాళిక ఉంది కాబట్టి, పని సులువవుతుంది. అనుకుంటారు. కానీ క్షేత్రస్థాయిలో ఇది ఇచ్చే ఒత్తిడి చాలా ఎక్కువంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈరోజు చేయాల్సిన పనులివి అంటూ లిస్ట్ రాసుకున్నాక అవి పూర్తయ్యేదాకా నిద్రపోరు. విశ్రాంతి తీసుకోరు. సమయం లేదు. పూర్తిచేయాల్సిన పనులు ఇంకా చాలానే ఉన్నాయి అంటూ తిండి తినరు. రాసుకున్న పనుల్లో ఏ కొన్ని మిగిలిపోయినా వాటి గురించే ఆలోచిస్తూ నిద్రకూ దూరమవుతారు. వీటన్నింటి ఫలితమే ఉత్పాదకత తగ్గిపోవడం, మానసిక సమస్యలు. రోజువారీ పనులను జాబితాలా రాసుకొని... ప్రణాళికాబద్ధంగా ఉండటం మంచి విషయమే కానీ... అది ఆందోళనా, ఒత్తిడికి కారణమవుతుంటే దాన్ని విస్మరించడమే మేలు చెప్పారు. మానసిక నిపుణులు. బదులుగా 'పూర్తయిన పనుల జాబితా' అని కూడా అంటారు. రోజుని ఖాళీ కాగితంతో ప్రారంభించండి... పూర్తి చేసిన పనులను ఒక్కొక్కటిగా అందులో చేర్చమంటున్నారు. దీనివల్ల అసంపూర్తి అన్న అంశమే ఉండదు. పైగా ఇవి విజయాలుగా కనిపించి సానుకూల దృక్పథాన్ని పెంచుతాయట. ◻

# కాటన్ కొత్తగా ఉండాలంటే..

కాకుండా



నచ్చిందని కనిపించిన డ్రెస్ నల్లా కొనేవాళ్లు చాలామందే. కానీ, వాటిని ఏళ్లు గడుస్తున్నా "త్తవాటిల్లా మన్నికగా ఉంచేవాళ్లు మాత్రం కొద్దిమందే. ముఖ్యంగా హుందాతనాన్నీ, ఒంటికి సౌకర్యాన్ని తెచ్చిపెట్టే విషయంలో ఇంకాస్త ఎక్కువగా శ్రద్ధ పెట్టాలి.

- నూలు దుస్తులు ఎక్కువ రోజులు మన్నికగా ఉండాలంటే... ప్రతిసారీ డ్రైవాష్ ఇస్తే స్తే చాలనుకుంటారు చాలామంది. అలా అయితే, ఈ విధానంలో వాడే రసాయనాలు కాటన్‌లోని సహజ తేమను తొలగిస్తాయి. దీంతో అవి త్వరగా చినిగిపోయే అవకాశం ఉంటుంది.
- వీటిని ఎప్పుడూ వేడి నీటిలో నానబెట్టకూడదు. గోరువెచ్చని లేదా చల్లటి నీళ్లల్లో మాత్రమే ఉతకాలి. అప్పుడే కుంచించుకుపోకుండా, వెలిసిపోకుండా ఉంటుంది.
- చాలా వరకు వీటిని గాఢత తక్కువగా ఉండే డిటర్జెంట్‌లో పదిహేను నిమిషాలు నానబెట్టి సున్నితంగా ఉతకండి. అయితే, ఇలాంటప్పుడు రంగులు, ఇతర రకాల దుస్తులను కలపొద్దు. 3.కాటన్ దుస్తులు లేకుండా ముఖ్యంగా చీరలు ముడతలు ఆరేయడం మంచిది. తీగల మీద నేలమీద ఆరేస్తేనే మేలు. ఐరన్ చేసేటప్పుడు కాసిని నీళ్లు చల్లుతూ చేయాలి. ప్యాడెడ్ హ్యాంగర్లు వాడితే ముడతలు రాకుండా ఉంటాయి.
- గంజి పెట్టడం ఓ కళ. కాటన్ దుస్తులకు ఇది ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. లీటర్ నీటికి కప్పు గంజి కలిపి పదినిమిషాలైనా నాకుంటుంది. సువాసన కోసం ఆ నీటిలో ఓ చుక్క ఎసెన్షియల్ ఆయిల్ కలిపితే చీరలు సువాసనలు వెదజల్లుతాయి. అప్పుడే రంగు కోల్పోకుండానూ ఉంటాయి. ఐరన్ చేసినా చక్కగా నిలబడతాయి. ◻


# తెర

# నవ్వుల విందు సినిమా



సెన్సేషనల్ మత్తువదలరా కాంబినేషన్ మరోసారి అలరించబోతోంది. కల్ట్ హిట్ అయిన మత్తు వదలరాతో తో దర్శకుడిగా పరిచయమై, ఆ తర్వాత మరో బ్లాక్‌బస్టర్ సీక్వెల్ మత్తువదలరా 2 విజయాన్ని అందుకున్న రితేష్ రానా తన నాల్గవ డైరెక్షనల్ మూవీని ప్రకటించారు. యూనిక్ స్టయిల్ నరేషన్ తో ఆకట్టుకునే రితేష్ రానా మరోసారి సత్యతో జతకడుతున్నారు. ఇది ప్రేక్షకులకు మరో నవ్వుల విందును అందిస్తుంది. ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 4గా చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మత్తు వదలరా ఫ్రాంచైజీలో భాగమైన వెన్నెల కిషోర్, అజయ్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అఫీషియల్‌గా చిత్రాన్ని ప్రకటిస్తూ, మేకర్స్ ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. రితేష్ రానా గత హిట్లకు పని చేసిన కోర్ టెక్నికల్ టీం ఈ సినిమాకి వర్క్ చేస్తుంది. సంగీతం కాల భైరవ, సినిమాటోగ్రఫీ సురేష్ సరంగం, ఎడిటింగ్ కార్తిక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైన్ నార్ని శ్రీనివాస్.

# 'సంతాన ప్రాప్తిరస్తు'14న రిలీజ్



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు దర్శకుడు సంజీవ్ రెడ్డి.

మా మూవీని కొంతమంది ప్రొడ్యూసర్స్ ప్రివ్యూ చూశారు, బాగుందని చెప్పారు. మేల్ ఫెర్టిలిటీ ఇష్యూను మా కథలో చూపించడం వల్ల వాళ్లు ఎక్కడా ఇబ్బంది పడలేదు. ఆ విషయం మాతో చెప్పారు. అలాగే యూఎస్ కు ప్రింట్స్ పంపినప్పుడు అక్కడ ప్రింట్స్ కోసం వర్క్ చేసే ఆపరేటర్స్ మూవీ చూసి బాగుంది, మా ఫ్యామిలీతో వెళ్లి చూస్తామని జెన్యూన్ గా చెప్పడం హ్యాపీగా అనిపించింది. మా సినిమా ద్వారా ఒక సమస్యపై అవగాహన కల్పిస్తున్నాం, ఒక చిన్న మెసేజ్ కూడా ఉంటుం "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాలో లవ్ స్టోరీ ఉంటుంది, ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి, ఎంటర్ టైన్ మెంట్ ఆకట్టుకుంటుంది. ఈ ఎలిమెంట్స్ అన్నీ ఉన్న కథలో చిన్న ఇష్యూను కూడా చూపిస్తున్నాం.ఈ కథలో హీరోయిన్ గా తెలుగమ్మాయి అయితేనే బాగుంటుందని చాందినీ చౌదరిని తీసుకున్నాం. మ్యారీడ్ వుమెన్ గా నటించడానికి ఆమె ఏమాత్రం సందేహించలేదు. మా సినిమాను ఇప్పటిదాకా చూసిన వాళ్లంతా అప్రిషియేట్ చేశారు. ఆ మార్పు తెచ్చేందుకు మొదటి అడుగు మా సినిమా అవుతుందని ఆశిస్తున్నాం.

# కుంభ ఫస్ట్ లుక్ విడుదల



ఎస్.ఎస్.రాజమౌళి, మహేష్ బాబు సినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్‌కి ముందు పర్ఫెక్ట్ గిఫ్ట్‌బాహుబలి ఫ్రాంచైజీ, ట్రిపుల్ ఆర్‌తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న సినిమా గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్ అత్యంత ఘనంగా జరగనుంది. ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నాయికగా నటిస్తున్నారు. భారతదేశం గర్వించదగ్గ సినిమాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు రాజమౌళి.. ఏమాత్రం దయాదాక్షిణ్యం లేని, కరడుగట్టిన, కమాండింగ్ ప్రతి నాయకుడి పాత్రలో కుంభగా కనిపిస్తున్నారు పృథ్వీ రాజ్ సుకుమారన్. హైటెక్ వీల్ చెయిర్‌లో న్యూ ఏజ్ విలన్‌గా ఫస్ట్ లుక్‌లోనే మెప్పిం చేశారు పృథ్వీరాజ్ సుకుమారన్. రాజమౌళి, మహేష్ బాబు మోస్ట్ యాంబిషియస్ వరల్డ్ బిల్డింగ్ వెంచర్ గ్లోబ్ ట్రాటర్. ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులు అత్యంత ఆసక్తితో ఎదురు చూసిన వెంచర్ ఇది. నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగే ఈవెంట్ మీద అంఛనాలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయి. రాజమౌళి తన పోస్టులో..

# 'బా బా బ్లాక్ షీప్' శరవేగంగా ..




ప్రముఖ నిర్మాత వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ తెరకెక్కిస్తున్న ట్రెండీ క్రైమ్ కామెడీ సినిమా 'బా బా బ్లాక్ షీప్'. ప్రస్తుతం మేఘాలయలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. అక్టోబర్‌లో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. టిన్ను ఆనంద్, ఉపేంద్ర లిమయే, జార్జ్ మరియన్, రాజా రవీంద్ర, అక్షయ్ లఘుసాని, విష్ణు ఓ అయ్, కార్తికేయ దేవ్, కశ్యప్, విస్మయ, మాల్వి మల్హోత్రా, సమృద్ధి ఆర్యల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మేఘాలయలో సంపూర్ణంగా షూటింగ్ జరుపుకుంటున్న తొలి సినిమా ' బా బా బ్లాక్ షీప్' కావడం గమనార్హం. వేణు దోనేపూడి మాట్లాడుతూ`మా బా బా బ్లాక్‌షీప్ మేఘాలయాలో పూర్తి స్థాయిలో షూటింగ్ చేసుకుంటున్న తొలి చిత్రం. కథ మొత్తం నార్త్ ఈస్ట్ ఇండియాలో సాగుతుంది కాబట్టి, ఇక్కడే చిత్రీకరిస్తున్నాం. కథలోనే ఓ బ్యూటీ ఉంటుంది. జలపాతాలు, కొండలు, అందమైన ప్రదేశాల్లో సాగే కథ ఇది. ఎన్నో చోట్ల రెక్కీ చేసి, మా కథకు మేఘాలయా పర్ఫెక్ట్‌గా సూట్ అవుతుందని ఇక్కడ ఫిక్స్ అయ్యాం అని అన్నారు.

# 'సైక్ సిద్ధార్థ' కొత్తగా ఉంది



నందు, వరుణ్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి, స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ 'సైక్ సిద్ధార్థ' మ్యాడ్లీ హ్యూమరస్ టీజర్ రిలీజ్, డిసెంబర్ 12న ఆసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్ యంగ్ హీరో శ్రీ నందు తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు వరుణ్ రెడ్డి ఒక యువతను దృష్టిలో ఉంచుకుని కథను రూపొందించాడు, శ్రీ నందు పాత్రను హై ఎనర్జీతో ఎంటర్టైనింగ్ చేశారు. ఈ టీజర్ హ్యూజ్ బజ్‌ను సృష్టిస్తుంది, డిసెంబర్ 12న సైక్ సిద్ధార్థ గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా విడుదల కానుంది. మార్కెటింగ్‌ను రానా స్పిరిట్ మీడియా నిర్వహిస్తుంది.టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీ నందు మాట్లాడుతూ.. ఈ సినిమా, ఈవెంట్ మాకు చాలా స్పెషల్. ఈ సినిమా మీ అందరికీ నచ్చి మా టీమ్ అందరు జీవితంలో వెలుగు నిండాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ .. అందరికీ హాయ్. చాలా కొత్తగా అనిపించే సినిమా ఇది. సురేష్ బాబు గారు రానా గారు చాలా సపోర్ట్ చేశారు. ఈ టైటిల్ కథకి పర్ఫెక్ట్ యాప్ట్. ఈ సినిమా ఎలా ఉండబోతుందో ప్రమోషన్స్ లో చాలా క్లియర్‌గా చెప్పబోతున్నాము. యామిని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది మాకు చాలా స్పెషల్ ఫిలిం. మా టీమ్ అందరు చాలా నమ్మకంతో చేశాం.

# పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'



యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న పాన్‌ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగబంధంతో అలరించబోతున్నారు. విరాట్ తన పాత్ర కోసం ఎంతో డెడికేషన్‌తో అద్భుతంగా ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగబంధం ఆధ్యాత్మికత, యాక్షన్, విజువల్ స్ప్లెండర్ మిళితమైన ఓ మ్యాసివ్ సినిమాటిక్ జర్నీ. అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం భక్తి, యాక్షన్, మిస్టరీని సమపాళ్లలో కలిపి ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది..ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణగా నిలవనున్న డివోషనల్ సాంగ్ "ఓం వీర నాగ" ప్రస్తుతం రామానాయుడు స్టూడియోస్‌లో అత్యద్భుతంగా నిర్మించిన శివాలయ సెట్‌లో షూట్ చేస్తున్నారు. సినిమా కథ భారతదేశంలోని ప్రాచీన విష్ణు ఆలయాల నేపథ్యంపై సాగుతుంది. శతాబ్దాలుగా రహస్యంగా కొనసాగుతున్న "నాగబంధం" అనే ఆధ్యాత్మిక సంప్రదాయం చుట్టూ నడిచే ఈ కథ, పద్మనాభస్వామి, పూరి జగన్నాథ్ ఆలయాల ధన నిధుల మిస్టరీల స్ఫూర్తితో వుంటుంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, ఆర్ సి ప్రణవ్ ఎడిటర్. నాగబంధం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రమోషనల్ యాక్టివిటీస్ త్వరలో ప్రారంభం కానున్నాయి.

# టైటిల్ పోరుకు సబలెంకా



**న్యూఢిల్లీ:** సబలెంకా అనిసిమోవాను అధిగమించి డబ్ల్యూటిఎ ఫైనల్స్ టైటిల్‌కు చేరుకుంది. ప్రపంచ నంబర్ వన్ అరినా సబలెంకా 6-3, 3-6, 6-3 తేడాతో అమండా అనిసిమోవాను ఓడించి ఎలెనా రైబాకినాతో ఫైనల్స్ పోరుకు అర్హత సాధించింది. ఇద్దరు క్రీడాకారులు తమ మొదటి బిల్లీ జీన్ కింగ్ ట్రోఫీని లక్ష్యంగా చేసుకుని తలపడనున్నారు. 2022 ఫైనలిస్ట్ సబలెంకా, రెండేళ్ల క్రితం ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో తలపడిన విజయంతో సహా, రైబాకినాపై 8-5 హెడ్‌టుహెడ్ రికార్డుతో ఆధిక్యంలో ఉంది. అనిసిమోవాతో ప్రారంభ మ్యాచ్‌లలో కఠినమైన పోటీ తర్వాత, ఇటీవల జరిగిన యుఎస్ ఓపెన్ ఫైనల్‌లో సబలెంకా 5-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లి, గంటలోపు తొలి సెట్‌ను కైవసం చేసుకోవడంతో ఆమెకు అనుకూలంగా మారింది. అంతకుముందు ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్న న్యూయార్క్ ఛాంపియన్, రెండవ సెట్‌లో అనిసిమోవా మొదటి నాలుగు గేమ్‌లను తిరిగి ఆడటంతో వెనుకబడిపోయింది. మూడో సెట్‌లో సబలెంకా వరుసగా ఏస్‌లు కొట్టి 3-3తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాతి గేమ్‌లో భారీ బ్యాక్‌హ్యాండ్ విన్నర్‌తో నిర్ణయాత్మక బ్రేక్‌ను సాధించి తన అమెరికన్ ప్రత్యర్థిని ఓడించింది. అంతకుముందు రైబాకినా జెస్సికా పెగులాను 4-6, 6-4, 6-3 తేడాతో ఓడించి, కింగ్ సాద్ యూనివర్సిటీ స్పోర్ట్స్ అరీనాలో అద్భుతమైన రికార్డుతో ఫైనల్‌కు చేరుకుంది. రైబాకినా చేసిన 25వ అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్ కారణంగా 31 ఏళ్ల పెగులా తొలి స్టాంజాను దక్కించుకుంది, కానీ తదుపరి సెట్‌లో ఆమె 1-4 తేడాతో వెనుకబడి ఉండటంతో అకస్మాత్తుగా జోరు మారింది. పెగులా సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ 10వ గేమ్‌లో రైబాకినా గట్టిగా స్పందించి నిర్ణయాత్మక పోరాటంలో మళ్ళీ బ్రేక్‌లను మార్చుకుంది. ఎనిమిదో గేమ్ చివరిలో పెగులా నుండి ఫోర్‌హ్యాండ్ నెట్‌లోకి వెళ్లడంతో రైబాకినా ఆధిక్యాన్ని తిరిగి పొందింది, ఆమె తదుపరి గేమ్‌లో నిలుపుకుని తన అజేయ పరుగును కొనసాగించిన విజయాన్ని ఖాయం చేసుకుంది.

### హాంగ్‌కాంగ్ సిక్సెస్ నుంచి

# భారత్ ఔట్

## కువైట్ చేతిలో సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** కువైట్, యూఏఈ చేతిలో భారత్‌కు వరుస ఓటములు ఎదురై హాంగ్ కాంగ్ సిక్సెస్ టోర్నీ నుంచి ఔట్ అయింది. క్రికెట్‌లో టీమ్‌ఇండియాపై పసికూన కువైట్ 27 పరుగుల తేడాతో ఓడించింది. క్రికెట్‌లో పటిష్ఠమైన భారత్‌ను చిన్న దేశమైన కువైట్ ఓడించడం సంచలనం అయింది. కాంగ్ వేదికగా జరుగుతున్న హాంగ్ కాంగ్ సిక్సెస్ 2025 టోర్నీలో భారత్ మాజీ ఆటగాడు దినేష్ కార్తిక్ నేతృత్వంలో బరిలోకి దిగింది. ఈ టోర్నీలో భాగంగా భారత్ శనివారం పసికూన కువైట్‌ను ఢీ కొట్టింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు షాక్ తగిలింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన చూపించిన కువైట్ భారత్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. కువైట్ జట్టు కెప్టెన్ యాసిన్ పటేల్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కువైట్ నిర్ణీత 6 ఓవర్లలో 5 వికెట్లకు 106 పరుగులు చేసింది. కెప్టెన్ యాసిన్ పటేల్ (58 నాటౌట్ ) సెంచరీతో చెలరేగగాడు. బిలాల్ తాహీర్ (25 పరుగులు) రాణించాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో మిథున్ 2, స్టువర్ట్ బిన్నీ, నదీమ్, దినేశ్ కార్తీక్ తలో 1 వికెట్ తీశారు. అనంతరం ఛేజింగ్‌లో భారత్ 5.4 ఓవర్లలో 79 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ దినేశ్ కార్తీక్ (8 పరుగులు), అభిమన్యు మిథున్(26 పరుగులు, 9 బంతుల్లో), షెహ్‌బాజ్ నదీమ్ (19), ప్రియాంక్ పాంచల్ (17) ఫెయిల్ అయ్యారు. కువైట్‌తో మ్యాచ్ అనంతరం భారత్, యూఏఈని ఢీ కొట్టింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ టీమ్‌ఇండియా ఓడడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 6 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. మిథున్ (50), దినేష్ కార్తిక్ (42) రాణించారు. అనంతరం యూఏఈ 5.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 112 పరుగులు చేసి నెగ్గింది. ఈ ఓటమితో భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.



# భారత్‌దే టీ20 సిరీస్

## ఆస్ట్రేలియాపై తీర్చుకున్న ప్రతీకారం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాపై టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుని సత్తా చూపించింది. టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం రోజున చివరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 తేడాతే టీమిండియా సొంతం చేసుకుంది. తొలి టీ20 కూడా వర్షార్పణం కాగా, మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. అనంతరం మూడు, నాలుగు టీ20ల్లో కంగారులను చిత్తు చేసిన భారత్ జట్టు సిరీస్‌లో 2-1తో ముందజ వేసింది. ఆ తర్వాత కీలకమైన ఐదో టీ20 శనివారం వర్షం కారణంగా రద్దు కావడంతో సిరీస్ భారత్ కైవసమైంది. చివరి మ్యాచ్‌లో ఆట నిలిచిపోయే సమయానికి భారత్ 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. తొలుత ఉరుములు, మెరుపులు రావడంతో ఆటను నిలిపేశారు. ఆ తర్వాత భారీ వర్షం కూడా తోడవడంతో మ్యాచ్‌ను అంపైర్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎంపికయ్యాడు. అభిషేక్ ఈ సిరీస్ అసాంతం అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు. నాలుగు మ్యాచ్‌ల్లో 159.09 స్ట్రైక్ రేటుతో 140 పరగులు చేశాడు. కాగా అంతకు ముందు వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో మార్ష్ సొంతం చేసుకున్నాడు.

# రాత్రికి రాత్రే సూపర్ స్టార్లు

## రిచ్ లీగ్ ఐపిఎల్‌తో కోట్లల్లో సంపాదన.. టాప్ 10లో రోహిత్ నం.1



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత రిచ్ లీగ్‌గా నిలిచిన ఐపీఎల్‌తో రాత్రికి రాత్రే సూపర్ స్టార్లుగా మారిన క్రికెటర్లు కోట్లు సంపాదించుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన 18 సీజన్ల ఐపీఎల్ చరిత్రలో అత్యధికంగా సంపాదించిన టాప్10 ప్లేయర్లలో హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు. 2008 నుంచి 2025 వరకు అతని మొత్తం ఆదాయం రూ.178.6 కోట్లుగా ఉంది. ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా 5 ఐపీఎల్ టైటిళ్లు అందించిన రోహిత్ టోర్నీ ప్రారంభంలో డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2011లో ముంబైలో చేరిన తర్వాత అతని విలువ క్రమంగా పెరిగింది. తర్వాత స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని నాయకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది.

ఐపీఎల్‌లో అతడు రూ.176.84 కోట్లు సంపాదించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ ధోనీనే. ఇక తొలి నుంచి ఆర్సీ బెంగళూరుకే ప్రాతినథ్యం వహిస్తున్న విరాట్ కోహ్లీ రూ.173.2 కోట్లు వెనుకేసుకున్నాడు. మిస్టర్ ఐపీఎల్ సురేశ్ రైనా 2008 నుంచి 2021 వరకు రూ.110.74 కోట్లు సంపాదించాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఛాంపియన్‌గా నిలవడంతో రైనా కీ రోల్ ప్లే చేశాడు. ఐపీఎల్‌లో ఇటు బ్యాట్‌తో అటు బంతితో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో కీలక పాత్ర పోషించిన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా రూ.109 కోట్లు గడించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్‌లో కీలక ప్లేయర్‌గా కొనసాగుతున్న వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ రూ.107.25 కోట్లు సంపాదించాడు.

ఐపీఎల్ ద్వారా రూ.102.52 కోట్లు సంపాదించిన దక్షిణాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్ సంచలన బ్యాటింగ్‌తో అలరించాడు. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఐపీఎల్ సమయంలో రూ.94.62 కోట్లు కూడబెట్టాడు. కేకేఆర్‌కు కెప్టెన్‌గా 2 టైటిళ్లు, కోచ్‌గా ఒక టైటిల్ గెలిపించాడు. ఐపీఎల్‌లో వివిధ టీమ్‌లకు ప్రాతినిధ్యం వహించిన టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ రూ.91.8 కోట్లు సంపాదించాడు. మాజీ వికెట్ కీపర్ దినేష్ కార్తీక్ అనేక జట్ల తరుఫున ఆడిన దినేష్ కార్తీక్ ఐపీఎల్ రూ.86.92 కోట్లు అందుకున్నాడు.



### ఫిడే వరల్డ్ కప్‌లో అర్జున్, హారికృష్ణ

# అద్భుత విజయం

## గుకేష్, ప్రజ్ఞా, విదిత్ డ్రా

**న్యూఢిల్లీ:** ఫిడే ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్లు ఎ అర్జున్, పెంటాల హారికృష్ణ అద్భుత విజయాలు నమోదు చేయగా, డి గుకేష్, ఆర్ ప్రజ్ఞానంద, గుజరాతీ విదిత్ బ్లాక్ తో డ్రా గా ముగించారు. పనాజీలో జరిగిన ఫిడే ప్రపంచ కప్, రౌండ్ 3లో అర్జున్, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన షంసిద్దీన్ వో ఖిడోవ్‌ను కేవలం 30 ఎత్తుగడలలోనే ఓడించి టోర్నమెంట్‌లో తన అజేయ పరుగును పెంచుకున్నాడు. మొదటి రౌండ్‌లో బై పొందిన 21 ఏళ్ల ఈ యువకుడు ఇప్పుడు వరుసగా మూడు విజయాలు సాధించాడు. ప్రారంభం నుంచే ఖచ్చితమైన నియంత్రణను ప్రదర్శిస్తూ, అర్జున్ విజేత స్థానంలో తన సమయాన్ని వెచ్చించి క్లీన్ ఫినిషింగ్‌ను లెక్కించాడు. ఆత్మవిశ్వాసంతో నాల్గవ రౌండ్‌కు ఒక అడుగు దగ్గరగా వెళ్ళాడు. ప్రారంభంలో హారికృష్ణ రౌండ్ 3లో బెల్జియంకు చెందిన డేనియల్ దర్ధాను 25 ఎత్తుగడలలో ఓడించి విజయం సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. 39 ఏళ్ల అతను సిసిలియన్ క్లాసికల్ వేరియేషన్‌ను ఉపయోగిస్తూ, తన ప్రత్యర్థిని అయోమయానికి గురి చేశాడు. అలాగే గుకేష్, ప్రజ్ఞానంద, విదిత్ బ్లాక్ పావులతో డ్రాల్లో నిలకడగా ఉన్నారు. ఇతర భారతీయ పోటీదారులలో, గుకేష్ జర్మనీకి చెందిన ఫ్రెడెరిక్ స్వాన్నేతోను, ప్రజ్ఞానంద అర్మేనియాకు చెందిన రాబర్ట్ హోవన్నిస్యాన్‌తో డ్రా చేసుకున్నారు. విదిత్ అమెరికన్ గ్రాండ్ మాస్టర్ సామ్ షాంక్లాండ్‌తో పాయింట్‌ను పంచుకున్నాడు. ఈ ముగ్గురూ ఇప్పుడు తిరిగి వచ్చే ఆటలను తెల్లటి పావులతో ఆడతారు.

# వాణిజ్యం



### వచ్చే 3 నెలల్లోనూ

# ఆటోమొబైల్ సేల్స్ వృద్ధి

## జిఎస్టీ తగ్గింపు, గ్రామీణ ఆదాయం వృద్ధి కీలకమని ఫాడా అంచనాలు

**న్యూఢిల్లీ,నవంబరు 8:** భారత్ ఆటోమొబైల్ సేల్స్ వచ్చేమూడునెలల్లో కూడా ఆశాజనకంగా ఉంటాయన్న అంచనాలున్నాయి. జిఎస్టీ రేట్ హేతుబద్ధీకరణ, గ్రామీణుల ఆదాయంలో వృద్ధి వంటి వాటితో వచ్చే మూడు నెలల్లోకూడా కొనుగోళ్లు పెరగవచ్చని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ ఫాడా తెలిపింది. అక్టోబరులో ఆల్‌టైమ్ గరిష్టస్థాయిలో అంటే4.02 మిలియన్ వాహనాలు విక్రయించామని,గత ఏడాదితోపోలిస్తే 40.53శాతం వృద్ధినమోదయిందని చెపుతోంది. జిఎస్టీ 2.0 అమలులోకి వచ్చినతర్వాత గ్రామీణ ఆదాయవనరులు పెరిగాయిన, పెళ్లిళ్లు వంటిశుభకార్యాలయాల సందర్భంగా సీజనల్ డిమాండ్‌కూడా పెరిగిందని చెపుతున్నారు. ఏడాదిచివరిలో ఇచ్చే ఆఫర్లతోపాటు కొత్త సంవత్సర రిజిస్ట్రేషన్లు కూడా పెరుగుతాయని ఫాడా డీలర్ సర్వేప్రకారం 70శాతం వృద్ధి ఉండవచ్చని చెపుతున్నారు. అక్టోబరులో ప్యాసింజర్ వాహనాలు 11శాతం పెరిగి ఐదులక్షలు క్రాస్ అయ్యాయి. టూవీలర్లుకూడా 3.15 మిలియన్ యూనిట్లు సేల్స్‌తో 52శాతం పెరిగాయి. అక్టోబరులో రిటైల్ విక్రయాలు 40.5శాతం వృద్ధినమోదు చేసాయని ఫాడా అధ్యక్షుడు సిఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. 2025లో ఉన్న 42 రోజుల పండుగల కాలంలో మొత్తంగా రిటైల్ వాహనాల విక్రయాలు 21శాతంపెరిగి 5.23 మిలియన్ యూనిట్లువరకూ అమ్ముడుపోయినట్లు ఫాడా చీఫ్ తెలిపారు.

# డిజిటల్ గోల్డ్‌పై జరజాగ్రత్త సుమా!

## ఇన్వెస్టర్లకు సెబీ అలర్ట్..



**న్యూఢిల్లీ, నవంబరు 8:** బంగారంలో పెట్టుబడులకోసం ఇటీవలికాలంలో డిజిటల్ గోల్డ్‌పైనే ఎక్కువ ఆధారపడుతున్నారు. ఇంటినుంచే కొనుగోలుకు అవకాశం రావడంతో ఈ తరహా కొనుగోళ్లకు ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ డిజిటల్ లేదా ఆన్‌లైన్‌ప్లాట్‌ఫామ్‌లలో లభించే బంగారం ఉత్పత్తులపైఅప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం కూడా ఉందని శనివారం ప్రకటించింది.

కొన్ని డిజిటల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలు పెట్టుబడిదారులకు డిజిటల్ గోల్డ్ ఇగోల్డ్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందని, బంగారంలోపెట్టుబడికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ గోల్డ్ ప్రచారంలోకి వచ్చిందని ప్రస్తుత చట్టాలప్రకారం అవి సెక్యూరిటీలు, కమోడిటీ డెరివేటివ్‌లు కావని వాటికి సెబీ నియంత్రణ వర్తించదని స్పష్టంచేసింది.

సెబీ నిబంధనల వెలుపలే అవి పనిచేస్తాయని, దీనివల్ల సెక్యూరిటీల మార్కెట్‌పరంగా ఇన్వెస్టర్లకు రక్షణ విధానాలు ఏవీ కూడా వర్తింపచేయలేమని వెల్లడించింది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్‌పార్టీ, నిర్వహణ రిస్కులు పొంచి ఉంటాయని తెలిపింది. సదరు ప్లాట్‌ఫామ్ తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణ పరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని తెలిపింది. ఫండ్స్ అందించే ఇటిఎఫ్‌లు, స్టాక్ ఎక్చేంజిల్లో ట్రేడ్ అయ్యే ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌లు వంటివిసెబీ పరిధిలో ఉంటాయని వీటిని రిజిస్టరుఅయిన మధ్యవర్తులనుంచి కొనుగోలుచేసుకోవచ్చని సెబీ సూచించింది.

### వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలో

# టాప్ టెన్‌లో ఎస్‌బిఐ!



**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారతీయ స్టేట్‌బ్యాంకు వచ్చే ఐదేళ్లలో ప్రంచంలోనే టాప్ పది బ్యాంకుల్లో ఒకటిగా నిలిచేందుకు కృషిచేస్తోంది. ఇప్పటికే దేశంలో నంబర్‌వన్ బ్యాంకుగా నిలిచిన ఎస్‌బిఐ 100 లక్షలకోట్ల బిజినెస్ టర్నోవర్ అధిగమించింది. ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి మాట్లాడుతూ క్యాపిటల్ అడక్వసీ రేషియో 15శాతం, కోర్ ఈక్విటీ టైర్ అంటే సిఇటి-1 12శాతంగా ఉండాలన్న లక్ష్యం ఉందన్నారు. 2025లో సెప్టెంబరునాటికి బ్యాంకు సిఎఆర్ 14.62శాతంగా ఉంది. బ్యాంకుకు ఆరు నుంచి ఏడులక్షలకోట్ల మూలధన నిల్వలునానయని, లాభాలను పెంచుకోవడంద్వారా మూలధన వనరులను కూడా పెంచుకోగలిగామని వెల్లడించారు.

ఈ టర్నోవర్ పెరగడం ద్వారా ఇతర హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, రిలయన్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసిఐసిఐబ్యాంకుల జాబితాలో చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలోనే బ్యాంకు 10శాతం లాభాలను పెంచుకోగలిగింది. 20,160 కోట్ల నికరలాభాలు ఆర్జించింది. వనయవసాయం, ఎంఎస్‌ఎంఇ, రిటైల్ రంగాల్లో పటిష్టమైన పనితీరు చూపింది. అలాగే యెస్‌బ్యాంకులో వాటా విక్రయం కూడా బ్యాంకుకు కలిసొచ్చింది.

### మార్కెట్ విలువల్లో

# జియో 170 బిలియన్ డాలర్లు!

## ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల అంచనాలు

**ముంబయి, నవంబరు 8:** మార్కెట్లలో లిస్టింగ్ అవుతున్న జియో ప్లాట్‌ఫామ్స్ మార్కెట్ విలువలు 170 బిలియన్ డాలర్లుగా ఇన్వస్ట్‌మెంట్ బ్యాంకర్లు విలువలు కట్టడంతో సంస్థ విలువలు మరింతపెరిగాయి. భారత్‌లో ముందెన్నడూ లేనివిధంగా ఐపిఒ ఆఫరింగ్స్ తెస్తోందని కూడా ఇన్వెస్టర్లు చెపుతున్నారు. భారతి ఎయిర్‌టెల్ 143 బిలియన్ డాలర్ల విలువలు కడితే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు 185 బిలియన్ డాలర్లుగా అంచనావేసారు. ఈ మూడు టాప్ కంపెనీలు మార్కెట్ విలువలపరంగా భారత్‌లో దిగ్గజకంపెనీలుగానే కొనసాగుతున్నాయి. అదే జియో మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు 225 బిలియన్ డాలర్లు అంటే 20 లక్షల కోట్ల రూపాయలుగా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు చెపుతున్నారు. 2026 మొదటి అర్ధభాగంలో జియో ఐపిఒకు వస్తుందని చెప్పినట్లుగానే సంస్థ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు, లీడ్‌మేనేజర్లను సిద్ధంచేసుకుంది. జియో మొట్టమొదటి ఐపిఒయే ప్రపంచ వాణిజ్యంలో రికార్డుస్థాయిలో ఉంటుందన్న అంచనాలున్నాయి. 2006లో రిలయన్స్ పెట్రోలియం



ఇదేవిధంగా ఐపిఒ జారీచేసిందని ఇన్వెస్టర్లు అంటున్నారు. జియో ఇప్పటివరకూ వ్యూహాత్మక పెట్టుబడులద్వారా 10 బిలియన్ డాలర్లు ఐదేళ్ల క్రితమే సాధించింది. మెటా, ఆల్ఫాబెట్ వంటి దిగ్గజకంపెనీలు టెక్నాలజీసాయం అందిస్తున్నాయి. పెట్టుబడులు పెట్టాయి. తొలిదశలో సుమారు 6 బిలియన్ డాలర్లకుపైగా ఐపిఒ ఉంటుందని అంచాలున్నాయి. జియోలో 2.5 శాతం ఈక్విటీ తోనే సుమారు 150 బిలియన్ డాలర్లవరకూ పెట్టుబడులు ఆకర్షింఇంచవచ్చన్న అంచనాతో ఉంది. ఎగువసర్క్యూట్ విలువలకు వెళితే 4.3 బిలియన్ డాలర్లవరకూ ఉంటుందని అంచనా. సెప్టెంబరునాటికి జియో 50.6 కోట్లమంది కస్టమర్లు ఉన్నారు. సగటు చందారూపంలో జియోకు 211.4 రూపాయలుగా వస్తోంది.



### రూ.13,740.43 కోట్ల

# ఎఫ్‌పిఐలు విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, నవంబరు 8:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఈ వారంలో అధికశాతం విక్రయాలు జరిపారు. మార్కెట్లనుంచి 13,740.43 కోట్ల విలువైన పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు. ఈనెల 3 నుంచి ఏడో తేదీవరకూ విత్‌డ్రాల పరంపర కొనసాగిందని ఎన్‌ఎస్‌డిఎల్ గణాంకాలు చెపుతున్నాయి. ఎఫ్‌పిఐలు సోమవారం ఒక్కరోజే 6422.49 కోట్లు వెనక్కి తీసుకన్నారు. ఆతర్వాత శుక్రవారం 3754కోట్లు విత్‌డ్రాచేసారు. గురువారం ఒక్కరోజే స్వల్పంగా పెట్టుబడులు అంటే 20.14 కోట్లు వచ్చాయి. మళ్లీ మంగళవారం కూడా 1583.52 కోట్లు ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసుకున్నారు.

అక్టోబరులో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 3902 కోట్లు కొనుగోళ్లుజరిపితే నవంబరులో తమ పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారని జియోజిత్ ఇన్వెస్ట్ ఛీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహకర్త డా.వికె విజయకకుమార్ తెలిపారు. నవంబరులో ఎనిమిదోతేదీవరకూ పరిశీలిస్తే 13,367 కోట్లు విత్‌డ్రాచేసారని, దీన్నిబట్టి మొత్తం విదేశీ ఇన్వెస్టర్లు 2025లో ఇప్పటివరకూ 2,07,568కోట్లు వెనక్కితీసుకున్నట్లు తేలిందని ఆయన వివరించారు. ఇందుకు రూపాయి క్షీణత కూడా ఒకకారణం అని చెప్పవచ్చు. 88.72 రూపాయలుగా చెలామణీలో కొనసాగింది. అదే శుక్రవారం 88.60 రూపాయలుగా కొనసాగింది. దీనివల్లనే ఎఫ్‌పిఐలపై అమ్మకాల ఒత్తిడిపెరిగిందనే చెప్పాలి. ఇక డెట్ విభాగంలో ఎఫ్‌పిఐలు మిశ్రమంగా ఉన్నాయి. డెట్ ఎఫ్‌ఎఆర్ కేటగిరీలో విదేశీ ఇన్వెస్టర్లు బయ్యర్లుగా ఉన్నారు. 1,003.81 కోట్లుగా ఇన్వెస్ట్‌చేసారు. డెట్ విఆర్‌ఆర్ సెగ్మెంట్‌లో 1,416.67 కోట్లు ఇన్వెస్ట్‌చేసారు. ఇక జనరల్ డెట్ లిమిట్‌కేటగిరీలో 1857.59 కోట్లు విత్‌డ్రా అయ్యాయి.

### మూడేళ్లకు గాను

# అమెరికాలో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్



**శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబరు 8:** మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్ తమ కంపెనీ అమెరికాలో 2028 నాటికి 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతుందని ప్రకటించారు. మౌలిక వనరులు, ఉపాధికల్పనలోనే ఈ పెట్టుబడులుంటాయని వెల్లడించారు. ప్రత్యేకించి ఎఐ టెక్నాలజీ ఆధారిత డేటా కేంద్రాలను అమెరికా వ్యాప్తంగా ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి ఎఐ టెక్నాలజీ వృద్ధికోసం 600 బిలియన్ డాలర్లు వెచ్చించనున్నది. అలాగే ఉద్యోగుల నియామకాలు కూడా మరింతపెరగనున్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటు ఇందుకు కీలకమని ప్రకటించిన జుకర్‌బెర్గ్ మౌలికవనరులు కూడాముఖ్యమేనన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల్లో 30 వేల మంది నిపుణులతో కూడి ఉన్నాయని, మరో ఐదేవేల మంది ఆపరేషనల్ విభాగంలో 2010 నుంచి కొనసాగుతున్నట్లు తెలిపింది. అమెరికా కస్టమర్లు, జనరల్ కాంట్రాక్టర్లు, ఉత్పత్తిదారులనుంచిదేశవానయప్తంగా మరో 20 బిలియన్ డాలర్ల బిజినెస్ రాగలదన్న ధీమా వ్యక్తంచేసారు. అలాగే అమెరికా పవర్‌గ్రిడ్స్ ఇంధన ఉత్పత్తిలో తాము 15 గిగావాట్ల కొత్త ఇంధన సామర్థ్యం పెంచుకోగలిగామని చెప్పారు. సిఎస్‌ఆర్ పరంగా స్కూళ్లకు గ్రాంట్లుగా 58 మిలియన్ డాలర్లు ఇచ్చామని మెటా జుకర్‌బెర్గ్ వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 9, నవంబర్ 2025


# ఢిల్లీలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్ సందర్శన



(విశాఖపట్నం ప్రభాతవార్త)
ఢిల్లీలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రాతినిధ్యం వహించిన వీఎంఆర్డఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె.రమేష్ తమ పర్యటనలో భాగంగా శనివారం ఢిల్లీలో పేరొందిన ఇండియా హ్యాబిటెట్ సెంటర్‌ను సందర్శించారు. విశాఖలో జులీళిదీతి నేతృత్వంలో 10వ పేజీలో

# సినర్జీస్ క్యాస్టింగ్ ఉద్యోగుల ఆందోళనకు మాజీ మంత్రి గుడివాడ మద్దతు



# సాంఘిక సంక్షేమ శాఖను దర్శించిన సివిల్ జడ్జ్

విశాఖపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త
జాతీయ న్యాయ సేవల సాధికార సంస్థ స్థాపన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవల సాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ జిల్లా సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు ఎంవిపి కాలనీ నం.1 లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచి, భారత రాజ్యాంగం ఉద్దేశించిన సమన్యాయం, సామాజిక న్యాయం, అందరికీ న్యాయం అందుబాటు వంటి విలువలను వివరించారు. రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాల ప్రకారం ఆర్టికల్ 39ఏ ఆధారంగా 1987లో జాతీయ న్యాయ సేవల సాధికార సంస్థ ఏర్పాటైందని తెలిపారు. విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరి సమాజానికి సేవ చేయాలని, దేశానికి మంచి పేరు 10వ పేజీలో



# కేజీహెచ్‌లో విద్యుత్ అంతరాయం..

# పనుల్లో పొరపాటు వల్లే..

**ఇది కేజీహెచ్ యాజమాన్యం, ప్రభుత్వ వైఫల్యం కాదు.. జఫ్వా స్టేట్మెంట్లుతో రాజకీయం చేస్తే సీట్లు కూడా రావు.. విద్యుత్ అంతరాయం వల్ల ఎలాంటి సమస్యలు కలగలేదు.. సీరియస్ కండిషన్లో వచ్చిన దేవి అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది.. ఆమె మృతికి విద్యుత్ పోవడానికి సంబంధం లేదు.. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త
ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధాయని కింగ్ జార్జ్ ఆసుపత్రిపై దుష్ప్రచారాలు చేస్తే రాజకీయ భవిష్యత్తు ఉండదని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. కేజీహెచ్‌లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి, రోగులు ఇబ్బందులు పడ్డారని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఆయన తీవ్రంగా స్పందించారు. కేజీహెచ్ క్రిటికల్ వార్డు వద్ద వాటర్ పైప్ లైన్ ముందుకు జరిపే పనులు కోసం గోతులు తీస్తుండగా జెసిబి బకెట్ తగిలి కిందనున్న విద్యుత్ కేబుల్ లైన్లు తెగిపోయాయని తెలిపారు. దీనివలన మధ్యాహ్నం రెండు నుంచి విద్యుత్ సరఫరా కొన్ని యూనిట్లకు నిలిచిపోయిందని వివరించారు. కేజీహెచ్ యాజమాన్యం వెంటనే స్పందించి వాటర్ పనులు చేస్తున్న ఏపీఎంఎస్ఐ డిసి నిర్వాహకులకు తెలియజేశారు. అలాగే విద్యుత్ శాఖ ఎస్ఈ, డిఈ ఏఈలకు సమాచారమిచ్చి రిపేర్లు చేయమని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించే విద్యుత్ కేబుల్ లైన్లు రిపేరు చేసే పనులను చేపట్టారు. ఈలోగా కేజీహెచ్‌లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఉండేందుకు సిబ్బంది అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ వార్డులకు ఐదు జనరేటర్ల ద్వారా విద్యుత్ సరఫరాని అందించారు. రాత్రి రెండు గంటల సమయంలో విద్యుత్ కేబుల్ రిపేర్లు పూర్తి చేసి విద్యుత్ పునరుద్ధరణ చేశారు. దీనివలన కేజీహెచ్‌లో చికిత్స తీసుకుంటున్న రోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేవి అనే మహిళ సీరియస్ కండిషన్లో ఆసుపత్రిలో చేరిందని తెలిపారు. ఆమె అనారోగ్యంతో మృతి చెందిందేతప్ప, 10వ పేజీలో



# ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం

**కేజీహెచ్‌లో 12గంటలు విద్యుత్ లేక నానా ఇబ్బందులు .. ఇబ్బందులు ఎదుర్కొన్న రోగులు వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు**



(ప్రభాతవార్త..విశాఖపట్నం)
వైఎస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలకు సంబంధించి విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారంవైఎస్సార్సీపీ ఖీప్రజా ఉద్యమంఖీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ఆరోగ్యం పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ దొంగ దెబ్బ కొట్టే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేసే విధంగా ప్రజాభిప్రాయం లేకుండా ఒక కుట్రపూరిత నిర్ణయం ఈ కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గత 40 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా శాంతియుత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మహా ఉధృతంగా జరుగుతుందన్నారు. నాడు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యా, వైద్య రంగంలో రాష్ట్రంలో జరిగిన కార్యక్రమాలు, సంస్కరణలు, ఒక సువర్ణ అధ్యాయనమన్నారు. విద్యా, వైద్య రంగంలో పేదవారు ఆరోగ్యానికి సంపూర్ణ భద్రత కల్పిస్తూ ఆరోజు జగన్ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.అటువంటి కార్యక్రమాలు అన్నింటిని నిర్వీర్యం చేస్తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా ఆరోగ్యం పట్ల నిరక్ష ్య ధోరణిగా వ్యవహరిస్తూ దొంగ దెబ్బ కొట్టే విధంగా వ్యవహరిస్తుందన్నారు. దీనికి ఉదాహరణగా మొన్న ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని అయిన కేజీహెచ్‌లో సుమారు 12 గంటలకు 10వ పేజీలో

# రూ.4.59 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

(ప్రభాతవార్త.. విశాఖపట్నం)
సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. శనివారం శివాజీపాలెం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 4 గురు లబ్ధిదారులకు రూ. 4.59 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు.. సంక్షేమానికి పెద్దపేట వేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు . 31వ వార్డులో...31వ వార్డు చెందిన సింగంపల్లి పద్మకి రూ.1,07,233లు చెక్కును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్యవైశ్య డైరెక్టర్ రూప, టిడిపి సీనియర్ నాయకురాలు గాయత్రి, సీనియర్ నాయకులు రాజేష్, చందు, కూటమి వార్డు ఇంచార్జ్ డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్, నాని పాల్గొన్నారు. 39వ వార్డులో.. 39వ వార్డు కు చెందిన చెందిన పర్వీన్ సుల్తానా రూ.67, 983లు, బుడ్డేడ వెంకట రావుకి రూ.1,34,018 ల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, ఎస్ కే ఎమ్ ఎల్ మాజీ చైర్మన్ సింహాచలం, కూటమి సీనియర్ నాయకులు దానేష్, శ్రీను, రాజు, కోటమ్మ, సింగ్, హీరా, హరి, సింగ్, ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నగర పరిధిలో ఉన్న బండి హరీష్‌కి రూ.1,50,160 చెక్కును ఎమ్మెల్యే వంశీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 33వ వార్డు కార్పొరేటర్ వసంత లక్ష్మి, జీకే దంపతులు, మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, జనసేన సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చీకటి రమేష్, సీనియర్ నాయకులు తేజ, శ్రీధర్, సురేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త
నగరంలో చేపడుతున్న రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కాన్వెంట్ జంక్షన్ నుంచి ఐ.ఎన్.ఎస్. డేగ, పోర్టు డాక్ ఏరియా వరకు చేపడుతున్న రోడ్డు పనులను జీవీఎంసీ, ఎన్.హెచ్.విభాగాల అధికారులతో కలిసి శనివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పార్టెనర్షిప్ సమ్మిట్ నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని, వేగంగా వేయాలనే కారణంతో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. అన్ని ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేయాలని చెప్పారు. సంబంధిత విభాగాల అధికారులు పనులను నిత్యం పర్యవేక్షించాలని, నిర్ణీత సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు జీవీఎంసీ సీఈ సత్యనారాయణ రాజు, ఎస్.ఈ., జాతీయ రహదారుల విభాగం అధికారులు ఉన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన కెనరా బ్యాంక్ అధికారుల సంఘం జాతీయ మహా సభలు




ప్రభాతవార్త ..విశాఖపట్నం
కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ 20వ త్రైవార్షిక జాతీయ మహాసభలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 50 వేల మంది సభ్యత్వం కలిగిన ఈ సంఘానికి తెలుగువారైన కె రవికుమార్ జనరల్ సెక్రెటరీగా నాయకత్వం వహిస్తున్నారు. నగరంలో వున్న రాడిసన్ బ్లూ హోటల్‌లో జరుగుతున్న ఈ సమావేశం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో కె.సత్యనారాయణ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కె.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంక్ తమ ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ.. దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తుందన్నారు. కెనరా బ్యాంక్ అభివృద్ధిలో కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. తెలుగు యువకుడైన కే రవికుమార్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ అధికారులందరూ ఏకతాటిపై నడిచి అందిస్తున్న బ్యాంకింగ్ సేవలు దేశ ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కె. సత్యనారాయణ రాజు జీవితంలో ఇంతింతై వటుడింతై ఎదిగిన క్రమాన్ని పొందుపరిచిన పుస్తకాన్ని తన మాతృమూర్తి రామ సీత చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. జనరల్ సెక్రటరీ కె.రవికుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న మా బ్యాంక్ అధికారుల ఐక్యమత్యమే మా బలమని ఆ బలమే మమ్మల్ని దేశంలో 10వ పేజీలో



## 86వ వార్డులో జోరుగా 'కోటి సంతకాల' సేకరణ



గాజువాక,నవంబర్ 8,(ప్రభాతవార్త)

గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వార్డు వైకాపా అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వకీల్ తెలియాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, నిర్మల, కృష్ణవేణి, ధనలక్ష్మి, వరలక్ష్మి, సరోజిని, మేరీ, ముంతాజ్ బేగం, నాగమణి, రమణమ్మ, సింహాచలం, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గేదే లే... అదే దూకుడు..!

**అంతర్జాతీయ స్థాయి సైబర్ నేరాలకు పాల్పడే నిందితులపై విశాఖ సైబర్ క్రైమ్ పోలీసుల ఉక్కు పాదం..**
**డిజిటల్ అరెస్ట్, సైబర్ క్రైమ్ నేరాల ముఠాలకు సోషల్ మీడియా ఖాతాలు అందించిన 5 గురు అరెస్టు**



(విశాఖ క్రైమ్ (ప్రభాతవార్త)

అంతర్జాతీయ స్థాయి సైబర్ నేరాలకు పాల్పడే నిందితులపై విశాఖ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కు పాదం మోపారు.. దూకుడు పెంచి ఆత్యాధునిక టెక్నాలజీతో నేరస్తులను కనిపెట్టి జైలుకు పంపు తున్నారు... తగ్గేదే లేదు అంటూ.. విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు యమ స్పీడుగా నేరస్తుల భరతం పడుతున్నారు.. తాజాగా డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలకు పాల్పడే ముఠాలకు సోషల్ మీడియా ఖాతాలను అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో నేరాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు.. కేసు వివరాలు ఇలా ఉన్నాయి విశాఖపట్నం సిటీ గాజువాక ప్రాంతానికి చెందిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగం చేస్తున్న యొద్ద లక్ష్మణ (59)కి తేదీ ఏదాది ఆగస్టు 17న మొబైల్ నంబర్ 8981810893 నుండి ఫోన్ కాల్ వచ్చి కాల్ చేసిన వ్యక్తి తనను బెంగళూరు పోలీస్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు."మీ పేరుతో ఒక నకిలీ సిమ్ కార్డ్ తీసుకొని దుర్వినియోగం చేస్తున్నారు, దానిపై కేసు నమోదు అయిందని భయపెట్టాడు.తర్వాత రోజు 18వ తేదీన అదే నంబర్ నుండి మళ్లీ కాల్ వచ్చి, ఈసారి"మీపై అంతర్జాతీయ కేసు నమోదైంది, సుప్రీం కోర్టు వారెంట్ జారీ చేసింది" అంటూ సీబీఐ అధికారిగా నటిస్తూ మరో వ్యక్తికి కాల్ ట్రాన్స్ఫర్ చేశారు. ఆ వ్యక్తులు బాధితుడికి భయం కలిగించి, 'మీ పై కేసు తీసేయాలి అంటే రూ.15 లక్షలు చెల్లిస్తే మీ పేరు క్లియర్ అవుతుందని చెప్పగా బాధితుడు భయంతో 19న పిఎఫ్ లోన్ తీసుకొని, 20వ తేదీన రూ.10 లక్షలను ఖాతా నెంబర్.. 0107269 000002028 ఆర్టిజిఎస్ ద్వారా పంపించారు. తరువాత వారు మిగతా మొత్తాన్ని కూడా డిమాండ్ చేయడంతో, అతను సంబంధికుల నుండి రూ.4 లక్షలు అప్పుగా తీసుకొని అదే విధంగా ట్రాన్స్ఫర్ చేశారు. మొత్తం రూ.14 లక్షలు పంపిన తర్వాత కూడా డబ్బు డిమాండ్ చేయగా తనను మోసం చేశారని తెలిసి సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను ఫిర్యాదు చేశాడు.దీంతో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు డిజిటల్ అరెస్ట్ స్కామ్ కేసు గా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా విస్తుపోయేనిజాలు బయటపడ్డాయి.

దర్యాప్తు ఇలా.. పల్లెటూర్లో ఉన్న చదువులేని ఇటువంటి టార్గెట్ చేసుకొని అధిక సంపాదన పై దురుద్దేశం కలగడం చేసే నకిలీ సిమ్ కార్డ్స్ తయారు చేసేవారి ఉద్దేశంతో, మొబైల్ సెల్ పాయింట్ పి ఓ ఎస్(పాయింట్ ఆఫ్ సేల్) వద్ద కి వచ్చిన కస్టమర్లకు తెలియకుండా కస్టమర్లు దగ్గర ఐరిస్ తంభ (వేలిముద్ర) సరిగా పడలేదని చెప్పి రెండోసారి వాళ్ల దగ్గర నుంచి ఐఆర్ఐస్ అండ్ వేలిముద్ర లు తీసుకొని కస్టమర్ పేరు మీద ఇంకో నెంబర్ని యాక్టివేట్ చేసేవాడు. ఇలా అతను సుమారుగా వీరు 300 నుండి 350 సిమ్ లు సిమ్ముల వరకు యాక్టివేట్ చేసి ఈ సిమ్ లను సైబర్ నేరాలకి పాల్పడే వారికి అందించే వారు నకిలీ సిమ్ లు ద్వారా అధిక సంఖ్యలో జీమెయిల్ అకౌంట్ లు తద్వారా వేల సంఖ్యలో నకిలీ సోషల్ మీడియా అకౌంట్లు ఓపెన్ చేసేవారు ఇలా ఓపెన్ చేసిన కొన్ని సోషల్ మీడియా అకౌంట్లో ఫ్యాషన్ కంబోడియన్ దేశంలో ఉన్న సైబర్ నేరస్తులకు అందజేసేవారికి సాయం చేసేవారు వచ్చే కమిషన్ల అధిక మొత్తం లో సంపాదించేవారు. ఈ విధంగా ఫేక్ ఆక్టివేట్ సిమ్ కస్టమర్ తెలియకుండా వేరొక సిమ్ ను యాక్టివేట్ చేసి నేరస్తులకి అందించేవారిని పోలీసులు దర్యాప్తులో తేలింది.. నేరస్తులు వీరే ఈ కేసులో సైబర్ క్రైమ్ పోలీసులు లోతైన దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు.. పులి నాగ తారకేశ్వరరావు కృష్ణాజిల్లా బ్రహ్మపురం పెదనకి చెందిన ఇతను డిగ్రీ చదువు మధ్యలో ఆపివేసి శ్యామల మొబైల్స్ పేరుతో షాపు ప్రారంభించి ఎయిర్టెల్ సిమ్ డిస్ట్రిబ్యూటర్ పనిచేస్తున్నాడు తన కింద ఇద్దరు ఎంప్లాయిస్ తో ఇతను సొంతంగా మొబైల్ షాప్ రన్ చేసి కస్టమర్స్ కి తెలియకుండా వారి యొక్క వేలి ముద్రలు ఐరిస్ వెరిఫికేషన్ వంటి వాటితో మొదటగా ఒక సిమ్ తీసుకొని ఆక్టివేట్ అవ్వలేదు, టెక్నికల్ ఎర్రర్ అని చెప్పి రెండవ సారి వాళ్లతో వేలిముద్రలు తీసుకొని వేరొక సిమ్ కార్డ్ని ఆక్టివేట్ చేసి రెండో సిం కార్డుని తన వద్ద ఉంచుకొని ఒక సిమ్ కార్డ్ని మాత్రమే కస్టమర్కు ఇచ్చేవాడు. పెద్ద మాట కురుక్షత్ర కృష్ణ జిల్లా బ్రహ్మపురంకి చెందిన ఇతను డిగ్రీ మధ్యలోనే చదువు ఆపేసి లక్ష్మీ మొబైల్ షాప్ పేరుమీద గా షాప్ పెట్టుకొని నడుపుతూ ఇతని ప్రధానంగా పల్లెటూరులో ఉన్న చదువు లేని వారినే టార్గెట్ చేసుకొని వారి వెలి ముద్రలు మరియు ఐరిస్ ఫేక్ సిమ్స్ ని ఆక్టివేట్ చేసి సిమ్ ని నేరస్తులకి అందించేవాడు. మరియు షాప్ వద్దకు రిచార్జ్ కోసం వచ్చిన కస్టమర్ ఫోక్ కూడా నేరాలకి ఉపయోగించేవాడు.

బళ్ళా నాగరాజు కృష్ణా జిల్లా, బ్రహ్మపురం పెదనకి చెందిన ఇతను ఇంటర్మీడియట్ వరకు చదివి పులి నాగేశ్వరరావు వద్ద సిమ్ యాక్టివేషన్ చేసే కస్టమర్ రిలేషన్ ఆఫీసర్(సిఆర్ఓ)గా చేరిన తర్వాత ఇతను కూడా పల్లెటూరు నుంచి వచ్చిన అమాయకుల దగ్గర నుంచి రెండు సార్లు ఆధార్ ద్వారా ఫింగర్ ప్రింట్తో ఫేక్ సిమ్స్ ఆక్టివేట్ చేసి బ్లాక్ మార్కెట్లో అమ్మేవాడు ఇదంతా నేరమని తెలిసినా కూడా ఇలాంటి పనులు చేస్తున్నారు గుర్తించారు.. ఎర్ర నాగ వెంకట సాయి పవన్ చందు కృష్ణ జిల్లా, పెదన మండల కొత్తపేటకి చెందిన ఇతను డిగ్రీ వరకు చదివి పులి తారకేశ్వర రావు వద్ద సిమ్ యాక్టివేషన్ చేసే కస్టమర్ రిలేషన్ ఆఫీసర్(సిఆర్ఓ) గా చేరిన తర్వాత ఇతను కూడా పల్లెటూరు నుంచి వచ్చిన అమాయకుల దగ్గర నుంచి రెండు సార్లు ఆధార్ ద్వారా ఫింగర్ ప్రింట్తో ఫేక్ సిమ్స్ ఆక్టివేట్ చేసి బ్లాక్ మార్కెట్లో అమ్మేవాడు ఇదంతా నేరమని తెలిసినా కూడా అధిక సంపాదన కోసం ఇలాంటి పనులు చేసేవాడు. షేక్ అబ్దుల్ కరీం కృష్ణా జిల్లా, పెదన మండలం, కొత్తపేట కి చెందిన ఇతను డిగ్రీ వరకు చదివి పులి తారకేశ్వర రావు కి సంబంధించిన మొబైల్ షాప్ కి రిచార్జ్ కోసం వచ్చిన ఫోన్ లో ఫేక్ సిమ్ కార్డ్స్ వేసి ఆక్టివేట్ చేసి వాటిని సైబర్ క్రైమ్ నేరస్తులు, అస్సాంగిక కార్యకలాపాలు చేస్తున్న వ్యక్తులకి అధిక ధరకి అందించేవాడు. నేరం ఇలా చేశారు నెట్వర్క్ ఆపరేటర్లు డిస్ట్రిబ్యూటర్లకు సిమ్ యాక్టివేషన్ కోసం అవసరం ఉన్న ప్లే స్టోర్లో అందుబాటులో ఉన్న ఎయిర్టెల్ మిత్ర యాప్ ను ఉపయోగించే సౌకర్యం కోసం, డిస్ట్రిబ్యూటర్లకు ప్రత్యేకమైన (ఎయిర్టెల్ మిత్ర) మొబైల్ నంబర్ను కేటాయిస్తారు.డిస్ట్రిబ్యూటర్, ఎయిర్టెల్ మిత్ర యాప్లో ప్రమోటర్ మొబైల్ నంబర్ను జోడిస్తారు.ప్రమోటర్లు ప్లే స్టోర్లో అందుబాటులో ఉన్న స్మార్ట్ కనెక్ట్ యాప్ కి యాక్సెస్ పొందుతారు.డిస్ట్రిబ్యూటర్ ప్రతి నెల కనీసం 250 కొత్త సిమ్లను యాక్టివేట్ చేయాలి, అందులో 50 60 సిమ్లు మొబైల్ నంబర్ పోర్టబిలిటీ (ఎంఎన్పి) కోసం ఉండాలి !! ఇవన్నీ నిర్ణయించిన గేట్ ప్రమాణాల ప్రకారం ఉండాలి.ఒక సిమ్ ను యాక్టివేట్ చేయడానికి, ప్రమోటర్లు కస్టమర్ యొక్క ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ ను సేకరించాలి, ఐరిస్ స్కాన్ చేయాలి, కస్టమర్ ఫోటో మరియు ప్రమోటర్తో సెల్ఫీ తీయాలి, అలాగే బయోమెట్రిక్ డేటా (అంగుళి ముద్ర)ను నమోదు చేయాలి.ఇటీవల, ఫ్రీలాంచర్లు, ఇతర నెట్వర్క్ డిస్ట్రిబ్యూటర్లు నెలవారీ లక్ష్యాలను చేరుకోవడం , అధిక ఇన్సెంటివ్లు పొందడం కోసం ప్రధాన డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించవచ్చు. వారు వివిధ నెట్వర్క్లలో ప్రమోటర్లు లేదా సబ్-ఏజెంట్లుగా రిజిస్టర్ అయి, ఒకే ఐడీ ప్రూఫ్ లు మరియు ఐరిస్ స్కాన్లను ఉపయోగించి, ఒకేసారి అనేక సిమ్లను యాక్టివేట్ చేస్తారు, ఇది చాలా సందర్భాల్లో కస్టమర్కు తెలియకుండానే జరుగుతుంది.అప్పటికప్పుడు, స్టోర్లో, ప్రమోటర్లు సిమ్ అప్గ్రేడ్ (ఉదా: 4జీ నుంచి 5జీ) కోసం లేదా సిమ్ పోయిందని తెలిపే కస్టమర్ నుండి ఐడి ప్రూఫ్ లు, ఐరిస్ స్కాన్లను సేకరిస్తారు. కొన్ని సందర్భాల్లో, కస్టమర్కి తెలియకుండానే సిమ్లను యాక్టివేట్ చేయబడుతున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.కొన్ని డిస్ట్రిబ్యూటర్లు ఎం ఎన్ పి లక్ష్యాలు చేరుకోవాలనే ఉద్దేశంతో అదనపు సిమ్ లు తయారుచేసి వాటిని వాణిజ్య ప్రయోజనాలకు అమ్మే సందర్భాలు ఉన్నాయి. ఇవి తరచుగా బాహ్యులకు రూ.30-40 ధరకు బ్లాక్ లో విక్రయిస్తారు, వీటిని నకిలీ ఇమెయిల్ ఖాతాలు తయారు చేసుకోవడం, జాలీగా దుర్వినియోగాలు చేయడం వంటి నేరకార్యాలకు ఉపయోగిస్తారు.ఒకే సిమ్ కు సుమారు 3-4 నకిలీ ఇమెయిల్ ఐడీలు సృష్టించి, అవన్నీ ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, స్నాప్చాట్, యూట్యూబ్, వాట్సాప్, ఫ్లిప్కార్ట్ వంటి వివిధ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్‌లకు లింక్ చేస్తారు.ఈ నకిలీ అకౌంట్లను తప్పుడు రివ్యూలు పోస్ట్ చేయడం, ఫ్యాబరికేషన్ గణాంకాలను మోసపూరితంగా మార్చడం, అలాగే డిజిటల్ ఫ్రాడ్, టాస్క్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ స్కామ్లు, ఓటిపి ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ మోసాలు వంటి సైబర్ నేరాలకు వినియోగిస్తారని పోలీసులు తమ విచారణలో తెలుసుకున్నారు..ఈ కేసు లో ప్రధాన ముద్దాయి అంతర్జాతీయ సైబర్ నేరస్తులు తో పనిచేస్తున్నారు వలన ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు..ఎవరైనా సైబర్ నేరాలు చేసిన లేదా వారికి సహకరించిన, ఎటువంటి అసంగిక కార్యకలాపాలలో పాల్గొన్న వారి పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు...సైబర్ క్రైమ్ ఫిర్యాదు కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా క్రైమ్ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799, వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కెనరా బ్యాంక్ అధికారుల..

9వ పేజీ తరువాయి

రెండో అతిపెద్ద ట్రేడ్ యూనియన్‌గా నిలిపిందన్నారు. బ్యాంక్ అధికారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ఐకమత్యమే మార్గంగా, దేశ ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రధాని మోడీ నిర్దేశించిన ఐదు ట్రిలియన్ ఎకానమీ సాధించడానికి కెనరా బ్యాంకు పొందుపరిచిన మార్గదర్శకాలను అవలంబిచడానికి కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ డిమాండ్లను నెరవేరుస్తూ కెనరా బ్యాంక్ అధికారుల సంక్షేమం, ఉన్నతి, అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఎండి సత్యనారాయణ రాజు కి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ హర్దీప్ సింగ్ అహ్లూవాలియా, విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ శ్రీమతి విజయలక్ష్మి, కమిటీ ఛైర్మన్ రమాప్రసాద్, దేశవ్యాప్తంగా ఉన్న అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సినర్జీస్ క్యాస్టింగ్ ఉద్యోగులకు..

(విశాఖపట్నం.. ప్రభాతవార్త)

గాజువాక నియోజకవర్గం దువ్వాడలో వున్న సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డేటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మద్దతు తెలిపారు. ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకున్న మాజీ మంత్రి గుడివాడ తదితర నాయకులు.. అక్కడున్న ఉద్యోగులతో వారి సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ ఉద్యోగులు చేస్తున్న నిరసనకు వైఎస్సార్సీపీ పూర్తి మద్దతుగా ఉద్యోగుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు, భూపతిరాజు శ్రీనివాసరాజు, శ్రీనివాస్ పట్నాయక్, డాక్టర్ ప్రకాష్, నిర్మల, హరీష్ వర్మ, వెంకట్రావు, జీవీ రమణ రెడ్డి, సినర్జీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి దాసు, జగన్, దేవర సత్తిబాబు, డిఆర్ఎం రెడ్డి, శంకర్, రమణ, యుపీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి ..

9వ పేజీ తరువాయి

పైగా కరెంటు లేకుండా రోగులు, రోగులు బంధువులు ఇబ్బంది పడుతున్న కనీసం పట్టించుకునే నాథుడే లేడని అన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, నియోజకవర్గ పరిశీలకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రాష్ట్ర నాయకులు, జిల్లా కమిటీ, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ, అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నిర్మాణాత్మకంగా పెట్టుబడుల సదస్సు

**ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నేడు, రేపు గ్రోత్ ఓరియంటేషన్ 34 దేశాల కంపెనీల ప్రతినిధులు హాజరుసదస్సు విజయవంతానికి అధికారుల పకడ్బందీ పకడ్బందీ ఏర్పాట్లు**

(ప్రభాతవార్త విశాఖపట్నం)

పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులకు ఒక మార్గాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో ఈనెల 9, 10 తేదీల్లో విశాఖపట్నం వేదికగా రెండు రోజుల సదస్సును నిర్వహిస్తున్నారు. ఈఎంఎస్ఎంఈ ఎక్స్పోర్ట్ డెవల్ప మెంట్ కన్వెన్షన్2025 పేరుతో రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ (ఆర్బీఎస్ఎం)ను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ పథకంగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో ఈ సదస్సును విశాఖపట్నంలోనిఒక ప్రైవేట్ హోటల్లో ఏర్పాట్లు చేశారు. ఈ సదస్సును పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుం టున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో పలు దేశాల ప్రతినిధులు హాజరవు తున్నారు. భారీ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఐఐ భాగస్వామ్య పెట్టు బడుల సదస్సుకు ముందు నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సదస్సులో శ్రీలంక, జింబాబ్వే, ఉగాండా, కోస్టారికా, రష్యా, టాంజానియా, నేపాల్, ఈజిప్ట్, జపాన్, ఘనా, న్యూజిల్యాండ్, హంగేరి, కెన్యా, టోగో.. ఇలా 34 దేశాల నుంచి వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారు. వివిధ రంగాల్లోని ఉత్పత్తులను రాష్ట్ర నలుమూలల నుండి రప్పించి సదస్సులో ప్రదర్శించనున్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తులకు ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ అవకాశాలను కల్పిం చడంతోపాటు ఏపీని ఎగుమతుల కేంద్రంగా నిలపడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఎంఎస్ఎంఈలు ఈ సదస్సులో పాల్గొని పలువురు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు. ఈ సదస్సులో కొనుగోలు దారులు, అమ్మకందారుల మధ్య పరస్పర చర్చలు, క్యూరేటెడ్ బీ2బీ సమావేశాలు, ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలను సులభతరం చేయడానికి ఆయా రంగాల వారీగా కేంద్రీకృత నెట్వర్కింగ్ సెషన్లు ఉంటాయని ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

## ఘనంగా సెయింట్ కనకదాస జయంతి ఉత్సవాలు

**కవి, తత్వవేత్త కనకదాస సేవలను స్మరించుకోవాలి- జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు**

అనకాపల్లి, నవంబర్ 8, ప్రభావార్త



ప్రముఖ భక్తకవి, తత్వవేత్త సెయింట్ కనకదాస జయంతి వేడుకలను శనివారం ఉదయం అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై, సెయింట్ కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, కనకదాస సమాజంలో సమానత్వం, సేవా భావం, భక్తి మార్గాన్ని ప్రజలకు చూపిన మహానుభావుడని తెలిపారు. కనకదాసు గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయన ఆలోచనలు ఈనాటి తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన తన రచనల ద్వారా కుల వ్యవస్థ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజలలో సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన కేవలం కవి మాత్రమే కాదు, యోధుడు, సంగీతకారుడు, తత్వవేత్త అని తెలిపారు. బి.సి. సంక్షేమ అధికారిణి శ్రీదేవి, బిసి సంఘ నాయకులు, హాస్టల్ సంక్షేమాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కింగ్ జార్జ్ ఆసుపత్రిలో అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం

( ప్రభాతవార్త విశాఖపట్నం)




కింగ్ జార్జి ఆసుపత్రిలో అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నంలో రేడియాలజిస్టులు, రేడియోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొని ఎక్స్రే ఆవిష్కర్త డాక్టర్ రాంట్జెన్‌కి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేడియాలజిస్టుల సంఘ అధ్యక్షులు డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రజల్లో రేడియాలజీ సేవల పట్ల అవగాహన తీసుకురావాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కేజీహెచ్ పర్యవేక్షణాధికారి డాక్టర్ వాణి సందేశాన్నిస్తూ ప్రజల నుండి రేడియాలజీ సేవల కోసం ఎంతో ఒత్తిడితో కూడిన డిమాండ్ ఉన్నప్పటికీ కేజీహెచ్‌లో మంచి సేవలు అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేస్తూ ఇంకా మెరుగైన సేవల కోసం ప్రయత్నం చేయాలన్నారు. రేడియాలజీ విభాగాధిపతి డా.బుజ్జి బాబు తొలి పలుకులుగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ 2025 సంవత్సరం థీమ్‌ని అనుసరించి రేడియో గ్రాఫర్స్ అంటే కంటికి కనిపించని జబ్బు ని చూపించేవారుగా అభివర్ణించి అభినందించారు.సమావేశంలో రేడియాలజీ ఫ్యాకల్టీ, రేడియోగ్రాఫర్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఇమేజింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సీనియర్ జిల్లా సివిల్ జడ్జి

విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభావార్త

జాతీయ న్యాయ సేవ సహకార సంస్థ స్థాపన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ సహకార సంస్థ కార్యదర్శి, సీనియర్ జిల్లా సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు ఎంవిపి కాలనీ నం.1లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచి, భారత రాజ్యాంగం ఉద్దేశించిన సమన్యాయం, సామాజిక న్యాయం, అందరికీ న్యాయం అందుబాటు వంటి విలువలను వివరించారు. రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాల ప్రకారం ఆర్టికల్ 39ఏ ఆధారంగా 1987లో జాతీయ న్యాయ సేవ సహకార సంస్థ ఏర్పాటైందని తెలిపారు. విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరి సమాజానికి సేవ చేయాలని, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కే. రామారావు, సహాయ అధికారి ఆర్.శ్యామల, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేంద్ర మణి తదితరులు పాల్గొన్నారు.



# డెత్ గేమ్.. మాస్టర్ ప్లాన్..!

**దొంగ పోలీస్ ఆట పేరిట అత్తను హత్య చేసిన కోడలు**
**కుర్చీలో కట్టేసి పెట్రోల్ పోసి నిప్పంటించిన వైనం ..**
**మంటల్లో కాలిపోతున్నప్పుడు కేకలు వినిపించకుండా**
**పెద్దగా టీవీ సౌండ్.. అగ్ని ప్రమాదంగా నాటకం..**
**అందరినీ నమ్మించే ప్రయత్నం.. పెందుర్తి పోలీసుల**
**రాకతో బయటపడిన హత్య కోణం.. "హౌ టు కిల్ ఓల్డ్ లేడీ" అనే వీడియోలు చూసి అత్తను హతమార్చిన ఖిలేడి**
**కోడల్ని అరెస్ట్ చేసిన పెందుర్తి పోలీసులు**

*సోషల్ మీడియాలో లభ్యమయ్యే వీడియోల ద్వారా నేరాలు ఎలా చేయాలో నేర్చుకొని దొంగతనాలు, దోపిడీలు, కిడ్నాప్ లు చేసేవారి కోసం మనం వినే ఉంటాం.. వాటి అన్నిటికి మించి వీడియోలు చూసి హత్యలు కూడా అవలీలుగా చేసేవాళ్లు సమాజంలో పెరిగిపోతున్నారంటే అతిశయోక్తి కాదు ... విశాఖలో ఓ కోడలు డెత్ గేమ్ ప్రణాళిక రూపొందించింది.. దొంగ పోలీస్ ఆట పేరిట అత్తను తగలబెట్టేసింది.. ఆపై అగ్ని ప్రమాదంగా అందరినీ నమ్మించింది.. కానీ విశాఖ పెందుర్తి పోలీసుల వద్ద హంతకురాలి నటన సాగలేదు.. తమదైన సైజులో దర్యాప్తు చేశారు.. అత్తపై విపరీతమైన కోపం కారణంగా తానే హత్య చేసినట్టు కోడలు హంతకురాలు పోలీస్ విచారణలో చెప్పింది .. ఈ వింత హత్య ఘటన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి వేపగుంట ప్రాంతంలో జరిగింది..*





(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలి అనుమానాస్పద మృతి కేసు ఊహించని మలుపు తిరిగింది. ఈ కేసులో హత్య కోణం బయపడింది. కోడలే సినీ ఫక్కీలో పథకం ప్రకారం అత్తను హత్యచేసినట్లు పోలీసులు గుర్తించారు. శనివారం సాయంత్రం పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పెందుర్తి సీఐ సతీష్ కుమార్ వివరాలను తెలియజేశారు.. విశాఖపట్నం పెందుర్తి అప్పన్నపాలెంలో అత్త జయంతి కనకమహాలక్ష్మి, కొడుకు, కొడలు సుబ్రహ్మణ్య శర్మ, లలిత.. మనవడు, మనవరాలితో ఉంటోంది. అయితే కొంతకాలంగా అత్త తనను విసిగి స్తోందని.. చిరాకు పెడుతోందని కోడలు కోపం పెంచుకుంది. అత్త జయంతి కనక మహాలక్ష్మి చంపేం దుకు ప్లాన్ చేసింది.. శుక్రవారం సాయంత్రం దొంగ పోలీస్ ఆట పేరుతో ఆమెను నమ్మించింది. కుర్చీపై కూర్చున్న అత్త కాళ్లు, చేతులు కట్టేసి.. కళ్లకు గంతలు కూడా కట్టేసింది. అనంతరం పెట్రోల్ తీసుకొచ్చి ఆమెపై పోసి.. దేవుడి గదిలో ఉన్న దీపాన్ని తీసుకొచ్చి ఆమెపై విసిరేసింది. వెంటనే మంటలు అంటుకోగా.. ఆమె తలుపులు వేసి బయటకు పరుగులు తీసింది.

అత్త మంటల్లో కాలి పోతోంది.. కాపాడండి అంటూ పెద్దగా ఏడుస్తూ నటించింది.పోలీసులు కూడా అలాగే కేసు నమోదు చేశారు. అయితే ఎందుకో పోలీసులకు కోడలి తీరుపై అనుమానం మొదలైంది. వెంటనే ఆమెను ప్రశ్నించడంతో కోడలు చేసిన నేరాన్ని ఒప్పుకుంది. కొంతకాలంగా అత్త తనను చిరాకు పెడుతోందని.. అందుకే ఇలా చంపేసినట్లు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తానికి అగ్నిప్రమాదం ఘటన కాస్తా హత్యకేసుగా మారింది. కోడలు అత్తను చంపడానికి వేసిన ప్లాన్ గురించి తెలిసి అందరూ అవాక్కవుతున్నారు. మొత్తానికి అత్త హత్యకేసులో కోడలు అరెస్ట్ కావడం స్థానికంగా సంచలనం రేపింది.వేధింపులు తట్టుకోలేక హత్య చేశా: పోలీసుల విచారణలో నిందితురాలు (కోడలు) నిందితురాలు జయంతి లలితా దేవి(30) శనివారం తనంతట తాను పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చి నేరము అంగీకరించింది.తన పెళ్లి అయినప్పటి నుండీ తన అత్త తన భర్తతో తను ఇంటిలో ఏ పని చేయలేదని, ఇల్లు శుభ్రంగా వుంచటం లేదని, తాను ఎక్కడికి వెళ్ళినా ఏదో ఒక సూటిపోటి మాటలు అంటూ తనను బాదించేదనీ వెల్లడించింది.. అయినప్పటికీ తాను ఎవరికీ ఆ విషయము చెప్పలేదని, మనసులో చాలా బాధపడి ఏడ్చేదానినట్టు చెప్పింది.

ఈ మధ్య తన అత్త వేదిపులు ఎక్కువ అయ్యాయనీ దాంతో తట్టుకోలేక ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పింది.. అత్తపై పెట్రోల్ పోసి ప్రమాదము జరిగినట్లు చంపుదామని నిర్ణయించుకున్నాననీ నిందితురాలు చెప్పింది.. ఆ ప్రకారమే ఈనెల ఆరో తేదీ సాయంత్రం సుమారు 7 గంటల సమయములో తన. బైకులోకి పెట్రోలు కావాలని గోసాల జంక్షన్ వద్దనున్న పెట్రోల్ బంకు వద్ద రూ.100లు ఇచ్చి ప్లాస్టిక్ బిసిలరీ బాటిల్‌లో పెట్రోలు కొనుక్కొని తెచ్చి ఇంటిలో ఉంచినట్టు పోలీసులకు చెప్పింది.. మరుసటి రోజు అనగా 7వ తేదీ ఉదయం తన భర్త సుబ్రహ్మణ్యం, మేనల్లుడు సంగీసపు శరత్, కలిసి పని మీద ఇంటినుండి బయటికి వెళ్ళిన తరువాత, పాప చేత దొంగా పోలీస్ ఆట మీ నాన్నమ్మ తో ఆడుకోమని చెప్పి, వారు ఆడుకొను చుండగా, ఆ ఆటలో బాగము అని చెప్పి, ఆమె కళ్ళకు చున్నీతో గంతలు కట్టించినట్టు నిందితురాలు విచారణలో చెప్పింది.. కుర్చీలో కూర్చోపెట్టి రెండు చేతులు కుర్చీ ఇరువైపులా నైలాన్ త్రాడుతో కట్టించాననీ, అనంతరము తాను ముందురోజు తీసుకొని వచ్చిన పెట్రోలును ఆమె పై పోసి, ప్రక్కనే వెలుగుచున్న దీపం ఒత్తు తీసి ఆమెపైకి వేసినట్టు, వెంటనే మంటలు అంటుకున్నట్టు చెప్పింది. అదే సమయములో పాప ఆమె దగ్గరకు సడన్గా వచ్చిందనీ, పాపకు కూడా గాయాలు అయినట్టు చెప్పింది. అనంతరము తాను కేకలు వేసాననీ, అందరూ వచ్చిన తర్వాత టీవీ వద్ద వైరులు నుండి మంటలు వచ్చి, అవి అంటుకున్నాయని స్థానికులకు అబద్దము చెప్పినట్టు వెల్లడించింది.. చుట్టుప్రక్కల వారు వచ్చి మంటలు ఆర్పటానికి ప్రయత్నం చేసారనీ, అయినా ఆమె అత్త కాలిన గాయాలతో మృతి చెందినట్లు చెప్పింది.. గాయపడిన పాపను తన తల్లి తీసుకొని వెళ్లి వెంకోజిపాలెం దగ్గర నున్న మిడి కవర్ ఆసుపత్రిలో చేర్పించినట్టు పోలీసులకు చెప్పింది. అనంతరం నిందితురాలు పోలీస్ స్టేషన్కు వచ్చి సరెండర్ అయ్యింది.. హతురాలి భర్త సుబ్రహ్మణ్యం దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. దీంతో పెందుర్తి సీఐ సతీష్ కుమార్ నేతృత్వంలోనీ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఆమెను అరెస్ట్ చేసి డిమాండ్‌కు తరలించారు..

## పనుల్లో పొరపాటు వల్ల..

9వ పేజీ తరువాయి

విద్యుత్తు లేనందున మృతి చెందలేదని తెలియజేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపి నాయకులు నోటికి వచ్చినట్లు స్టేట్మెంట్లు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ముందుగా ఏం జరిగిందో తెలుసుకొని మాట్లాడాలని లేదంటే జప్పాలు అయిపోతారని ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇప్పటికే వైసిపిని రాష్ట్ర ప్రజలు గంగలో కలిపేసారని గుర్తు చేశారు ఇలాంటి పనికిమాలిన అసత్య ఆరోపణలు చేస్తూ రోడ్లెక్కితే 11 సీట్లు కూడా రావని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. వాటర్ పనులు వల్ల విద్యుత్తు సరఫరా నిలిచిపోతే ప్రభుత్వ వైఫల్యం అంటూ ప్రభుత్వంపై బురద చల్లుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టు పట్టించిన కేజీహెచ్‌ను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయడం ఓర్వలేకే తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నాలకు దిగుతున్నారన్నారు. వైద్య, విద్యకు కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతినిస్తుందని అందులో ఎలాంటి సందేహము లేదని వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. పనికిమాలిన రాజకీయాలతో అప్రతిష్ట పాలు కావద్దని వైసీపీ నేతలకు హితవు పలికారు.

## ఢిల్లీలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్ సందర్శన

9వ పేజీ తరువాయి

సుమారు 8.8 ఎకరాల స్థలంలో పీపీపీ విధానంలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్ తరహాలో ఈస్ట్ కోస్ట్ హ్యాబిటెట్ సెంటర్‌ను నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు చేశారు. ఇందులో భాగంగా ఢిల్లీలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్‌ను పరిశీలించారు. ఇండియా హ్యాబిటెట్ సెంటర్ జీఎం అమర్నాథ్‌ను కలిసి, ఇండియా హెబిటాట్ సెంటర్ నిర్మాణ శైలి, కన్వెన్షన్ సెంటర్లు, మీటింగ్ హాల్స్, కార్యాలయాలు, పచ్చదనం పెంపు, హోటల్స్, సదస్సులు ఏర్పాటు చేసుకునేందుకు తగిన సదుపాయాలు, వసతి తదితర అంశాలపై సెంటర్ జీఎం అమర్నాథ్‌తో చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో హ్యాబిటెట్ సెంటర్ నిర్మాణ అవశ్యకతను వివరించారు.

## సాంఘిక సంక్షేమ శాఖను దర్శించిన సివిల్ జడ్జ్

9వ పేజీ తరువాయి

తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కే.రామారావు, సహాయ అధికారి ఆర్. శ్యామల, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేంద్ర మణి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం మెట్లకు గజ స్తంభానికి ఇత్తడి సేకరణ



ఆనందపురం, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహరపుత్ర సమేత అయ్యప్ప స్వామి సహిత మల్లేశ్వర స్వామి దేవాలయం పీఠానికి శనివారం స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గుడి 18 మెట్లకు, గజ స్థంభమునకు గ్రామంలో ఇత్తడిని సేకరించారు. పండితులు సూచన మేరకు గొట్టిపల్లి పంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో దేవాలయం 18 మెట్లకు, గజ స్థంభమునకు ఇత్తడిని సేకరిస్తున్నట్లు అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఈ దేవాలయానికి వస్తు రూపంలో, ధన రూపంలో గాని ఎవరైనా విరాళాలు ఇవ్వొచని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

టీకాలపై అపోహలు తొలగాలి ప్రతి ఒక్కరూ టీకాలు కచ్చితంగా వేయించుకోవాలి

## డాక్టర్ సంతోష్ కుమార్ రౌతుచీఫ్ ఇంటెన్సివిస్ట్!!



విశాఖపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త

హెచ్ఓడి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ కిమ్స్ కడల్స్, షీలానగర్, వైజాగ్ వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్సలు చేయించుకుంటారు. కానీ ఆ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే టీకాలు వేయించుకోవడం చాల ముఖ్యం. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి పెద్ద వారికి వరకు ప్రతి ఒక్కరూ టీకాలు వివిధ వయసులో కచ్చితంగా వేయించుకోవాలి. అప్పుడే రోగనిరోధక శక్తి పెరిగి అందరూ ఆరోగ్యంగా ఉంటారు. అయితే ఈ టీకాలపై ప్రజల్లో చాలా అపోహలు ఉన్నాయి. టీకాలు వేయించడం ద్వారా జ్వరాలు రావడం, బలహీనత పడుతారని అపోహలతో టీకాలు దూరంగా ఉంటున్నారు. ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 10వ తేదీన అంతర్జాతీయ టీకాల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా టీకాలు అపోహలు తొలగించడం, వాటి ప్రాముఖ్యతను పట్టణాలను గ్రామీణ ప్రాంతాల వరకు వివిధ కార్యక్రమాల ద్వారా తెలియజేస్తారు. ఈ సవంత్సరం అందరికీ రోగనిరోధకత మానవులకు సాధ్యమే అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. టీకాలు మన ఆరోగ్య వ్యవస్థకు బలమైన కవచం. స్మాల్ ఫాక్స్, పోలియో వంటి వ్యాధులను నిర్మూలించిన టీకాలు, కోట్లాది ప్రాణాలను రక్షి ంచాయి. ఇవి కేవలం శరీరాన్ని మాత్రమే కాక, సమాజాన్ని కూడా కాపాడుతాయి. టీకాలు అందరికీ చేరినప్పుడే సమగ్ర రోగనిరోధకత సాధ్యమవుతుంది. భారతదేశం యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ప్రతి సంవత్సరం లక్షలాది శిశువులకు, గర్భిణీ స్త్రీలకు ఉచిత టీకాలను అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా ఆరోగ్య కార్యక్రమంగా నిలుస్తోంది. ఆరోగ్య సిబ్బంది ఆశా, ఏఎన్ఎమ్, నర్సులు తమ అంకితభావంతో ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం దాకా రక్షణను తీసుకెళ్తున్నారు. అయితే, కొందరికి టీకాలు ఇంకా అందక పోవడం బాధాకరం. భౌగోళిక అడ్డంకులు, పేదరికం, అపోహలు, అంతరాయాలు ఈ యత్నంలో సవాళ్ళ సృష్టిస్తున్నాయి. అందుకే ప్రభుత్వం, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ కలిసిపని చేయాలి.

## మా ఊరి వెంకన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా కర్రి సాయికృష్ణ



విశాఖపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త

మా ఊరి వెంకన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ శ్రీ పిక్చర్స్ నిర్మాణ సారథ్యంలో, మునగపాక వాసులు వెలవల పల్లి కోటేశ్వర శర్మ నిర్మాతగా, డా.కోరుకొండ గోపీకృష్ణ దర్శకత్వంలో రూపొందించిన "మా ఊరి వెంకన్న" చిత్రం ఈ నెల 14వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా మునగపాక లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ, ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సాయికృష్ణ చిత్ర యూనిట్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ చిత్రం ద్వారా గ్రామానికి, దర్శకుడికి, నిర్మాతకు మంచి పేరు రావాలని కోరారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు ఉండాలి. ఆ భావనతోనే ఈ నెల 16వ తేదీ ఉదయం అనకాపల్లిలో మార్నింగ్ షో సొంత నిధులతో 100 మందికి 'మా ఊరి వెంకన్న' సినిమాను చూపించనున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినిమా యూనిట్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## అవంతి డిగ్రీ కళాశాలలో ఘనంగా 2025 ఫ్రెషర్స్ డే వేడుకలు



విశాఖపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త

తగరపువలస క్యాంపస్ అవంతి డిగ్రీ కళాశాల శనివారం అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ ఆధ్వర్యంలో తగరపువలస అవంతి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించి నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అవంతి కళాశాల అనేది మాకు విద్యాలయం మాత్రమే కాదు మా సొంత ఇంట్లో ఉన్నట్లు భావించేలా చేసింది అని విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులు గా ఆంధ్రా యూనివర్సిటీ సి.డి.సి డీన్ డా.టి.వి క్రిష్ణ, భోగాపురం సి.ఐ కే.దుర్గా ప్రసాద్, భీమిలి యస్సై యం.బరత్ కుమార్ రాజ్, బ్రహ్మ కుమారి సేవా పీఠం కుమారి పార్వతులు హాజరయ్యారు. అవంతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయంతో పాటు నవీన ఆటపాటలు అందరిని అలరించాయి. ముఖ్యఅతిథులకు కళాశాల యాజమాన్యం ఘనమైన సాదర స్వాగతం పలకడం దేశానుభక్తివిద్యార్థినులు "వందేమాతరం" గేయం ఆలపించగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అవంతి కళాశాల ఒక విజ్ఞాన కేంద్రం అని ముఖ్య అతిథులు కొనియాడారు.ఆంధ్ర యూనివర్సిటీ సి.డి.సి డీన్ డా.టి.వి క్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడుతూ "వంద కొత్త మొఖాలు లక్ష్యం కలలతో విద్యార్థులు కళాశాల లో అడుగు పెడతారని,ఫ్రెషర్స్ డే అనేది నూతన విద్యార్థులను స్వాగతం పలికే జూనియర్ తమ సీనియర్లు ను తెలుసుకోవడానికి తోడ్పాటితో స్నేహ భావంగా ఉండటానికి గొప్ప సమయంలో కూడిన మంచి అవకాశం లాంటిదని, దీని వలన జూనియర్లు సీనియర్లు మధ్య స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుంది. ప్రాచీన కాలపు అవంతి రాజ్య ప్రస్తావన ఆది ఔరీన విద్య గనుల నిక్షిగా ఉండి విద్యార్థులు భవిష్యత్తు ఉన్నత స్థాయిలో ఉండాలని అవంతి అని పెట్టడం జరిగింది అని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు సిఐ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఎగిరే క్రమంలో మీరు మీ నడవడికను కోల్పోకూడదని, విద్య అభ్యాసనతో పాటు మీరు క్రమశిక్షణ ను ప్రాముఖ్యంగా గా అలవర్చుకోవాలని, ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న మీరు మత్తు పదార్థాలు కు,చెడు వ్యసనాలకు చాలా దూరంగా ఉండాలని, ఎప్పుడైతే మీరు వీటికి దగ్గర అవుతారో అప్పటి నుండే మీ బంగారు భవిష్యత్తు నాశనానికి పునాది పడుతుందని మీ జీవితాలు నాశనం అవుతాయి కనుక మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ర్యాగింగ్ లకు దూరంగా ఉండాలని వీటి వలన మీ పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యి మీ భవిష్యత్తు పాడవుతుంది మీపై నేరచరితుడు అనే ముద్ర పడుతుంది.ఇలాంటి వి సమాజంలో మీ కుటుంబం పై ప్రభావం చూపుతాయి కనుక వీటికి ఎంత దూరంగా ఉంటే విద్యార్థులు లో స్ఫూర్తి నింపారు యస్సై భరత్ కుమార్ రాజు మాట్లాడుతూ అవంతి విద్యా సంస్థ అనేది ఒక విజ్ఞాన కేంద్రం అని,ఈ మీరందరూ ఇక్కడకి ఎందుకు వచ్చారు అనే విషయాన్ని మరిచిపోకూడదని,మంచి స్నేహం మిమ్మల్ని మంచి మార్గంలో నడుపుతుంది కనుక మంచి స్నేహితులతో స్నేహం చేయాలని,మీ భవిష్యత్తుకు ఈ ప్రాయం ఒక నిచ్చెనలాంటిది అని,బైక్ రైస్ లు వలన అత్యంతదారుణం యువత ప్రాణాలు కోల్పోతున్నారు వీటివలన బాదతో పాటు మీ తల్లిదండ్రులు కు తీరని లోటు కనుక మీరు ఏదైనా చేయాలి అనుకున్నప్పుడు బాగా ఆలోచించాలని అంత మాత్రమే కాక సైబర్ నేరాల వైపు మనసు పెట్టకుండా ఉండాలని,తెలిసి తెలియని వయసు లో ప్రేమలు పడి పలు కారణాల వలన జీవితాలు నాశనం చేసుకుంటున్నారు కనుక మీరు ఈ వయసు లో చదువుపై మాత్రమే శ్రద్ధ వహించాలి అని హితవు పలికారు.ప్రెషర్ డే సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థి విద్యార్థినులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రా యూనివర్సిటీ డీన్ డా.టి.వి క్రిష్ణ, ప్రసాద్,భీమిలి యస్సై యం.భరత్ కుమార్ రాజ్,అవంతి కళాశాల డైరెక్టర్ డా.కే.చంద్ర శేఖర్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.రామకృష్ణ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు,పిడి లు,పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన హెచ్ఆర్ఎస్ జాతీయ సదస్సు

ఆరిలోవ, నవంబర్ 8 ప్రభాతవార్త

ఇండియన్ హార్ట్ రిథమ్ సొసైటీ (హెచ్ఆర్ఎస్) వార్షిక జాతీయ సదస్సు విశాఖపట్నంలో విజయవంతంగా నిర్వహించారు. "ఒక రిథమ్ ఒక లక్ష్యం" సహకారంతో ఎలక్ట్రో ఫిజియాలజీ అనే అంశంతో మూడు రోజులు పాటు జరిగిన ఈ సదస్సులో దేశ విదేశాల ప్రముఖ హృదయ నిపుణులు, పరిశోధకులు, వైద్యులు పాల్గొన్నారు. ఈ సదస్సు హృదయ రిథమ్ లోపాలు నిర్వహణలో తాజా పురోహితాలు కేదెటర్ అబ్లేషన్ వంటి నూతన సాంకేతికతలు ఎలక్ట్రో ఫిజియాలజీ రంగాన్ని మారుస్తున్న సాంకేతిక ఆవిష్కరణలు పై చర్చించేందుకు ముఖ్య వేదికగా నిలిచింది. ఈ సదస్సు లో ఏ హెచ్ ఆర్ ఎస్ అధ్యక్షులు డాక్టర్ అజయ్ నాయుడ్ మాట్లాడుతూ.. ఈ సదస్సు నెట్వర్కింగ్ ఆలోచనల మార్పిడి అనిసించుకోవడానికి అద్భుత వేదికగా నిలిచిందని, ఏహెచ్ఆర్ఎస్ లక్ష్యమైన ఎలక్ట్రో ఫిజియాలజీ రంగంలో అభివృద్ధి, మెంటార్ షిప్, చికిత్స ప్రమాణాల మెరుగుదల దశగా ఈ కీలకమైన అడుగుగా నిలిచిందన్నారు. ఈ సదస్సులో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సి నరసింహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అల్లూ శెట్టి సురేష్ తో పాటు 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్యాకల్టీ గా భారతదేశం అమెరికా తైవాన్ యూకే ఆస్ట్రేలియా శ్రీలంక దేశాల నుండి సీనియర్ ఎలక్ట్రో ఫిజియాలజిస్టులు పాల్గొన్నారు.

## గీతం స్మార్ట్ ఐడియాథాన్ !!

విశాఖపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త

2025 పోటీలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి "స్మార్ట్ ఐడియాథాన్!!2025" పేరిట పోటీలను ఈ ఏడాది డిసెంబర్ 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు గీతం విడిసి కోచ్ వికాస్ తెలియజేసారు. "స్మార్ట్ ఐడియాథాన్!!2025" పోటీలకు అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సెంటర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎడ్యుకేషన్ మరియు సెంటర్ ఫర్ ఎమర్జింగ్ మార్కెట్ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. దేశంలోని విద్యార్థులలో స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వెల్లడిరచారు. ఈ స్మార్ట్ ఐడియాథాన్ పోటీలలో పాల్గొనే జట్లు ఆహారం, వ్యవసాయం, హరిత, సాంకేతిక పరిజ్ఞానం, వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్య సంబంధ సాంకేతిక పరిజ్ఞానం, నీటి వనరుల నిర్వహిణ వంటి అంశాల పై నూతన ఆవిష్కరణలను స్టార్టప్‌లుగా మలచడానికి తమ ప్రాజెక్టులతో పోటీలలో పాల్గొన్న వచ్చునని సూచించారు. గీతం విద్యార్థులే కాకుండా దేశంలోని ఏ ప్రాంతంలోని యువత లేదా విద్యార్థి బృందాలు ఐనా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఎంపికైన జట్లును అమెరికాలోని బోస్టన్ లో జరిగే పోటీలలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని అలాగే అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీలో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏడాది పోటీలలో సోషల్ ఇన్నోవేటర్స్, ఉమెన్ ఎంట్రప్రెన్యూర్ విభాగాలను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పోటీలలో పాల్గొనడానికి నవంబర్ 11వ తేదీలోగా తమ ఆలోచనలకు సంబంధిచిన వివరాలను, తమ ఆలోచనలను ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం గీతం విడిసి వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు.

## 60 దాటినా..అథ్లెటిక్స్ పోటీల్లో స్వర్ణం, రజత పతకాలు..

### పోలీస్ కమిషనర్ బాగ్చి ప్రశంసలందుకున్న విశ్రాంత ఏడీసీపీ మహ్మద్ ఖాన్



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

ఆరు పదుల వయస్సు దాటినా విశ్రాంత ఏడీసీపీ మహ్మద్ ఖాన్ క్రీడల్లో పట్టు వదల్లేదు. 'వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ఆఫ్ విశాఖపట్నం (వావ్)' ఇటీవల విశాఖలో నిర్వహించిన 'డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025' పోటీల్లో మహ్మద్ ఖాన్ 100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, జావెలిన్ త్రోలో రజత పతకాలు గెల్చుకుని, డిసెంబర్ 13, 14వ తేదీల్లో గుంటూరులో నిర్వహించను '45వ ఏపీ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 'పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విశాఖ పోలీస్ క మిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి



తో పాటు 'వావ్' చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ కమల్ బైడ్‌ల ప్రశంలందుకున్నారు. క్రమం తప్పకుండా టెన్నిస్ఈ సందర్భంగా మురళీనగర్ వావ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రటరీ జనరల్ డాక్టర్ మంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఆరు పదుల వయసులోనూ అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన ఖాన్ క్రమం తప్పకుండా ఉదయాన్నే రైల్వే గ్రౌండ్స్‌లో టెన్నిస్ ఆడుతూ దేహదారుఢ్యాన్ని కాపాడుకుంటున్నారని కొనియాడారు. క్రమశిక్షణతో నేటి యువతతో పోటీ పడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారంటే క్రీడల పట్ల ఖాన్‌కు ఉన్న నిబద్ధత, అకుంఠిత దీక్ష గొప్పేనన్నారు. వావ్ పీఆర్‌వో వంశీ చింతలపాటి మాట్లాడుతూ వృత్తి, క్రీడలు, విపంచి గాయనీ గాయకుల సంఘం అధ్యక్షుడిగా, మహ్మద్ ఖాన్ ప్రముఖుల మన్ననలందుకున్నార న్నారు. మహ్మద్ ఖాన్‌కు వావ్ అధ్యక్షులు డాక్టర్ మంగా వరప్రసాద్ స్వర్ణ, రజత పతకాలతో పాటుగా ధృవపత్రాల్ని కూడా అందజేసారు. వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ చైర్‌పర్సన్ వంశీ చింతలపాటి మహ్మద్ ఖాన్‌ను శాలువాతో సత్కరించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయన ప్రతిభ చాటాలని ఆకాంక్షి ంచారు. శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ బృందం కూడా ఖాన్‌ను అభినందించింది.

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం..లారీ ఢీకొని యువకుడు మృతి



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట పడటం లేదు.. అతివేగం, మద్యం మత్తు, నిరక్ష్యాల్ల కారణంగానే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.. తాజాగా శుక్రవారం అర్ధరాత్రి మద్దిలపాలెంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. ఈ ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు.. పోలీసుల సమాచారం మేరకు అల్లిపురానికి చెందిన ఎస్.జోగేశ్వరరావు(25) శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు సమయంలో సత్యం జంక్షన్ నుంచి మద్దిలపాలెంవైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నాడు.. ఆ సమయంలో అదే మార్గంలో వెనక నుంచివచ్చిన లారీ అతనిని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో జోగేశ్వరరావు అక్కడికి అక్కడే మృతి చెందాడు.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్ను అదుపులోనికి తీసుకున్నారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం కేజీహెచ్ కు తరలించారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## కూలి పని కోసం వెళ్లి వ్యక్తి అదృశ్యం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

కూలి పని కోసం ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి చేరుకోలేదు.. దీంతో అతని కనిపించడం లేదని బంధువులు పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు పెందుర్తి మండలం బంటా కాలనీకి చెందిన శిష్టి రమణ (37) గత నెల 31వ తేదీ ఉదయం సుమారు 8 గంటలకు కూలి పనికోసం ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతనికోసం అన్నిచోట్ల వెతికిన ప్పటికీ కనిపించకపోవడంతో భార్య శిష్టి దేవి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త ఇంటి నుండి వెళ్లిన సమయంలో పసుపు రంగు టీషర్ట్,నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని ఫిర్యాదులు పేర్కొన్నారు.. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు. అదృశ్యమైశిష్టి రమణ గురించి ఎవరికైనా ఆచూకీ, వివరాలు గాని తెలిసినట్లయితే వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్:96767 97314, ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్‌కుమార్: 94407 96039 నెంబర్లకు సమాచారం తెలియజేయాలని పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి 'భూమి పూజ'


### యువతకు ఉపాధి కల్పనలో ఏపీటిటిఐఓఎ పాత్ర ప్రశంసనీయం : ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక, నవంబర్ 08,ప్రభాతవార్త

విదేశాలలో, స్వదేశాలలో యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడంలో ఏపీ టెక్ని కల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ పాత్ర ప్రశంసనీయమని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు పేర్కొన్నారు. శనివారం ఆటో నగర్‌లో ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని శంకుస్థాపన చేసారు. ముందుగా ఆయనకు అసోసియేషన్ ప్రతినిధులు పూర్ణ కుంభంతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వారి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని,అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు,జనసేన నాయకులు కరణం కనకారావు మాట్లాడుతూ అసోసియే షన్‌కు స్థలం కేటాయించాలని గత నెల వినతిపత్రం అందజేశామని,తమ వినతిని మన్నించి తమ అసోసియేషన్ కు నూతన భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కు ధన్యవాదాలని అన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే లకు ఎన్ని సార్లు వినతి పత్రం అందజేసిన తమకు న్యాయం జరగలేదని,కూటమి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని,తమ అసోసియేషన్ తరుపున ధన్యవాదాలని అన్నారు. గాజువాక టీడీపీ సమన్వయ కర్త,ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ పరదేశి, ప్రధాన కార్యదర్శి చంటి వెంకటరమణ,ఉపాధ్యక్షులు సి హెచ్ అప్పారావు,సంయుక్త కార్యదర్శి రమణ,కోశాధికారి ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి అచ్చిబాబు,ప్రతినిధులు మురళీ కృష్ణ,అంజి, శ్రీహరి,గిరి, రేణుక పాల్గొన్నారు.

## ఆదర్శ వార్డ్‌గా 68వ వార్డ్



గాజువాక,నవంబర్ 8,ప్రభాతవార్త

నియిజకవర్గం లోనే 68వ వార్డ్‌ను ఆదర్శ వార్డ్‌గా తీర్చి దిద్దుతున్నట్లు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి, వార్డ్ అధ్యక్షులు గుడివాడ లతీష్ పేర్కొన్నారు. శనివారం అక్కిరెడ్డిపాలెం వాకర్స్ పాండ్ (నక్కల చెరువు) వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న మోడల్ లైటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ లైటింగ్ ఏర్పాటు వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. స్థానిక ప్రజల సౌలభ్యం, భద్రత, మార్గప్రకాశం మెరుగుపర్చే దిశగా ఈ మోడల్ లైటింగ్ అమలు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా సంబంధిత విభాగాలతో సమన్వయం చేస్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.15 కోట్లతో బీసీ రోడ్డుకు విస్తరణకు శంకుస్థాపన అభివృద్ధి..

### సంక్షేమం..కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక,నవంబర్ 8,ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టే ప్రతి కార్యక్రమం చరిత్రలో నిలిచేలా ఉండాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, గాజువాకఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేసారు. గాజువాక కాకతీయ కూడలి నుంచి పెదగంట్యాడ గాంధీ విగ్రహం కూడలి వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15 కోట్లతో చేపట్టే విస్తరణ పనులకు పెదగంట్యాడ జంక్షన్‌లో శనివారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎలాంటి అభివృద్ధికి నోచని ఈ రహదారి విస్తరణ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారనున్నా యని చెప్పారు. విస్తరణ పనుల వలన రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చిన్న చిన్న వ్యాపారులకు కాస్త ఇబ్బంది కలిగినా అది అందరి మంచికోసం చేస్తున్నట్టుగా భావించాలని కోరారు. కాకతీయ కూడలి నుంచి జింక్ గేట్ వరకు,పెదగంట్యాడ గాంధీ కూడలి నుంచి గంగవరం,అదే విధంగా గంగవరం పోర్టు నుంచి పాత కర్నవానిపాలెం వై జంక్షన్ వరకు ఉన్న రోడ్లను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజల అభిప్రాయమే తన అభిప్రాయంగా పేర్కొన్నారు.ఇక్కడి ప్రజల ఇబ్బందిని తాను ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు.కార్పొరేటర్ పులి లక్ష్మీ బాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, తిప్పల వంశీరెడ్డి, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు, పులి రమణారెడ్డి, మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు



విశాఖపట్నం, నవంబర్ 8,ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ మెట్రో ఆధ్వర్యంలో, చిల్డ్రన్స్ డే వేడుకల సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రోటరీ క్రీడోత్సవం 2025" విశాఖపట్నం నగరంలో ఘనంగా ప్రారంభమైంది. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహ భరితంగా పాల్గొంటున్నారు.క్రీడోత్సవ ప్రారంభోత్సవం శనివారం వైజాగ్ పబ్లిక్ లైబ్రరీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధికారి సోభన్ ప్రకాశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకే సారి పలు పోటీలు పబ్లిక్ లైబ్రరీ, కైట్స్ జూనియర్ కాలేజీ, గురుద్వారా, కైట్స్ నోబుల్ స్కూల్ ఎండాడలో జరుగుతున్నాయి.ఈ సంవత్సరం క్రీడోత్స వానికి ఈవెంట్ డైరెక్టర్‌గా రోటేరియన్ కొమ్మినేని కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించి, సమగ్రమైన ప్రణాళికతో, అత్యుత్తమ నిర్వహణ పటిమతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తు న్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, జట్టు భావనను పెంపొందిం చేందుకు ఆయన చేస్తున్న కృషి విశేషంగా ప్రశంసించారు.కార్యక్రమాల సమన్వయాన్ని క్లబ్ ప్రెసిడెంట్ కూటి కుప్పల రవి కిరణ్ ప్రసాద్, సెక్రటరీ పీబీఎస్ ఎస్.రెడ్డి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. రోటరీ సభ్యుల సమిష్టి కృషితో ఈ క్రీడోత్సవం విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో సభ్యులు సునీత లావణ్య, ప్రశాంతి, పద్మజ, వెంకట్, ఓమ్మి కిరణ్, తిరుపతి రావు, శ్రీనివాస్, సందీప్, సుష్మ పాల్గొన్నారు.

## గంజాయి కలిగిన ముగ్గురు అరెస్టు.. మూడు కేజీల గంజాయి స్వాధీనం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

గంజాయి కలిగిన ముగ్గురు వ్యక్తులను గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు శనివారం ఉదయం 9 గంటల సమయంలో గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని జోగవానిపాలెం స్మశానం దగ్గర కొందరు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్టు వారి వద్ద గంజాయి కలిగి ఉన్నట్టు పోలీసులు సమాచారం అందుకున్నారు. ఈ మేరకు సీఐ పార్థసారథి పర్యవేక్షణలో ఎస్ఐ హరికృష్ణ, ఎస్ఐ సూర్యకళ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంపై దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోని తీసుకొని విచారించగా వారి వద్ద మూడు కేజీల గంజాయినీ కనుగొన్నారు. ఈ మేరకు అక్రమంగా గంజాయి కలిగిన నేరస్తులు జోగవానిపాలెం, హైస్కూల్ రోడ్, గాజువాకకు చెందిన యెర్రబిల్లి భద్ర రాజు(63), లక్ష్మీకాంత్ థియేటర్ వెనుక, గాజువాక మెయిన్ రోడ్‌కు చెందిన కర్రి సంతోష్ కుమార్ అలియాస్ సంతోష్ అలియాస్ పందులోడు(33),ఆటోనగర్, గాజువాకకు చెందిన గాడే గోపీ(30)లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌గా తరలించారు..

## రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త

నగరంలో చేపడుతున్న రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కాన్వెంట్ జంక్షన్ నుంచి ఐ.ఎన్.ఎస్. డేగ, పోర్టు డాక్ ఏరియా వరకు చేపడుతున్న రోడ్డు పనులను జీవీఎంసీ, ఎన్.హెచ్. విభాగాల అధికారులతో కలిసి శనివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పార్టెనర్షిప్ సమ్మిట్ నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని, వేగంగా వేయాలనే కారణంతో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. అన్ని ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేయాలని చెప్పారు. సంబంధిత విభాగాల అధికారులు పనులను నిత్యం పర్యవేక్షించాలని, నిర్ణీత సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు జీవీఎంసీ సీఈ సత్యనారాయణ రాజు, ఎస్.ఈ., జాతీయ రహదారుల విభాగం అధికారులు ఉన్నారు.

## రూల్స్ బ్రేకర్లపై కొరడా..!

### గాజువాక ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ పది ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలపై కేసులు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వాహనచోదకుల్లో మాత్రం మార్పు రావడం లేదు.. నిబంధన లకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారుకులవుతున్నారు.. ముఖ్యంగా స్కూల్ ఆటోల్లో పరిమతికి మించి విద్యార్థులను తీసుకువెళ్లకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ పట్టించుకోవడం లేదు.. తద్వారా రోడ్డు ప్రమాదాల్లో విద్యార్థులు మృతి చెందిన ఘటనలు ఎన్నో జరిగాయి.. అయినప్పటికీ స్కూల్ ఆటోలు నడిపే డ్రైవర్లు, విద్యార్థుల తల్లిదండ్రులలో మాత్రం మార్పు రావడం లేదు.. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే వారిలో కూడా ఇదే తంతు.. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే ప్రమాదమని తెలుసు.. అలాగే త్రిబుల్ డ్రైవింగ్, డ్రంక్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, ర్యాష్, స్పీడు డ్రైవింగ్లు ప్రమాదమని తెలిసికూడా అదే తరహాలో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారుకలుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజువాక ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.. నిబంధనలను విస్మరించి వాహనాలు నడుపుతున్న వారికి రుసుములు విధించారు.. శనివారం పాత గాజువాక కూడలి వద్ద నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో నిబంధనలు పాటించని 10 ద్విచక్ర వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, త్రిపుల్ డ్రైవింగ్లకు పెనాల్టీలు కట్టించినట్టు ట్రాఫిక్ సీఐ హుస్సేన్ తెలిపారు. అలాగే 4 ఆటోలపై ఓవర్ లోడ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.

## డబల్ ఇంజిన్ సర్కార్‌తో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం

### గాజువాక బీజేపీ కన్వినర్ కెఎన్ఆర్



గాజువాక, నవంబర్ 8,ప్రభాతవార్త

కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకు పోతుందని గాజువాక బీజేపీ ఇంచార్జ్ కర్ణంరెడ్డి నరసింగరావు అన్నారు. గాజువాక బిసి రోడ్డుని 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు 15 కోట్లతో 160 అడుగుల వెడల్పుతో ఆరు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు కూటమి నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేసారు. బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్టు గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సుపరిపాలన జరుగుతుందని అన్నారు. ప్రధాని మోదీ సియం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కృషితో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, టిడిపి గాజువాక ఇంచార్జ్, ఏపిఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు,కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/8/2025 9:59 PM Page 1






## మహిళలకు మాత్రమే ఉచిత గ్యాస్ కనెక్షన్లు

**గూడెం కొత్తవీధి నవంబర్ 8, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం లో గ్యాస్ గోడౌన్ నందు ఉచిత గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని మేనేజర్ దేశగిరి కృష్ణం పడాల్ తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని. ఈ పథకంలో ఉచిత గ్యాస్ పొందాలంటే కుటుంబంలోని వారు ముందు ఎప్పుడు గ్యాస్ కనెక్షన్ పొంది ఉండకూడదు. ఉద్యోగస్తులకు ఈ పథకం వర్తించదు. దీనికి 18 సంవత్సరాలు నిండిన మహిళలు మాత్రమే అప్లై చేసుకోవాలనీ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అందుకు కావలసిన పత్రాలు రేషన్ కార్డు లో యాడ్ అయ్యి ఉన్న కుటుంబ సభ్యుల యొక్కఆధార్ కార్డుల జిరాక్స్, కాస్ట్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్, మరియు ఫోటోలు. పీ.ఎం.యు.వై 3.0 పథకం ద్వారా గ్యాస్ పొందాలనుకునే వారు మీ పరిధిలో ఉన్న గ్యాస్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతునట్టు గూడెం కొత్తవీధి గ్యాస్ గోడౌన్ మేనేజర్ దేసరిగి కృష్ణం పడాల్ తెలియజేశారు.

## పాడేరు పట్టణంలో 80 అడుగులు రోడ్డు వెడల్పు చేయాలి

### - రోడ్ అభివృద్ధి ఐక్యవేదిక,పీసా కమిటీ ఆద్వర్యంలో ర్యాలీ

**పాడేరు,నవంబర్ 8, ప్రభాతవార్త**




ఏజెన్సీ ప్రాంత రోడ్ అభివృద్ధి ఐక్యవేదిక మరియు పెస కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాడేరు హెడ్ క్వార్టర్ లో 80 అడుగులు రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ పెరిగిపోతున్న తరుణంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాలలకు విద్యార్థులు, ఆఫీసుకు వెళ్లే అధికారులు, హాస్పిటల్ కి వెళ్ళాల్సిన అంబులెన్స్ కి ఇబ్బంది కలుగుతుండని ఈ నేపథ్యంలో పాడేరు రోడ్డు ను 40+40 అడుగులు వెడల్పు చేయాలని ఆక్రమణ ఏదైతే ఉందో 80 అడుగులలోపు వాటిని స్వచ్ఛందంగా వ్యాపారులు తొలగించాలని ర్యాలీ నిర్వహించారు. డిసెంబర్ 8వ తేదీ లోపు స్వచ్ఛందంగా పాడేరులో ఉన్నటువంటి వ్యాపారులే వారి యొక్క వ్యాపార సముదాయాలను 80 అడుగుల వరకు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కావున వ్యాపారులే పాడేరు లో ట్రాఫిక్ లేకుండా చేయాలని కోరుకుంటున్నాం.. ర్యాలీలో పాడేరు, జి.మాడుగుల మండలాల పీసా అధ్యక్షులు,వివిధ సంఘాల నాయకులు,ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## "మేమంతా జగన్ అన్న వెంటే" అంటూ ప్రకటించిన కుంకుంపూడి గ్రామస్తులు

**గూడెం కొత్తవీధి నవంబర్ 8, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం కుంకుమపూడి గ్రామస్తులు ఏకగ్రీవంగా "మేమంతా జగన్ అన్న వెంటే ఉంటాం, ఎప్పటికీ వైసీపీతోనే ఉంటాం" అని ప్రకటించారు. గ్రామస్తులు కూటమి నాయకుల అబద్ధపు ప్రచారాలు, కల్లబొల్లి హామీలు ప్రజలలో ఎలాంటి నమ్మకాన్ని కలిగించలేదని తెలిపారు.వారి మాటల్లో "ఇల్లులు మంజూరు చేస్తాం, దరఖాస్తులు ఇవ్వండి" అంటూ గ్రామస్తులను పిలిపించి ఫోటోలు తీసి, తరువాత"కుంకుమపూడి గ్రామం టీడీపీ లో చేరింది" అని పత్రికల్లో ప్రచారం చేయడం కూటమి నాయకుల దురుద్దేశపూరిత చర్య అని విమర్శించారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోడు భూములకు పట్టాలు, రైతు రుణ సహాయాలు, రైతు భరోసా, అమ్మఒడి, పెన్షన్, చేయూత, వాహన మిత్ర వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలను మార్చారని గ్రామస్తులు గుర్తుచేశారు.ఇక ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉచిత గ్యాస్, రైతు భరోసా 20,000, నిరుద్యోగులకు 3,000, మహిళలకు 1,500 రూపాయలు వంటి హామీలను ఇచ్చి ఒక్కటినీ సరిగ్గా అమలు చేయలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుత కూటమి నాయకులు మా పార్టీ లో చేరతారని పథకాలు ఇస్తామని చెబుతున్నారు ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని గ్రామస్తులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జీకే వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో"ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణకుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల వంటిబాబు, యూత్ అధ్యక్షులు కొర్ర బాబి,ఎస్సీ సెల్ అధ్యక్షులు కంపాటి నారాయణరావు,వైసీపీ సోషల్ మీడియా రామారావు, కొర్ర కృపా కొర్ర నూకరాజు, గెమ్మెల మార్కో, కొర్ర సీమన్న, అలాగే కుంకుమపూడి గ్రామస్తులు కొర్ర గౌతమ్, కొర్ర చందర్‌రావు, కొర్ర వెంకటరావు, వంతల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## కిండ్రలో సంచార వైద్యశిబిరం

**రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త**

కిండ్ర గ్రామంలో శనివారం సంచార వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 25మంది రోగులకు యం. ఎల్. హెచ్. పి భాగ్యలక్ష్మీ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. చలితీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలను పాటించాలని భాగ్యలక్ష్మి స్థానికులకు అవగాహన కల్పించారు. ఆహార పదార్థాలను కూడా వేడిగా తినాలన్నారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి భాగ్యలక్ష్మి, ఎ. ఎన్. యం నూకాలమ్మ, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలెట్ శివకరకరాజు, ఆశ వర్కర్ లు సత్యవతి, సీత, రాజేశ్వరి, సూర్యావతి పాల్గొన్నారు.



# జనజాతియ గౌరవ దివాస్‌ను విజయవంతం చేద్దాం

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్








**పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త**

గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్స ముండా జయంతి (జనజాతియ గౌరవ దివాస్ ) నీ అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేద్దామని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్ పిలుపు నిచ్చారు, శనివారం పాడేరు లోని ఎన్జిఓ కార్యాలయం వద్ద జనజాతి గౌరవ దివాస్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన తెగల పెద్దల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ముందుగా భారత మాత, భగవాన్ బిర్సా ముండా చిత్రపటాల వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం పాడేరు, అరకు, రంపచోడవరం, పార్వతీపురం నుంచి వచ్చిన వివిధ గిరిజన ఉప తెగల పెద్దలతో భగవాన్ బిర్సా ముండా జయంతి నిర్వహణ గురించి చర్చించి, పలు అభిప్రాయాలను అయన సేకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం గిరిజన స్వాతంత్ర సమర యోధులు త్యాగాలు మరువలేనిదనీ అయన అన్నారు, అందులో ప్రముఖులు భగవాన్ బిర్సా ముండా ఆంగ్లేయులను ఎదురించి 25 ఏళ్ళకే ప్రాణ త్యాగం చేసారని మాధవ్ గుర్తు చేసారు. గిరిజనులను ఏకం చేసి ఆధ్యాత్మిక మార్గం లో తీసుకు వెళ్లి విదేశీ మూకల ఆగడాలను అరికట్టడంలో నిర్సా ముండా సఫలం అయ్యారని అయన అన్నారు, వారి త్యాగలను గుర్తించిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15న జనజాతీయ(గిరిజన) గౌరవ దివాస్ గా ప్రకటించి గిరిజన ప్రజల ఆత్మ గౌరవాన్నీ నిలబెట్టారన్నారు, కావున గిరిజన ప్రజల తరుపున నరేంద్ర మోదీ కి ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు, నవంబర్ 15 న బిర్సా ముండా జయంతి సందర్భంగా 16వ తేదీన పాడేరు లోని జూనియర్ కళాశాల వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని గిరిజన తెగల ప్రజలు,బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,గిరిజన సంఘాలను కలుపుకొని భారీ బహిరంగ సభను నిర్వహించుకోవటం కోసం విశేషప్రయత్నం చేస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నారు, రాష్ట్రం లోని ముఖ్య మైన వ్యక్తులు అతిధులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. గిరిజన ప్రజలు అందరూ కలిసి జనజాతీయ గౌరవ దివాస్ ని నిర్వహించుకుని అదే రోజు భగవాన్ బిర్సా ముండా కాంశ్య విగ్రహ ప్రతిష్ట చేద్దామని మాధవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్,ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి,ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం క్షేత్ర సంఘటన కార్యదర్శి తాడేపల్లి రామకృష్ణ, రాష్ట్ర సంఘటన కార్యదర్శి ఆదినారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి,బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు,రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, కేతినేని సురేంద్ర మోహన్,మాజీ మంత్రి మణికుమారి,జానపద కలలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా.వంపూరు గంగులయ్య, ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణ రావు, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు,ఎస్టి కమిషన్ సభ్యులు కిల్లోసాయిరాం,వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు సన్యాసి నాయుడు, లకే రవీంద్ర పాత్రుడు,వైస్సార్సీపీ మహిళ అధ్యక్షులు కురుస పార్వతమ్మ,జనసేన అరకు నియోజకవర్గం ఇంచార్జి శెట్టి చిరంజీవి, జనసేన నాయకులు శెట్టి ఆనంద్,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ బీజేవైఎం నాయకులు గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, ఏబీవీపీ నాయకులు అంగనైని ఆనంద్,లకే భాస్కర్, జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర, ముఖి శేషాద్రి, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఎఫ్ డి సిలో ఉద్యోగాలు నియామకం చేయాలి..

### - కూలి రేట్లు,పండ్ల సేకరణ రేట్లు పెంచాలి

**పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త**



కాఫీ పనులు కార్మికులు విరమించి మూడవ రోజు మిను ములురు ఎస్టేట్ ముందు ఆందోళన శనివారం కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్, మరియు కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. కార్మికులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు, ప్రధానంగా సంస్థను కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగానే సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా 2024 నవంబర్లో జరిగినటువంటి ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ 6వ తారీకు నుండి సమ్మె చేపట్టడం అనేది జరుగుతుంది. ఎపి ఎఫ్ డి సి సంస్థలో గతంలో కింద స్థాయి నుండి పై స్థాయి వరకు సుమారుగా 350 మంది వివిధ స్థాయిలో సిబ్బంది ఉండేవారు. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించే(పనులు చేయించే) దాంట్లో ప్రధానంగా ప్లాంటేషన్ కండక్టర్స్ 90 మంది వరకు ఉండేవారు. ఇప్పుడు కేవలం 18 మంది మాత్రమే హెల్పర్స్ ఉన్నారు.. రిటైర్మెంట్ అయిపోతున్నప్పటికీ వాళ్ళ ప్లేస్ లలో భర్తి జరగడం లేదు. హెల్పర్స్ పేరుతో 2010 లో 18 మందిని నియామకం చేపట్టి కనీస వేతనంలో ఇవ్వకపోగా వల్ల కష్టాని దోచుకొంటున్నారు. ప్రమోషన్స్ ఇవ్వకపోగా, కనీసం క్షేత్రస్థాయిగా ఉన్నటువంటి పోస్టులైన ప్లాంటేషన్ కండక్టర్స్ ను కూడా నియమించకపోవడంతో ఉన్న హెల్పర్స్ పనిభారం పెరగడమే కాకుండా 90మంది ఉండవలసినటువంటి ప్లాంటేషన్ కండక్టర్స్ కేవలం హెల్పర్స్ తో 18 మందితో మాత్రమే సుమారుగా 3 వెళ్ల హెక్టార్లను క్షేత్రస్థాయి పనులు చేపించుకొని వాళ్ళు కష్టాన్ని యాజమాన్యం దోచుకుంటుంది. కావున తక్షణమే ప్లాంటేషన్ కండక్టర్స్ నియమాకం చేపట్టి వివిధ స్థాయిలో ఉన్నటువంటి సిబ్బంది నియామకం చేపట్టే సంస్థను పూర్వ వైభవం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ, అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గత అక్టోబర్ నుంచి పెరిగినటువంటి విడిఏ పాయింట్లు ప్రకారం రోజువారి కూలి రేట్లు పెంచాలని, పండ్ల సేకరణ రేట్లు పెంచాలని, ఏపీసీలుగా ఉన్న వాళ్లందర్నీ ప్లాంటేషన్ కండక్టర్స్ గా గుర్తించి, గ్రామాల నుండి రోజు పనులకు వచ్చే కార్మికులకు పర్మినెంట్ కార్మికులుగా గుర్తించి, వాళ్లకు పిఎఫ్, ఈఎస్ఐ,గుర్తింపు కార్డులు వివిధ పండుగలకు ఇవ్వవలసిన ఫ్రి మాస్టర్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, తోటల్లో ప్రమాదాలు జరిగితే మెడికల్ ఖర్చులు ఏజమాన్యమే చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు.తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్స్ కాంతమ్మ,సత్యనారాయణ, రాంబాబు, దేవి, వరలక్ష్మి, మంగమ్మ, లక్ష్మి, చిన్నలమ్మ కార్మికులు ఆందోళన పాల్గొన్నారు.


## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

### : పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు: రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త**



అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పేర్కొన్నారు. శనివారం ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కార్యాలయం(పాడేరు) లో సంఘం అధ్యక్షులు టి.మహేష్, కార్యదర్శి కె.కృష్ణారావు,సంఘ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేకును తినిపించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నిర్వహించడం అభినందనీయం మన్నారు.భవిష్యత్తులో కూడా మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. అన్ని దానాల కన్నా రక్తదానం అనేది చాలా గొప్పదని ఎంతోమంది ప్రాణాలను రక్షించిన వాళ్ళం అవుతామని ఎమ్మెల్యే అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం జిల్లా ఆస్పత్రిలో రక్తము నిల్వలు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించి రక్తపు నిల్వవలు పెంచుతూ అనేకమంది గర్భిణీలు రక్తం లేక ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తులను కాపాడుతున్న మీకు ప్రత్యేకమైన అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు.ఈ రక్త దాన కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారుగా 20 మంది రక్తదానం శశి సేవాభావం చాటుకున్నారు. అలాగే వివిధ పత్రికలకు చెందిన సీనియర్ నాయకులకు అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, రక్తదానం చేసిన వ్యక్తులకు సాల్వ సత్కరించి మెమోంటు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, అల్లూరి విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, జై భీమ్ సంఘం నాయకులు, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన మసీద్ భవనాన్ని ప్రారంభించిన జమాల్ ఖాన్

**చింతూరు, నవంబర్ 8, ప్రభాతవార్త**



ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శనివారం మసీదు నూతన భవనాన్ని ప్రారంభించారు. విశాఖపట్నం ఉమ్మడి జిల్లా బుచ్చయ్యపేట మండలం అనకాపల్లి లో నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సంఘం ఆధ్వర్యంలో రాజ్నా మస్జిద్ ఎ జుబేర్ ను నిర్మించారు. మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అల్లా దయతో అందరూ బాగుండాలని, అందులో నేనుండాలి అని ప్రతి ఒక్కరు కోరుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో, ప్రేమ తత్వంతో కలిసి మెలిసి ఉండాలని, అల్లా చూపించిన రుజుమార్గము ద్వారా భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని ఇటువంటి మహత్తర గొప్ప కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు. ఎంతో శ్రమను ఓర్చి మసీదు నిర్మాణం చేపట్టిన బుచ్చయ్య పేట ముస్లిం సహోదరులందరికీ నాయొక్క దువాలు తెలిపినారు. మసీదు నిర్మించడమే కాకుండా విధిగా నమాజులు నిత్యం జరిగేలా కమిటీ వారు ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని ముస్లింలు అంటేనే శాంతి చిహ్నాలని అహింస మార్గాన్ని ఎంచుకొని అందరి పట్ల దయార్థ హృదయంతో నడుచుకోవాలన్నారు. నూర్ భాషా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఇటువంటి కార్యక్రమాలు ఇంకా మరెన్నో నిర్వహించాలని, కృషి పట్టుదల అల్లా కృప ఎప్పుడు ఉంటాయని



నిబద్ధత నిజాయితీ కలిగి ఉంటే అల్లా ఎప్పుడు తోడుగా ఉంటాడని పరోపకారం చేసేవారికి ఉపకారం జరుగుతుందని,ఇస్లాం యొక్క ముఖ్య లక్ష్యం శాంతికాముకులుగా ఉంటూ తన తోటి వారిని కూడా ఆదరిస్తూ ప్రేమభావంతో ఉండాలన్నారు. పగతో సాధించలేనిది ప్రేమతో సాధించవచ్చని సాటివారికి సహాయం చేస్తూ సహాయ గుణం కలిగి ఉండాలని, ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం రాజాం మస్జిద్ఎ జుబేర్ ను మాజీ శాసనమండలి చైర్మన్ ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు షేక్ సుభాని, చోడవరం నియోజకవర్గ శాసన సభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ నయీమ్, ఏలూరు జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం ర్యాలీ విజయవంతం చేయాలి

### - పోస్టర్ ఆవిష్కరించిన పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు: మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ

**పాడేరు, నవంబర్ 8, ప్రభాతవార్త**



ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరాకరిస్తూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు, అరకు మాజీ ఎమ్మెల్యే పాల్గుణ పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ శనివారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరాకరిస్తూ ఈనెల 12 వ తేదీన ప్రజా ఉద్యమం అల్లూరి సీతారామరాజు జిల్లా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలో మనతో కలసివచ్చే ప్రజా సంఘాలకు, రాజకీయ పార్టీలకు కలుపుకుని భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ మచ్చల మత్యరాజు, మాజీ పీ ఎ సి ఎస్ చైర్మన్ లకే రామసత్యవతి, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి, బడిమెల సర్పంచ్ సోమెలి లక్ష్మణ రావు, అడ్డుమండ సర్పంచ్ గుమ్మ శ్యామ్ సుందర్,మండల యువజన అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి మాజీ సర్పంచ్ లు మినుముల కన్నపాత్రుడు, పాంగి నాగరాజు, సీనియర్ నాయకులు మోద బాబూరావు, ముదిలి సత్యనారాయణ, వంతాల నరేష్, మహిళా అధ్యక్షురాలు కోడా సుశీల, నాయకులు పాల్గొన్నారు,

## డాక్టర్ మజీద్ ని జర్రెల పీ.హెచ్.సిలో కొనసాగించండి

**గూడెం కొత్తవీధి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మజీదును డిప్యూటేషన్ పై సీలేరు తరలించటం భావ్యం కాదని, ఆయన సేవలను జర్రెల పిహెచ్సిలోనే కొనసాగేలా అధికారులు చర్యలు చేపట్టాలని మొండిగడ్డ సర్పంచ్ అడప ప్రియాంక కోరారు.రోగులకు ఆయన మంచి సర్వీస్ అందించారని, ఆయన వలన రోగులు అధిక శాతం మంది జరెల పి.హెచ్.సి కి రావటం ప్రారంభించారని, అటువంటి డాక్టర్ను హఠాత్తుగా డిప్యూటేషన్ పై వేరే ప్రాంతానికి బదిలీ చేయటం సరైన పద్ధతి కాదని ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆయన బదిలీని రద్దు చేయాలని,ఆయన జర్రెల పీహెచ్సీలోనే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు.






# అక్రమ అరెస్టులపై మండిపడ్డ మత్స్యకారులు..

- వారిని వెంటనే విడుదల చేయాలి..
- అక్రమ కేసులు ఎత్తివేయాలి.!
- 56వ రోజుకు చేరిన మత్స్యకారుల దీక్షలు..





**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట పంచాయతీ కార్యదర్శి సత్యం తోపాటు సచివాలయ సిబ్బంది పై ఎటువంటి దౌర్జన్యం చేయలేదని, బల్క్ డ్రగ్స్ పార్కుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిస్తున్నారనే ఉద్దేశంతో ఆ ఉద్యమాన్ని పక్కదారి పట్టించేందుకే ఇటువంటి తప్పుడు కేసులు పెడుతున్నారంటూ బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతి రేకంగా ఉద్యమం చేస్తున్న మత్స్యకారులు ప్రభుత్వ తీరు పోలీసులు వైఖరి పై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కేసులకు భయపడేది లేదు ఉద్యమాన్ని కొనసాగిస్తాం అంటూ చేపట్టిన దీక్ష శనివారం నాటికి 56వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు గోసల సోమేశ్వరరావు, పిక్కి కాశీరావు, పిక్కి స్వామి, మైలపల్లి మహేష్ బాబు, దేవల సోమేష్, చోడిపల్లి కాశీరావు తదితరులు మాట్లాడుతూ తుఫాను బాధితులకు సంబంధించి అదనపు భోజన ఏర్పాట్లు ఉన్నాయా లేదని అడిగితే తప్ప వారిపై ఎటువంటి దౌర్జన్యానికి పాల్పడలేదని అక్కసుతో ఇటువంటి తప్పుడు కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన ఇరువురిని విడుదల చేయాలని కోరారు. బల్క్ పార్కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇజ్జిటిని సభ్యురాలు కాసులమ్మ, నాయకులు బాబ్జి,బైరాగిరాజు తదితరులు పాల్గొన్నారు.

**భారీ బందోబస్తు..**

మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఇరువురు వ్యక్తులు అరెస్టు సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ పర్యవేక్షణలో సీఐ మురళి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త**



మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలను వివరిస్తూ నియోజవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, స్థానిక పారిశ్రామిక అభివృద్ధి మండలి (ఎస్ ఈ జెడ్) నందు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరానని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన శిక్షణ..

- సమర్థవంతంగా తరగతులు నిర్వహించాలి: ఆర్.జే.డీ."విజయభాస్కర్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



టీచ్ టూల్ అభ్యసన సామర్థ్యాలు పై మండలంలోని చినదొడ్డిగల్లు హైస్కూల్ లో రెండురోజులుగా నిర్వహిస్తున్న కార్యశాలవర్క్ షాప్ తరగతులు శనివారంతో ఘనంగా సోమవారం ముగిశాయి. ఈ తరగతులకు శనివారం ఆర్.జే.డీ విజయభాస్కర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచ్ టూల్ అనేది ఒక అభ్యసన సాధనం అని తరగతిగది పరిశీలనా సామర్థ్యాన్ని ఉపాధ్యాయులు అవగాహనచేసుకోవాలన్నారు. బోధనాపద్ధతులలో లోపాలను తెలుసుకోవడానికి, మరింత సమర్థవంతంగా బోధన చేయడం ఈ టీచ్ టూల్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. బోధనా సహాయాలు,చిత్రాలు, డి.వి.డి వంటిభౌతిక వస్తువులు కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతీ ఉపాధ్యాయుడుకి తెలిసి ఉండాలన్నారు. బోధనావిధానంలో ఆధునికత సంతరించుకున్న నేపథ్యంలో వీటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు.బోధన సులభతరం అవుతుందన్నారు.ప్రపంచంతో పోటీపడే స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు ముందుగా వీటిపై అవగాహన చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, ఆర్.నాగన్నదొర,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, వి.నూకరాజు, భవాని తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపు సంఘ ఆధ్వర్యంలో సమావేశం..

**ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త**



పట్టణంలోని పెన్ జేరువు వద్ద కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద తూర్పు కాపు సమావేశం నిర్వహించారు. తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, సెక్రటరీ కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కార్తీక మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కార్తీకమాస వనభోజనం సమావేశంలో చర్చించారు. త్వరలోనే కార్తీకమాస వనభోజనం తేదీని ఖరారు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొద్దపు ఎర్రయ్య దొర,గొర్లె నానాజీ, కొటారు సాంబశివరావు, కరణం రవికుమార్, సేనాపతి రాము, పిట్టా శ్రీనివాసరావు, డాక్టర్ త్రినాథ్, కరెడ్ల మల్లికార్జునరావు, కొటారు నరేష్ ,సుందరపు బాబ్జి, వాగ్దేవి గిరి మాస్టర్, కోడిగుడ్ల రమణ, గంధం శివ, సతీష్, సేనాపతి రాజా మహేష్, కొటారు శ్రీరాములనాయుడు, మడుగుల సత్యనారాయణ పాల్గొన్నారు

## నేడు ఏటికొప్పాకలో బండిమాంబ జాతర..

- భారీ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు పూర్తి..

**ఎలమంచిలి, నవంబర్ 8, ప్రభాతవార్త**



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏటికొప్పాక బండిమాంబ జాతరకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. తెల్లవారుజాము నుండే అమ్మవారిని దర్శించేందుకు వేలాదిగా భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని ప్రముఖులు అమ్మవారిని దర్శించినందుకు వస్తున్న నేపథ్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై ఉపేంద్ర భద్రతా చర్యలు చేపట్టారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## గ్రంథాలయ పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని చిన దొడ్డిగల్లు శాఖ గ్రంథాలయం పరిసరాలను శనివారము గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ పర్యవేక్షణలో ఆదిత్య డిగ్రీ కాలేజీ (తుని), ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంప్ లో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. శనివారం ఆదిత్య డిగ్రీ కాలేజ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, కాలేజీ ప్రిన్సిపాల్ ఎం. ఎన్. వి. జి. ఏ దీప్తి, వైస్ ప్రిన్సిపాల్ జి. మ నియా కలసి గ్రంథాలయములో ఆవరణ చుట్టు ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించారు. పరిసరాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు రేఖలు శుభ్రపరచి పుస్తకాలు వరుస క్రమంలో అమర్చిన అనంతరం పాత పత్రికలు నెలవారీగా కట్టలు కట్టారు. ఈ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంపు శనివారం నుంచి మొదలుకొని వారం రోజులపాటు గ్రామంలో జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు. గ్రామంలో వీధుల్లో, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మొదలగునవి పరిసరాలు పరిశుభ్రత చేయాలనే ఉద్దేశంతో ఆదిత్య డిగ్రీ కాలేజీ ముందంజలో ఉందని దీప్తి తెలిపారు. సామాజిక సేవ కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు (నానాజీ) విద్యార్థులతో పాటు పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోస్ కే తమ్మారావు, డి దుర్గాబాందవి, ఏపీవోస్ సిహెచ్. జ్యోతి, ఎన్. త్రిమూర్తులు, 60 మంది డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నర్సీపట్నం,నవంబర్ 8,ప్రభాతవార్త**



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్(ఎంఎస్పీ) అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ పోసుపల్లి వెంకట్రావు, నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ మారుడిపూడి సతీష్ పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని చెప్పారు. ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన దాడి మీద చీఫ్ జస్టిస్ గవాయి స్పందన అత్యంత హుందాతనంతో ఉందని చెప్పారు. దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గిట్టడం లేదని, అందుకే ఈ దాడికి తెగ పడుతున్నారని, ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నింటికన్నా ప్రధానంగా రాజ్యాంగ మీద జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కంటే ముందు దళితులను పశువుల కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డామని తెలిపారు. ఈ దాడిని సీరియస్ గా తీసుకొని నిందితుల మీద కఠినమైన శిక్షలు విధించాలన్నారు. నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలికగా తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారనాయుధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశ ప్రజలందరూ ఖండిస్తున్న చీఫ్ జస్టిస్పై దాడి ఘటనలో కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లిజిల్లా నుండి ఢిల్లీకి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ. కార్యక్రమంలో నాతవరం మండలం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దొక్కా అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలి

- జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్-ఛార్జ్ సూర్యచంద్ర పిలుపు

**నర్సీపట్నం,నవంబర్ 8,ప్రభాతవార్త**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపు నిచ్చారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని గల జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల త్వరలో జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులంతా క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక ఎన్నికలను కైవసం చేసేందుకు అంతా సిద్ధం కావాలని చెప్పారు. జనసేనకు కేటాయించే స్థానాల్లో విజయం సాధించాలనే పట్టుదలతో పని చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. పార్టీకి నష్టం కలిగించే పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతి కోసం శ్రమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, పార్టీ జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాధ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నర్సీపట్నం సీనియర్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, మోపాడ సత్యప్రసాద్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## 10న పేట గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల

**పాయకరావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

ఏపీ ఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఆర్డి పనుల నిర్వహణలో భాగంగా లైన్ క్లియరెన్స్ కోసం పాయకరావుపేట సెక్షన్ పరిధిలో గల శ్రీరాంపురం,నక్కపల్లి మండలం గొడిచెర్ల విద్యుత్ సబ్ స్టేషన్లలో సోమవారం మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్,పాయకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి. లక్ష్మీనారాయ ణతెలిపారు. ఆ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న రాజగోపాలపురం, కొత్తూరు,నక్కపల్లి మండలంలోని దేవవరం గ్రామాలకు 10వ తేదీ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా గోపాలపురం,దేవవరం గ్రామాల్లో హెచ్ టి,ఎల్టి విద్యుత్తు తీగల బిగింపు సహ కొత్తూరులో ఎల్టి స్తంభం మార్పు తదిత రమరమ్మతులు చేయించనున్నందున ఆరోజు ఉదయం 9 నుండి 2 గంటల వరకు 11 కెవి కుమారపురం, పాల్తేరు,33 కెవి పాయకరావుపేట నుంచి గొడిచర్ల,పాల్మన్ పేట, దేవవరం ఫీడర్లపరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్,పాయకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి. లక్ష్మీనారాయ ణతెలిపారు.



## 10 కేజీల గంజాయితో మహారాష్ట్ర వ్యక్తి అరెస్ట్

**గొలుగొండ నవంబర్ 8, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనంపై 10 కేజీల గంజాయితో ప్రయాణిస్తున్న మహారాష్ట్రకు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ పి రామారావు తెలిపారు. నర్సీపట్నం డి. ఎస్. పి శ్రీనివాసరావు, సీఐ రేవతమ్మ ఆదేశాలు మేరకు మండలంలో చిన్నయ్యపాలెం శివారులో ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా పది కేజీల గంజాయి ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఖచ్చితమైన సమాచారంతో గ్రామ శివారులో మాటు వేసి ఉండగా కృష్ణదేవిపేట వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనం ఏటువంటి నెంబర్ ప్లేట్ కలిగి ఉండలేదు. వెంటనే అదుపులోకి తీసుకొని వ్యక్తి నుండి 10 కేజీల గంజాయి, హోండా షైన్, వివో ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వ్యక్తి మహారాష్ట్రం సోలాపూర్ జిల్లా చెందిన ఆకాష్ బౌరావ్ గోరె గా గుర్తించామన్నారు. పట్టుబడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయిని కొనుగోలు చేసి తమ జిల్లాలో ప్యాకెట్లుగా తయారుచేసి ఎక్కువ డబ్బులకు విక్రయించేందుకు తరలిస్తున్నట్టుగా విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి కలిగి ఉన్న, అక్రమ రవాణా,అమ్మకం,ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, పీడీ యాక్ట్ లో కూడా అమలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర కరాటే మాస్టర్‌లపై ప్రభుత్వం చిన్న చూపు

**చోడవరం,నవంబర్ 8, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరాటే మాస్టర్లపై చిన్న చూపు చూస్తుందని స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ప్రతినిధి, ఎన్ ఐ ఎస్ కోచ్ పుల్లేటి గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.మార్షల్ ఆర్ట్స్ కి పెట్టింది పేరనీ,రాష్ట్రంలో విశాఖపట్నం కిక్ బాక్సింగ్, కరాటే , టైక్వాండో, బాక్సింగ్, కుంగ్ ఫు, చైనీస్ మార్షల్ ఆర్ట్స్ ఉషూ, ముతాయ్ బాక్సింగ్ వంటి యుద్ధ విద్యల్లో మంచి ప్రాముఖ్యత ఉందన్నారు. ఇక్కడ నుండి వేలాదిమంది మాస్టర్లు లక్షలాది మంది విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేస్తున్నారనీ, మార్షల్ ఆర్ట్స్ ని జీవనోపాధిగా చేసుకొని ఈ కళ ను రక్షించడం కోసం తమ జీవితాల్ని త్యాగం చేసి ఇక్కడే బ్రతుకుతున్న ఎంతోమంది కరాటే మాస్టర్లను గుర్తించకుండా ప్రభుత్వ స్కూల్స్ లో ప్రతి ఏటా ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం నిర్వహిస్తున్న ప్రాజెక్ట్ "రాణీ లక్ష్మీబాయి ఆత్మ రక్షా ప్రశిక్ష " సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ పేరుతో సంవత్సరంలో రెండు నెలల పాటు ప్రతి స్కూల్లో ఈ రెండు నెలలో 20 గంటలకు తక్కువ లేకుండా క్లాసులు చెప్పే విధంగా ప్రభుత్వం ఒక పథకం నిర్వహిస్తుందన్నారు. అయితే ఈ పథకానికి ఆంధ్రప్రదేశ్లో ఉన్న లోకల్ కరాటే మాస్టర్లని కాదని తెలంగాణ హైదరాబాద్ కి చెందిన ఒక సంస్థకు ఈ మొత్తం ప్రాజెక్టు ఇవ్వడం పట్ల ఆంధ్రప్రదేశ్లో కరాటే మాస్టర్లు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారన్నారు. మా పొట్టకూటిని జీవనోపాధిని కాదని వారి ఎవరికో ఈ పథకం ఇవ్వడం పట్ల విమర్శలు కురిపిస్తున్నారు. ప్రభుత్వం దయచేసి మా కరాటే మాస్టర్ల జీవనోపాధిని మా రాష్ట్రంలో మా ప్రాంతంలో మాకే ఈ ప్రాజెక్టు ఇవ్వాలని లోకల్ కరాటే మాస్టర్లు ను ప్రతి జిల్లాలో గుర్తించి వారికే ఈ జీవనోపాధి కల్పించాలని పలువురు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ ద్వారా సమ్మర్ క్యాంపులు ఏ విధంగా అయితే నిర్వహిస్తున్నారో అదే విధంగా ఆ జిల్లాలో కరాటే మాస్టర్లని గుర్తించి ఈ స్కూల్స్లో నిర్వహించే కరాటే క్లాసుల్ని వారికే అప్పగించవలసిందిగా ప్రభుత్వాన్ని స్పోర్ట్స్ ఆఫీసర్లను కరాటే నమ్ముకున్న ఉన్నటువంటి మాస్టర్ లందరూ వేడుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకుని వీరందరికీ న్యాయం చేకూర్చాలని గణేష్ కోరుతున్నారు.

## అవంతి కళాశాలకు పరిశోధన కేంద్రాలుగా గుర్తింపు

**మాకవరపాలెం నవంబర్ 8 ప్రభాతవార్త**



మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు పరిశోధనా కేంద్రాలుగా గుర్తింపు వచ్చింది. ఈ మేరకు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అవంతి కళాశాలకు విభాగాల వారిగా పరిశోధన కేంద్రాలకు గుర్తింపుని ఇచ్చారు. సిఎస్ఇ( కంప్యూటర్ సైన్స్ )ఈఈఈ( ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్)ఇసిఇ( ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్స్) విభాగాలకు రీసెర్చ్ సెంటర్స్ ను యూనివర్సిటీ మంజూరు చేసింది. పరిశోధన కేంద్రాలగా మంజూరు చేస్తూ అనుమతి పత్రాన్ని యూనివర్సిటీ ఉపకళపతి (వైస్. ఛాన్సలర్) వి.వి.సుబ్బారావు చేతుల మీదుగా అవంతి ప్రిన్సిపల్ మోహన్ రావు అందుకున్నారు. సందర్భంగా అవంతి కళాశాల ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ అవంతి కళాశాలకు పరిశోధన కేంద్రాలు కేటాయింపు ద్వారా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విశ్వవిద్యాలయాల మార్గదర్శకంలో ఉన్నత స్థాయి పరిశోధనలు చేయుటకు అవకాశం ఉందన్నారు. కళాశాల అధ్యాపకులు పీహెచ్ డి, ఎం. పీల్, పర్యవేక్షణ పరిశోధన మార్గదర్శకులుగా(రీసెర్చ్ సూపర్వైజర్స్) గా వ్యవహరించే అర్హత, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల నుండి పరిశోధనా ప్రాజెక్టులకు ఆర్థిక సహాయానికి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలతో పాటు, పరిశ్రమలతో అనుసంధానం వంటి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు పరిశోధన కేంద్రాలుగా గుర్తింపు రావడం పట్ల అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్యంశెట్టి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు మాకవరపాలెం విద్యార్థులు ఎంపిక

**మాకవరపాలెం నవంబర్ 8 ప్రభాతవార్త**



మాకవరపాలెం జిల్లా పరిషత్తు హైస్కూల్‌కు చెందిన 10మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నారాయణరావు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి అండర్ 14 విభాగంలో సాఫ్ట్బాల్ సెక్షన్ లో రాష్ట్రస్థాయికి పదిమంది ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు రవి, చంద్రదేవి, నాయుడు కృషి అభినందనీయమని హెచ్ఎం నారాయణరావు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాధవి తదితరులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## చేనేత వస్త్రాలు ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి లోకేష్



బూర్జ, నవంబర్ 8 ప్రభాతవార్త

చిక్కోలు చేనేత ఉత్పత్తిదారుల కంపెనీని వారు చేనేత వస్త్రాలు ప్రదర్శన స్టాల్స్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మరియు ఐటి మంత్రి నారా లోకేష్ సందర్శించారు. విజయవాడలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ కౌన్సిల్ వారు నిర్వహించిన ప్రదర్శన స్టాల్స్ మంత్రి విచ్చేసి పొందూరు ఖాదీ విశిష్టతను మరియు చేనేత ఉత్పత్తిదారులు ఇంకా అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరం. అన్ని విషయాల్లోనూ ఈ ప్రభుత్వ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు, డైరెక్టర్ ఆర్ష్ సంస్థ వారు మాట్లాడుతూ ఈ కంపెనీ ఆర్ష్ సంస్థ మరియు నాబార్డ్ వారి సహకారంతో బుర్జ మండలంలో ఉప్పినివలస గ్రామం, ఆముదాలవలస మండలం శ్రీనివాసాచార్యులు పేటలో చేనేత కార్మికులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కంపెనీ ద్వారా 500 మంది చేనేత ఉత్పత్తిదారులు పొందూరు ఖాదీ ద్వారా అధునాతన మోడల్స్‌తో చీరలో డ్రెస్ మెటీరియల్ షర్టు ఫాంట్లు తయారుచేసి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో మార్కెటింగ్ చేయడం జరుగుతుంది. ఈ చేనేత ప్రదర్శనలో సందర్శించిన మంత్రికి ఈ సంస్థ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.అప్పలనాయుడు, సీఈవో చిక్కోలు చేనేత ఉత్పత్తిదారుల కంపెనీ వారు మాట్లాడుతూ ఈ కంపెనీ ద్వారా ఆర్గానిక్ ఖాదీని ప్రోత్సహించడం జరుగుతుందని మహిళలకు చేనేత కార్మికులకు అధునాతన పద్ధతుల్లో శిక్షణలు ఇచ్చి మార్పింగ్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని చేనేత కార్మికులు బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.

## 12న రాజాం ప్రభుత్వ ఐటిఐలో మెగా అప్రెంటీస్ మేళా

రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త



రాజాం పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 12న మెగా అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బందారు భాస్కరరావు తెలిపారు. ఈఐడి ప్యారిస్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో 200 అప్రెంటిస్ ఖాళీలు భర్తీ చేస్తుందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఐటిఐ, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, వెల్డర్ ట్రేడుల్లో ఉత్తీర్ణులైనవారు అర్హులని, 12న ఉదయం 9 గంటలకు, బయోడేటా, అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ గుర్తింపు నెంబర్, అసలు ధ్రువపత్రాలు, ఆధార్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు ఒక సంవత్సరం కాలం పాటు సంకిలిలో ఉన్న షుగర్ కర్మాగారంలో అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు. అలాగే వీరికి కంపెనీ యాజమాన్యం తరపున నెలకు రూ.11,500, చొప్పున అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.1500 కలిపి రూ.13 వేలు పారితోషికం చెల్లిస్తారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లకు 9573 574643, 8121450657, 9849944654, 9441518355 ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా కోరారు.

## రైతులకు గిట్టుబాటు ధరను కల్పించండి!



మెళియాపుట్టి, నవంబర్ 8 ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సివిల్ సప్లై ఎండీ ఢిల్లీరావును పాతపట్నం నియోజకవర్గం బీజేపీ సమన్వయకర్త డా. సలాన శరత్ కుమార్ కోరారు. ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాను నేపథ్యంలో పంటలకు చాలా వరకు నష్టం వాటిల్లిందని గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. అనంతరం పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని సివిల్ సప్లై ఎండీ ఢిల్లీరావును పాతపట్నం నియోజకవర్గం బీజేపీ సమన్వయకర్త డా సలాన శరత్ కుమార్ కోరారు. ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాను నేపథ్యంలో పంటలకు చాలా వరకు నష్టం వాటిల్లిందని గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. అనంతరం పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## రేపటి నుంచి గోవిందపురంలో రెయ్యమ్మతల్లి సంబరాలు

సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గోవిందపురంలో ఆదివారం నుంచి మూడురోజులు పాటు రెయ్యమ్మ తల్లి సంబరాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ఇంటి ఇలవేల్పు అయిన రెయ్యమ్మ తల్లి సంబరాలు ప్రతి ఏటా కార్తీక మాసం మూడో సోమవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తారు. మొదటి రోజు ఆదివారం అమ్మవారి తిరువీధితో ప్రారంభం కానున్న ఈ సంబరాలు, అమ్మవారి ఘటాలు, ముగ్రాటలు కన్నులు పండుగగా జరగనున్నాయి. ఈ రెయ్యమ్మ సంబరాలకు ఉత్తరంధ్ర జిల్లాల నలుమూలలు నుంచి కాకుండా ఒడిస్సా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించుకుంటారు. సంబరాలకు ఉత్సవాలు కమిటీ అధ్యక్షులు రెయ్యి ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## వీరఘట్టంలో ఇసుక దందా



వీరఘట్టం, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టం ఒట్టి గెడ్డ వద్ద ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపైనే ఇసుక దందాకు ప్రధాన వేదికగా మారింది. ఇసుక బకాసురులు రోజురోజుకు రెచ్చిపోయి తమ హవాను మరింతగా కొనసాగిస్తున్నారు. వీరఘట్టం వట్టిగెడ్డ నుండి నాటుబళ్లతో రోడ్డు మీదకు ఇసుకను పెరుగుతూ అక్కడ నుండి ట్రాక్టర్లకు ఇసుకలోడు చేస్తూ అక్రమ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారం గత వారం రోజులుగా ప్రతిరోజు తెల్లవారు జాము నుండి ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఇసుక లోడింగ్ వల్ల మెయిన్ రోడ్డు మీదగా పోయే వాహనాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పారాది వంతెన పాడవడంతో డైవర్షన్ రహదారి కూడా కొట్టుకుపోవడంతో భారీ వాహనాలు కూడా వీరఘట్టం మీదుగానే వెళ్తున్నాయి. దీని కారణంగా తరచూ ఇక్కడ ట్రాఫిక్ జామ్ కూడా అవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో నడిరోడ్డు పైనే ఇసుక దందాను కొనసాగించడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గెడ్డలో లోతుగా ఇసుకను తవ్వటం వల్ల భవిష్యత్తులో నీటి జలాలు ఊరేందుకు ఇబ్బందులు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై నిఘా వేసి ఇసుక అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు

## విద్యతోపాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలి

కోటబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని ఆంధ్ర క్రికెట్ కోచ్ కుప్పల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ఆదిత్య పాఠశాలలో క్రీడా మైదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించి విద్యార్థులతో క్రికెట్, షటిల్, టెన్నీస్, తదితర ఆటలను ఆడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శిమ్మ అప్పన్న, కరస్పాడెంట్ చింతు రాజారావు, ప్రిన్సిపాల్ గొద్దు ధల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజాం రౌడీ షీటర్లుకు కౌన్సిలింగ్ : సీఐ అశోక్‌కుమార్

రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త



రాజాం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చెడు నడత కలిగిన వారిని తనిఖీలో భాగంగా రౌడీ షీట్ కలిగిన వారందరినీ పోలీస్ స్టేషన్‌కు రప్పించి వారి వృత్తి ప్రవృత్తి గురించి వివరాలు సేకరించి వారందరిలో మంచి నడవడిక కోసం రాజాం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కే.అశోక్ కుమార్ తగు సూచనలు చేశారు. అందరితో మానవత్వంతో మెలగాలని, సమాజంలో ఉన్న మనుషుల అందరిలాగే క్రమశిక్షణతో జీవించాలని, ఎవరితోనూ ఎలాంటి తగాదాలు పడకుండా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కుటుంబ జీవనం కోసం ఎంతో కష్టపడి పని చేయాలని వారందరికీ తగు సూచనలు చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఐటీడీఏ విద్యార్థులు

సీతంపేట, నవంబర్ 8 ప్రభాతవార్త



సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు శనివారం ఎన్టీఆర్ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో సీతంపేట ఐటిడిఏ పరిధిలో గల మూడు క్లస్టర్లుకు చెందిన 150 మంది క్రీడాకారులు జిల్లా స్థాయిలో క్రీడలకు హాజరయ్యారు. కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను విశాఖపట్నంలో జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. సీతంపేట ఐటిడిఏ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్, పాఠశాలల పీడీలు, పిఈటిలు ఈ పోటీలను నిర్వహించారు.

## సంతబొమ్మాళిలో కార్తీక వనభోజనాలు



సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో కార్తీక మాసం వనభోజనాలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఖాదీ బండారు ఆవరణలో రావి, ఉసిరికి, మారేడు, వేప, తులసి చెట్లుకు కార్తీక మాసంలో భక్తులు నిత్యదీపారాధన చేస్తూ పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏటా కమిటీ సభ్యులు కార్తీక మాసం వనభోజనా లు నిర్వహిస్తారు. గ్రామస్తులు భక్తులు సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని వన భోజనాలలో ప్రసాదం ఆరగించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పప్పు కృష్ణమూర్తి, కొన్న వీరాస్వామి, కొండాల సోమేశ్వ రావు, కుసుమూరు లక్ష్మణరావు, పప్పు శ్రీరాములు పలువురు మహిళలు, యువతీ యువకులు పూర్తి సహకారం అందించారు.భజన బృందం సభ్యులకు భక్తులకు ఘనంగా సన్మానం చేశారు.

## వృత్తి విద్య నైపుణ్యం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన రాజాం విద్యార్థులు

రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త



విజయనగరంలో నిర్వహించిన వృత్తి విద్య నైపుణ్యం పోటీ పరీక్షల్లో రాజాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సదరు పోటీలు వివిధ భాగాల్లో జిల్లా మొత్తం మీద 70 పాఠశాలలో పాల్గొనగా అందులో వ్యవసాయ విభాగానికి సంబంధించి రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆగూరు పవన్, మక్కా శ్రీ సాయి సాత్విక్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీనిలో విద్యార్థులు వ్యవసాయానికి సంబంధించి రైతులకు తక్కువ శ్రమ, ఆదాయం, సమయం చేకూర్చే విధంగా మల్టీ ఫంక్షనింగ్ ఫామింగ్ యంత్రాన్ని తయారు చేశారు. ఈ యంత్రం సౌర శక్తి పవనశక్తితో రిమోట్ కంట్రోల్ సహాయంతో పని చేస్తుందని వివరించారు. పాఠశాలకు చెందిన వ్యవసాయ వృత్తి విద్య శిక్షకులు జి.స్వాతి ఆధ్వర్యంలో యంత్రాన్ని తయారు చేశారు. అలాగే పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు దేశరాజు, వేదవతి సహాయ సహకారం అందించారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు నష్టం

### కోటి సంతకాలు గవర్నర్‌కు అందజేస్తాం .. టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిలక్



సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార

మెడికల్ కళాశాలను ప్రైవేట్‌పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని టెక్కలి నియోజకవర్గం వైయస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పేడాడ అన్నారు. సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి సొంత గ్రామ పంచాయతీ హనుమంతు నాయుడు పేట, ఆకాశలక్కవరం, యమాలపేట గ్రామాలలో శనివారం మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసనగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో తిలక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పీపీపీ కి నిరసనగా సేకరించిన కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు అందజేస్తామన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను ప్రజలందరూ పెద్ద ఎత్తున వ్యతిరేకించాలని కోరారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇస్తామని చెప్పిన సూపర్ సిక్స్ హామీలను గాలి కొదిలేసిందని ధ్వజమెత్తారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మార్పు నాగభూషణరావు, నక్క భీమారావు, జీరు బాబురావు, బి.సుధాకర్, కొన్న శ్రీరాములు, కర్రీ కృష్ణారావు, పి.ధనంజయ, గిన్ని ప్రకాష్, దల్లి చిన్న ఎర్రయ్య, వాసు, గొరుసు నవరయ్య, కొండయ్య, ఎస్.జగదీష్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ విక్రాంత్‌కు రుణపడి ఉంటాం...విక్రాంత్‌ను సత్కరించిన హెల్త్ అసిస్టెంట్‌లు

వీరఘట్టం, నవంబర్ 8 ప్రభాతవార్త



విధులు నుండి తొలగించిన తమను తిరిగి విధుల్లోకి తీసుకొచ్చేలా కదలికను చేపట్టిన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు ఎల్లవేళలా తాము రుణపడి ఉంటామని చెబుతూ ఆయనను శనివారం పాలకొండలోని ఆయన స్వగృహంలో తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్లు కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు. వారిని తిరిగి విధుల్లోకి తీసుకోమని సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయంలో మొదటిసారిగా శాసన మండలిలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఫిబ్రవరి నెలలో బడ్జెట్ సమావేశంలో క్వశ్చన్ అవర్‌లో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడంతో ప్రభుత్వంలో కదలిక తీసుకొని వచ్చేటట్లు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 750 మంది సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ద్వారా లబ్ధి పొందుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



కంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త

కంచిలి మండలంలో కేసరిపడ, ఎక్కల, బెల్లుపడ, కొల్లూరు పంచాయతీలలో కంచిలి జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాసి ధర్మారావు, గుమ్మడి రామదాసు, ఎస్ఆర్‌సి పురం సర్పంచ్ డొక్కరి బలరాం, హైకోర్టు న్యాయవాది రత్నాల సారథి చౌదరి, జాడుపూడి సర్పంచ్ పిలక జయరాం, ఎంఎస్ పల్లి సర్పంచ్ కొనపాల సురేష్, మండల పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు మద్దు వెంకటరావు, తలగాన తిరుపతి, యూత్ అధ్యక్షుడు అభిరామ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నివగాంలో భారీ భూ కుంభకోణం...తప్పుడు పత్రాలతో మూడు అంతస్తుల బిల్డింగ్ నిర్మాణం

కొత్తూరు, నవంబరు 8 ప్రభాతవార్త:



కొత్తూరు మండలంలోని నివగాం గ్రామంలో మరోసారి పెద్ద ఎత్తున ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణల వార్తలు వెలుగులోకి వచ్చాయి. గ్రామంలోని గోర్జి పోరంబోకు సర్వే నంబర్-100లో టిడిపి నేత, మాజీ ఎంపీటీసీ నూలు వీరభద్రస్వామి తప్పుడు పత్రాలు సృష్టించి, అధికార అండదండలతో మూడు అంతస్తుల భారీ భవనం నిర్మించినట్లు ఫిర్యాదులు చేయడంతో, టెక్కలి ఆర్డీఓ విచారణకు వచ్చి ఆ అక్రమ స్థలానికి పరిశీలించడం జరిగింది. నివగాం గ్రామానికి చెందిన ఫిర్యాదు దారుడు బూరాడ కమలహాసన్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన నూలు వీరభద్రస్వామి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి, ఆ భూమిలో మూడు అంతస్తుల భవనం నిర్మించారని ఆరోపించారు. దీనిపై సీఎం పేషీతో పాటు శ్రీకాకుళం కలెక్టర్‌కి పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయడంతో అధికారులు కదిలారు. ఆర్డీఓ పరిశీలనలో నూలు వీరభద్రస్వామి (మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ) మరియు ఆయన భార్య నూలు కరుణ గతంలో 6(అ) నోటీసులు అందుకున్నప్పటికీ భవనం నిర్మాణం నిలిపివేయలేదని బయటపడింది. అంతేకాక, అదే ప్రాంతంలో మరో 30 నుంచి 40 మంది వరకు అక్రమ నిర్మాణాలు చేసినట్లు కూడా గుర్తించారు. దీంతో ఆర్డీఓ కృష్ణమూర్తి, కొత్తూరు తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ మరియు నివగాం వీఆర్‌ఓకి ఆ స్థలాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి భూ రికార్డులను శుద్ధి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ వెంట రెవెన్యూ, సర్వే అధికారులు, ఫిర్యాదు దారులు అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు. ఇప్పుడు ఈ ఆదేశాలపై కొత్తూరు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను నిజంగా తొలగిస్తారా లేక అధికార పార్టీ ఒత్తిళ్లకు భూముల మాఫియా మళ్లీ గెలుస్తుందా అన్నది స్థానికులలో ఉత్కంఠ రేగిస్తోంది.

## ప్రాచీన 'బాలి యాత్ర'ను విజయవంతం చేయాలి



సరుబుజ్జిలి, నవంబర్ 8 ప్రభాతవార్త:

ప్రాచీన కాలం నుండి సనాతన ధర్మ 'బాలి యాత్ర'ను ప్రజలంతా ఆదరించి విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. వేల సంవత్సరాలుగా కళింగ ప్రజల నౌకాయానమే 'బాలియాత్ర'గా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. బాలియాత్ర అన్నది వంశధార నాగావళి నదులకే పరిమితం కాక కళింగ ప్రాంతంలోని అన్ని నదులలో బాలి యాత్ర చేసి కళింగ ప్రాంతపు సంస్కృతి సాంప్రదాయాలను పునరుద్ధరించవలసిన అవసరం అందరిదని అన్నారు. బాలి ద్వీపం నేటి ఇండోనేషియా దేశంలో ఉన్న ఒక ద్వీపం. ఈ ద్వీపం కేంద్రంగానే కళింగులు ఆగ్నేయ ఆసియా దేశాలతో వ్యాపారం చేయడం వలన దీనికి బాలి యాత్ర అని పేరు వచ్చింది. కార్తీక పౌర్ణమి రోజు నౌకలు కళింగ ఓడరేవుల నుండి నదులతో బయలుదేరేవి. తమ నౌకలో క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని స్త్రీలు అరటి తెప్పలతో దీపాలు వెలిగించి నదులలో విడిచి పెట్టేవారు. ఈ సాంప్రదాయం వేల సంవత్సరాలుగా ప్రజల్లో కొనసాగింది. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజులలో నక్షత్రాలతో పాటు వివిధ రుతువులతో సముద్రంపై వీచే గాలుల ఆధారంగా వేల సంవత్సరాలు కళింగులు నౌకలపై వివిధ దేశాలలో వ్యాపారం చేశారని సనపల అన్నాజీరావు పేర్కొన్నారు. ప్రపంచానికి సముద్రంపై నౌకల ద్వారా ప్రయాణం చేయవచ్చని తెలియ జేసిన ఘనత మన సిక్కోలు ప్రజలదే. ఆగ్నేయ ఆసియా ద్వీపాలైన శ్రీలంక, ఇండోనేషియా, సింగపూర్ మలేషియా, ఫిలిప్స్ దేశాలతోపాటు చైనాలో కూడా ఆగ్నేయ ఆసియా దేశాలతో వ్యాపారం జరిపేవార న్నారు. ఆగ్నేయ ఆసియా దేశాలతో వ్యాపార సంబంధాలే కాకుండా ఆగ్నేయ ఆసియా దేశాలతో పాటుగా పశ్చిమ ఆసియా దేశాలైన ఈజిప్టు, పర్షియా, రోమ్, గ్రీస్ దేశాలలో తమ సరుకులు అమ్మి తద్వారా వచ్చిన ధనముతో ఆనాడు భారతదేశం అత్యంత ధనిక దేశమని, దానికి జనపదంగా కలింగ ఆవిర్భావించిందని అన్నారు. ఈ బాలి యాత్ర గత వైభవం గుర్తించుకునేలా, భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదిగే విధంగా జరగాలని ఆకాంక్షించారు.

# శ్రీకాకుళం వార్త



## ప్రజా వైద్యం కాపాడాలి... వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమం




కొత్తూరు, నవంబరు 8 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం - రచ్చబండకు రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన పొందుతోంది. ప్రజలు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందించాలనే లక్ష్యంతో రూ.8 వేల కోట్లతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో ఈ కాలేజీలను ప్రైవేటీకరించాలనే ప్రయత్నం ప్రజావ్యతిరేకమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువైన ప్రజా ఆస్తులను తక్కువ ధరకే బదిలీ చేసే కుట్ర జరుగుతోందని ఆమె విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభమైన కోటి సంతకాల ఉద్యమం ప్రజల గుండెల ధ్వనిగా మారిందని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. లేకపోతే వైఎస్ఆర్సీపీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌కు సమర్పించి, పేదల ప్రయోజనాలను కాపాడాలని పార్టీ నిర్ణయించింది. ప్రజా వైద్యం ప్రజల హక్కు అని నమ్మే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని రెడ్డి శాంతి పిలుపునిచ్చారు.

## రైతులకు అందుబాటులో ఆర్డీఎస్ విత్తనాల కిట్లు

నరసన్నపేట, నవంబర్ 9 ప్రభాతవార్త:



నరసన్నపేట మండలం రావులవలస యూనిట్ మాకివలస రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ విధానంలో రబీ అపరాలలో ఆర్డీయస్ విత్తనాల కిట్లు రైతులకు అందుబాటులో ఉండే విధంగా సిద్ధం చేయడం జరిగింది. ఈ విత్తనాల కిట్లులో ఉండే విత్తనాలు గోంగూర, తోటకూర, అలసంద, బెండ, గోరుచిక్కుడు, పాలకూర, కొత్తిమీర, బీర, కంది, ముల్లంగి, కట్టే జనుము పదకొండు రకాల విత్తనాలు రెండున్నర కేజీలు పదకొండు కేజీల అపరాల్లో కలుపుకొని చల్లుకోవాలి. ఈ విధంగా చల్లడం వల్లన అపరాలతో పాటు నెలరోజుల నుండి ఆరు నెలల ఆదాయం వచ్చే పంటలు తీయొచ్చు. అదేవిధంగా బయోడైవర్సిటీ క్రాప్ చేయడం వల్లన భూసారం పెరుగుతుంది. ప్రధాన పంటకు తెగులు, పురుగుల ఆశించవని, వివిధ రకాల సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ తోట రమణ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ కె.రాజేశ్వరమ్మ, ఐసిఆర్పి కమలమ్మ, రమాదేవి, లీలావతి, సింహాద్రిమ్మ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ శిబిరంలో 356 మందికి పరీక్షలు

### 23మందికి ఆసుపత్రికి సిఫార్స్

సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో శనివారం జరిగిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో 356 మందికి చికిత్సలు నిర్వహించారు. జేమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సోయాబ్ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ శిబిరాన్ని స్థానిక గ్రామ పెద్దలు పిఎసిఎస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు గ్రామ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి 23 మందిని ఆసుపత్రికి చికిత్స కోసం రిఫర్ చేశారు. జేమ్స్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ అప్పన్న, చిన్నారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో స్థానిక గ్రామ పెద్దలు మెండ అప్పారావు, కళింగపట్నం అప్పారావు, పప్పు కృష్ణారావు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సేవలు అందించారు.

## ప్రజలను సైబరు నేరాలు, మోసాలు పట్ల చైతన్యపర్చాలి

### ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలోని వంగర, ఆర్.ఎ.వలస పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ శనివారం సందర్శించారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ప్రాంగణాలను సుందరంగా, ఆహ్లాదకరం గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో పని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారి వివరాలను, సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొన్నారు. అనంతరం, పోలీసు స్టేషనులో నమోదవుతున్న కేసుల తీరును అధికారులను అడిగి తెలుసుకొని, సిడి ఫైల్స్, రికార్డులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ మోసాలు, నేరాలు జరుగుతున్న తీరు గురించి ప్రజలను చైతన్యపర్చాలని, డిజిటల్ అరెస్టు, ఆధార్ దుర్వినియోగం, పార్సిల్స్ డ్రగ్స్ ఉన్నాయని, మానవ అక్రమ రవాణ చేస్తున్నట్లుగా కేసు నమోదైందని, సిబిఐ లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతున్నట్లుగా వచ్చే వాట్సాప్ కాల్స్‌ను నమ్మకుండా ప్రజలను చైతన్యపర్చాలని, ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా అధికారులు గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. నేరాలు జరిగిన తరువాత చర్యలు చేపట్టేకంటే నేరాలను నియంత్రిం చుటకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను ఏవిధంగా మోనటరింగ్ చేయాలన్న విషయంపై అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసారు. చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, రహదారి భద్రత నియమాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. చిన్న వయస్సు కలిగిన వారిపై లైంగిక వేధింపులు జరగకుండా చూడాలని, స్కూల్‌ను మహిళా సంరక్షణ పోలీసులు సందర్శించి, వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి సున్నితాంశాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే, వారు తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయలకు సమాచారం అందించే విధంగా వారిని చైతన్యపర్చాలన్నారు. మహిళా సంరక్షణ పోలీసులు పాఠశాల విద్యార్థినులకు పోక్సో చట్టాలు పట్ల అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్ఐలు షేక్ శంకర్, వి.బాలకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెలమలను బీసీ 'ఎ' లోకి మార్చాలని డిమాండ్

నరసన్నపేట, నవంబర్ 8 ప్రభాతవార్త

తెలివైన అగ్ర కులాను ఓసి నుంచి బిసి డిలోకి ఏ విధంగా అయితే మార్చారో ఆ విధంగానే బిసి డిలో ఉన్న వెలమలను బిసి ఎ లోకి మార్చాలని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు కోరారు. మేము ఏ కులానికి వ్యతిరేకం కాదు అని పేర్కొన్నారు. అన్ని కులాలకు ఏ విధంగా అయితే న్యాయం చేస్తున్నారో తమ కులానికి కూడా ఆ విధంగానే న్యాయం చేయాలని కోరుతున్నామే తప్ప మేము ఏ కులానికి వ్యతిరేకం కాదని వివరించారు. తొంభైశాతం పైబడి వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వెలమ కులాన్ని బిసి ఎలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. సాధారణంగా ఓసి నుంచి వచ్చిన వారు తెలివైన వారు కాబట్టి వ్యవసాయం, కూలియే జీవనాధారం గల పేద, మధ్య తరగతి కుటుంబాలవారమైన మేము వారితో పోటీలో నిలబడలేకపోతున్నామన్నారు. అ విదంగా విద్యా, ఉద్యోగవకాశాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.

## కారు దహనం పిరికిపంద చర్య



నెల్లిమర్ల, నవంబర్ 8, ప్రభాతవార్త

రాజకీయాలలో వైట్ పేపర్ లాగ ఉన్నైయస్సార్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డిని ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక, భౌతికంగా అంతమొందించడానికి ఈ ప్రభుత్వం కొత్త పన్నాగం పన్నుతున్నదని వైసిపి ట్రేడ్ యూనియన్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొయిద లక్ష్మణ రావు విమర్శించారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు ప్రాణహాని ఉందని స్వయంగా పోలీసులకు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. దుండగుడు పెట్రోల్‌తో వచ్చి తన షెడ్డులో ఉన్న కారుకు అగ్గి పెట్టినా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదంటే దీని వెనుక ప్రభుత్వమే ఉందని అర్థమవుతుందని లక్ష్మణరావు విమర్శించారు. కారు దహనం చేసిన దుండగుడు ఫోన్లో మాట్లాడుకుంటూ వస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో స్పష్టంగా కనపడుతున్నాయని,. ఫోన్లో ఎవరితో సంభాషించాడో, ఎవరి డైరెక్షన్లో వచ్చాడో వెంటనే తేల్చాల్సిన పోలీసు వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. ఎక్కడో మారుమూల గ్రామంలో ఎవరు ఎవరికి ఎంత పింఛన్ ఇస్తున్నారో అమరావతి నుండి చూడగలను అని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మహానగరంలో సీసీ ఫుటేజీలో స్పష్టంగా కనబడుతున్న వ్యక్తిని ఇంతవరకు పట్టుకోలేదంటే ఈ నేరం వెనక కూటమి ప్రభుత్వం ఉన్నదని అర్థం అయిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమాలలో రాటుదేలిన గౌతంరెడ్డి ఇలాంటి ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్ళకు భయపడే బాపతు కాదని ఈ ప్రభుత్వం తెలుసుకుంటే మంచిదని అన్నారు. అలాగే ఈ నెల 12న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నెల్లిమర్లలో జరగనున్న ర్యాలీలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని లక్ష్మణరావు కోరారు.

## వైభవోపేతంగా అయ్యప్ప స్వామి మహా పడిపూశరణు గోషతో మార్మోగిన కోడూరు



గరివిడి, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని కోడూరులో అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడి పూజ వైభవోపేతంగా జరిగింది. వేలాదిమంది అయ్యప్ప భక్తులు చేసిన శరణుగోషతో కోడూరు మార్మోగింది. పొగిరి లక్షణ రావు, సూర్యకళ దంపతులు నేతృత్వంలో, గురుస్వామి యడ్ల పైడినాయుడు, నాగరాజుల ఆధ్వర్యం లో 18 కలశాల మహా పడిపూజ అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. వేద పండితులు, అయ్యప్పస్వామి గురుస్వాముల శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తకోటి జనావళినిపూజల్లో పాల్గొని తరించారు. అయ్యప్ప స్వామి భక్తులు వేలాదిమంది పాల్గొని శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ గానాలాపనలతో భక్తులు శరణు వేడుకున్నారు. భక్తితత్వంతో భక్తజనావళి పాల్గొని తరించారు. అయ్యప్పస్వామి భక్తులతోపాటు శివ,భవాని భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## గరివిడి పోలీసు స్టేషన్‌ని సందర్శించిన ఎస్.పి దామోదర్



గరివిడి నవంబర్ 8, ప్రభాతవార్త

గరివిడి పోలీసు స్టేషన్‌ని జిల్లా సూపర్ ఇంటెండెంట్ ఆఫ్ పోలీసు ఏ ఆర్.దామోదరరావు శనివారం సందర్శించారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు శాఖాపర మైన సూచనలు చేశారు. ఎస్.పి స్టేషన్ సందర్శన కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్ పి సూరాడ రాఘవులు, సిఐ. శంకరరావు, ఎస్.ఐ బి.లోకేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్న భక్తులు



గరుగుబిల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నందు కార్తిక మాసం మూడవ శనివారం పర్వదినం సందర్బంగా అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఉదయం 6 గంటల నుండే స్వామి వారి దర్శనంనకు భక్తులు వచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా గరుగుబిల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగి నది. వచ్చిన భక్తులకు టి.టి.డి.ఎస్.ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.

## ఆహ్లాదకర వాతావరణంలో స్టేషన్ పరిసరాలు ఉంచాలి.. జిల్లా ఎస్పీ దామోదర్



చీపురుపల్లి నవంబర్ 8, ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం ద్వారా స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరు సంతోషిస్తారని జిల్లా ఎస్పీ ఏఎన్ దామోదర్ అన్నారు. శనివారం చీపురుపల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయం పైన నిర్మాణం జరుగుతున్న పలు కట్టడాలు నాని పరిశీలిస్తూ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణ ఏర్పాటు చేయాలని స్థానిక సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాఘవులు సీఐ శంకర్రావు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్క్రాప్ షాపులో అగ్ని ప్రమాదం..



చీపురుపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహం వెనుక శనివారం నాడు జరిగిన అగ్ని ప్రమాదంలో స్క్రాప్ షాపు దగ్ధమైంది. బాధ్యత రాహిత్యంగా సిగరెట్లు కాల్చి పడేయడం వలన అగ్నిప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక అధికారులు వివరించారు. పట్టణానికి చెందిన గంట సతీష్‌కు చెందిన షాపులో సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినప్పటికీ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఐదు లక్షల మేరకు నష్టం జరగకుండా కాపాడగలిగారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఎస్సై సాంబమూర్తి ఆదినారాయణ రామారావు సత్తిబాబు కేశవ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.


## అట్టహాసంగా ఆనంద్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, నవంబర్ 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు, విజయ నగరం ఎంపీ విద్యాసాగర్ చైర్మన్ కడగల ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి ఆలయ ఆవరణలో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఆనంద్ కుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుడు సువాద రవి శంకర్ ఆధ్వర్యంలో ఆనంద్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆ ఆలయ ఆవరణలో 216 దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అలాగే విజయనగరంకు చెందిన ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి 42 42 మంది యువకులు హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆనంద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు రాజావతో పాటు, పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖపట్నం నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పూసపాటిరేగ ఎఎంసి చైర్పర్సన్ గేదెల గాయత్రి, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాద్,పార్టీ జిల్లా కార్యదర్శి రెంక అప్పలనాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి రెంక హైమావతి, అట్టాడ శ్రీధర్, రెడ్డి వేణు భోగాపురం డెంకాడ పూసపాటిరేగ నెల్లిమర్ల మండల కమిటీల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పల్లి భాస్కరరావు, మహంతి శంకరరావు రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల కల్పన కార్పొరేషన్ డైరెక్టర్ చీకటి సుహాసిని, పల్లి పద్మావతి కింతాడ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు విద్యుత్ వృధాపై దృష్టి సారించాలి



వేపాడ,నవంబరు 8,ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్తు వృధాపై అధికారులు దృష్టి సారించాలని లేకుంటే ప్రజాధనం వృధా అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తును ఆదా చేయాలని, సౌర విద్యుత్తు పై అధిక మొత్తంలో సబ్సిడీలు భరిస్తూ ప్రజలను చేరువవుతున్న తరుణంలో మండల స్థాయిలోని అధికారులు మాత్రం,వాస జేబులో సొమ్మేమీ పోలేదంటే అన్న నిర్లక్ష్యంతో విద్యుత్తు వృధాపై దృష్టి సారించకపోవడం విడ్డూరం.ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు బయటకు వెళ్లినప్పుడు,లేదా వేరొక అధికారి విభాగానికి వెళ్ళినప్పుడు, సమావేశ మందిరాలకు వెళ్లినప్పుడు ఆ గదిలోని ఫ్యాన్లు, లైట్లు వేసి ఉండడం వలన విద్యుత్తు వృధా ఎక్కువగా జరుగుతుంది. ముఖ్యంగా మండల ఇంజనీరింగ్ అధికారి లేకపోయినా ఆయన సీటు వద్ద ఫ్యాను, లైట్లు నిరంతరాయంగా తిరుగుతూ ఉండడం ఆ శాఖల్లోని నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. మండల స్థాయి అధికారులంతా వారి కార్యాలయాల్లోని సిబ్బంది ఉన్నప్పుడు విద్యుత్తును వినియోగించినట్టు, లేనప్పుడు విద్యుత్ ఆదా చేయాలన్న నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇక అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే !

## అర్థం లేని మాటలు కిమిడి నాగార్జున



విజయనగరం, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని డీసీసీబీ చైర్మన్, తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూసేకరణ చేసింది వైసీపీ ప్రభుత్వమని, టిడిపి ప్రభుత్వం ఏమీ చేయలేదని మాట్లాడటం హాస్యాస్పదం అని ఆక్షేపించారు. భోగాపురం విమానాశ్రయం రాకూడదు అని మాట్లాడిన వ్యక్తి జగన్ మోహనరెడ్డి అని నాగార్జున ఆరోపించారు. భూసేకరణ అంతా టీడీపీ ప్రభుత్వం చేసి, తదనుగుణంగా 2019లో శంకుస్థాపన చేసిందని చెప్పుకొచ్చారు. కానీ కొంతమంది వైసిపి నాయకుల భూములు ఉంటే వారితో కేసులు పెట్టించి నిర్మాణ పనులు జరగకుండా అడ్డుకున్నది వైసీపీయే అని విమర్శించారు. వైసీపీ ఐదేళ్లు అధికారంలో ఉండి విమానాశ్రయాన్ని ఎందుకు నిర్మించలేదని, ప్రజలకు ఎందుకు అంకితం చేయలేదని ప్రశ్నించారు. ఏడాదిలో విమానాశ్రయం నిర్మాణం పూర్తి చేసి కూటమి ప్రభుత్వం ప్రజలకు అంకితం చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ నుంచి 22 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రామ్మోహన్ నాయుడులా, పెమ్మసాని చంద్రశేఖర్ లా, భరత్ లా ఏనాడైనా లోక్ సభలో మాట్లాడారా అని ప్రశ్నించారు. దీనికి చిన్న శ్రీను సమాధానం చెప్పాలని నాగార్జున డిమాండ్ చేశారు.

## కొత్తగా ఏ పథకాలు ప్రవేశ పెట్టడం చేత కాక పేర్లు మార్చి పాలన చేస్తున్న టీడీపీ ఎంపీపీ గేదెల



లక్కవరపుకోట నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం చేపట్టిన టిడిపి ప్రభుత్వానికి కొత్త పథకాలు కొత్త ఆలోచనలు చేయడం చేతకాక గత ప్రభుత్వాలు పెట్టిన పథకాల పేర్లు మారుస్తూ తమ చేతకానితనాన్ని చాటుకుంటూ పరిపాలన చేస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వంను వైసీపీ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు శుక్రవారం ఆయన ఎల్ కోటలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈరోజు సచివాలయాలు పేర్లను విజన్ యూనిట్స్‌గా మార్చడం మీ చేతకాని తనానికి నిదర్శనంగా కనిపిస్తుంది అని మీకు ఏది కొత్తగా సృష్టించడం రాదు అలాగని ఎవరైనా చేస్తే వాటిని తట్టుకోలేక పేర్లు మార్చడం చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుంటారు అని ఇదివరకు రైతు భరోసా కేంద్రాలని రైతు సేవా కేంద్రాలుగా మార్చారు ఇప్పుడు గ్రామ సచివాలయాలని విజన్ యూనిట్స్ అనే పేరుతో మార్చి మరొకసారి మీ చేతకానితనాన్ని నిరూపించుకున్నారు. ఇంకా రాష్ట్రములో విలేజ్ హెల్త్ క్లీనింగ్స్ ఉన్నాయి వాటికీ కూడా పేరు మారుస్తారు. అంతకంటే మీకేమి చేతకాదు అని విమర్శలు కురిపించారు. అలాగని మీ ప్రభుత్వం శాశ్వతంగా ఉండే పరిస్థితి లేదు అని మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వాటి పేర్లు యధావిధిగా కొనసాగిస్తాము అన్నారు. జగన్మోహన్ రెడ్డిగ ప్రవేశపెట్టిన పథకాలనే మీరు పేర్లు మార్చి ఈ రోజున ఇచ్చుకునే పరిస్థితి కాబట్టి మీరు ఎన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన మీకంటూ సొంతంగా పెట్టుకున్న పథకాలు గాని అభివృద్ధి కార్యక్రమాలు కానీ ఏమీ లేవు అన్నారు. ఈ రోజున సచివాలయాల పేర్లు మార్చడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు గర్భాం జడ్.పి.హెచ్.ఎస్.విద్యార్థులు



మెరకముడిదాం, నవంబర్ 8, నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి ఆటల పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు మండలంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. 800 మీటర్ల విభాగంలో యల మంచిలి ప్రసాద్,400 మీటర్ల విభాగములో బూటు చందు, నాబాన శాంతారావు, 200 మీటర్ల విభాగంలో సుంకరి నవీన్ ఎంపికయ్యారు. వీరంతా మండల, డివిజన్, జిల్లాస్థాయి పరుగు పందెం పోటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపిక కాబడిన ఈ నలుగురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి సూర్యనారాయణ పిడి పి.పార్థసారథి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే కోళ్ల 22 మంది లబ్ధిదారులకు రూ.12,90,054ల చెక్కులు పంపిణీ



లక్కవరపుకోట, నవంబర్ 8, ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఉపశమనంగా నిలుస్తుందని ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం లక్కవరపుకోట క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్హులైన వారికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌తో అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో పలు దఫాలుగా కొన్ని కోట్ల రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా 22 గురికి రూ.12,90,054ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్. నాయుడు, గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ గంటుపల్లి దేముడు నాయుడు,ఏఎంసీ డైరెక్టర్ ఎర్ర లక్ష్మి,సీనియర్ నాయకులు డోకుల అచ్చెం నాయుడు, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జులు ఇందుకూరి శతదితరులు పాల్గొన్నారు

## పిఎఫ్ బకాయిలు చెల్లించరూ.. జెసి రాజు ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు అభ్యర్థన



రామభద్రపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

అత్యవస పరిస్థితుల్లో ఉపయోగపడుతుందన్న ఆశతో నెల నెలా కొంతం మొత్తాన్ని పిఎఫ్ ఖాతాలో దాచుకుంటున్నాం. వైద్య ఖర్చుల కొఱకు, వివాహాల కొరకు, పిల్లల ఫీజులు చెల్లించేందుకు, గృహ అవసరాలకు ఇబ్బందిగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు పిఎఫ్‌లోన్లు, పార్ట్ ఫైనల్స్ మొత్తాలు కొరకు దరఖాస్తు చేసి 6నెలలు గడుస్తున్నా నేటికి చెల్లించకపోవటం ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లుతుందని ఎపిటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రామభద్రపురం మండల కేంద్రములలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నెలనెలా దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడా సకాలంలో చెల్లించకపోవటం దారుణమన్నారు. వైద్య ఖర్చులు పిల్ల ఫీజులు చెల్లించలేక అప్పులు చేస్తున్నారన్నారు. ఒక డిఏ చెల్లించి, ఆ డిఏ బకాయిలు వాయిదాల రూపంలో పిఎఫ్ ఖాతాలో జమ చేస్తామన్న ప్రభుత్వం మిగిలిన 3డిఏల సంగతిని మర్చిపోయిందని అన్నారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 11వ పిఆర్‌సి గడువు తీరి రెండు సంవత్సరాలు అవుతున్నా నేటికి పిఆర్‌సి కమిషన్‌ను నియమించకపోవటం, మధ్యంతర భృతి ప్రకటించక పోవటం ఉద్యోగ, ఉపాధ్యాయుల యెడల పక్షపాతం చూపటమేనని అన్నారు. పిఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు ఉపాధ్యాయులు రెడ్డి వేణు, కృష్ణంనాయులు ఉన్నారు.

## సమగ్రమైన ఆరోగ్య సర్వే,స్క్రీనింగ్‌లు నిర్వహించాలి : ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

ఆరోగ్య సర్వేలు, హెల్త్ స్క్రీనింగ్‌లు సమగ్రంగా నిర్వహించాలని, బాలల ఆరోగ్య నివేదికలు ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసి వారి ఆరోగ్య శ్రేయస్సుకు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డా.టి.జగన్ మోహనరావు అన్నారు. నందివానివలస, తోటపల్లిలో శనివారం ఆకస్మికంగా సందర్శించి పిల్లల ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరు పరిశీలించారు. ముందుగా టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వయల్స్, పోర్టల్‌లో నమోదుపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య, ఎదుగుదల నివేదికల రికార్డులు తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. బరువు, శారీరక ఎత్తు, స్థితి, మార్పు కొలతల నివేదికలు సమగ్రంగా ఉండాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిశీలన చేశారు. గ్రామస్తులతో మాట్లాడి సంచార చికిత్స వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఎన్.సిడి సర్వే పై ఆరా తీశారు. గ్రామంలో డ్రైడే నిర్వహణ తీరుపై, విసిహెచ్ యాప్ పరిశీలించారు. అనంతరం తోటపల్లి జెడ్.పి ఉన్నత పాఠశాల సందర్శించి ఉపాధ్యాయ, వైద్య సిబ్బందితో విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై సమీక్షించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల(నీలి రంగు) లభ్యతపై తెలుసుకున్నారు. రక్తహీనతతో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, నివారణ చర్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై ఐఈసి ప్రదర్శిస్తూ డా. జగన్ అవగాహన కల్పించారు. వైద్య, అంగన్వాడీ, పాఠశాల సిబ్బంది సమన్వయంతో ఉంటూ చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఏఎంఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది శ్రావణి, పద్మావతి, ఉపాధ్యాయ, అంగన్వాడీ, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీ ప్రతిభ..జిల్లాస్థాయిలో తృతీయ స్థానం



గజపతినగరం, నవంబర్ 8 (ప్రభాతవార్త)

జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తన ఉత్తమ ప్రదర్శన ద్వారా ప్రతిభ కనబరిచింది. కీర్తన తయారుచేసిన ఎగ్జిబిట్‌కి జిల్లా స్థాయిలో తృతీయ స్థానం దక్కింది. శుక్రవారం విజయ నగరంలో జరిగిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల నుంచి విద్యార్థినీలు తాము సొంతంగా తయారు చేసిన నైపుణ్యాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వీటిని జిల్లా కమిటీ పరిశీలించి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలకు ఎంపికలు చేసింది. ఈ మేరకు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి ఏ. రామారావు తృతీయ స్థానంలో నిలిచిన గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని కీర్తనకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసినట్లు వ్యవసాయ శాస్త్ర ఉపాధ్యాయు రాలు బి.ఝాన్సీ తెలిపారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రమేష్ కుమార్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని కీర్తనను, ఉపాధ్యాయురాలు బి.ఝాన్సీని అభినందించారు.

## నీలంవలస జలపాతంను పర్యాట కేంద్రంగా తీర్చి దిద్దుతా : జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి



పాచిపెంట నవంబర్ 8, ప్రభాతవార్త

పాచిపెంట మండలం గుమ్మడి గూడ పంచాయతీ లో గల నీలం వలస గిరిజన గ్రామం సమీపంలో కొండ కోనల నుండి పారుతున్న జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలో శనివారం ఆయన పర్యాటన సందర్భంగా జలపాతాన్ని పరిశీలించారు. అనంతరం కొండ పైనుండి జారుతున్న నీటిలో దిగి స్నానం చేసి కొంతసేపు కొండ మీద నుంచి పారుతున్న నీటిలో కొంతసేపు గడిపారు. వచ్చే మార్గంలో మోసూరు పంచాయితీ సురగడవలస గిరిజన గ్రామంలో 104 ద్వారా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పై సిబ్బందితో మాట్లాడుతూ వైద్య సేవలు అందించి ఆరోగ్యం పట్ల గిరిజనలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈయన వెంట సబ్ కలెక్టర్ జడ్పీ వైస్ చైర్మన్ కొర్ర జన్ని సింహాచలం మరియు ఏఎంసీ చైర్మన్ కి సూర్యనారాయణ తహసిల్దార్ రవి ఎంపీడీవో బివిజే పాత్ర మండల స్థాయి పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

వార్త

## రేగ సర్పంచ్ మృతి పట్ల సంతాపం తెలిపిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీను



లక్కవరపుకోట నవంబర్ 8 ప్రభాతవార్త

ఎల్ కోట మండలంలోని రేగ సర్పంచ్ రావాడ నీలకంఠం అనారోగ్యం కారణంగా నవంబర్ 4 వ తేదిన మరణించడం జరిగింది ఈ కారణం చేత విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం కళ్ళే పల్లిలోని నీలకంఠం స్వగృహంకీ వచ్చి అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు అలాగే అయన మృతి పట్ల దిగ్బ్రాంతి వ్యక్తం చేస్తూ అయన మొదటి నుంచి వైసీపీ పార్టీ ఫాలోవర్‌గా వుంటూ పార్టీకీ ప్రజలకు తనకు తోచిన సహాయం చేశారు అని ఇలా అకాల మరణం పొందడం బాధాకరంగా పేర్కొన్నారు. ఈ సందర్బంగా నీల కంఠం భార్య పిల్లలతో మాట్లాడి ఏ సహాయం కావాలి అన్నా తాను పార్టీ తరుపున చేయడం జరుగుతుంది అని భరోసా ఇచ్చారు. ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జడ్పీటి సి తూర్పటి వరలక్ష్మి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు సింగ పూర్ సత్యనారాయణ రెగ సర్పంచ్ గణేష్ లచ్చిం పేట చందులూరు ఎంపీటీసీ స్వామి నాయుడు యడ్ల కిషోర్ కుమార్ సీనియర్ నాయకులు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట పునరుద్ధరణ ప్రయోగం



పాచిపెంట, నవంబర్ 8 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షపు నీరు ఇంకా కొన్ని రోజులు నేలలో తేమను నిలుపుతుందని పత్తి పంటను కొనసాగించే రైతులు కొన్ని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పత్తి మరల చిగురించేటట్టు మంచి దిగుబడిని పొందే విధంగా ఒక ప్రయోగాన్ని రైతు కృష్ణ మహిళా రైతు, దేవి పత్తి క్షేత్రాలలో బంద వలస గ్రామంలో ప్రయోగాన్ని చేస్తున్నామని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు తెలిపారు. పేడ మూత్రం ఇంగువ ద్రావణం పిచికారి చేసి తర్వాత పంచగవ్య ఆపై దశ పత్ర కషాయం మీనామృతం మరలా పంచగవ్య వారం వ్యవధిలో పిచికారి చేసినట్లయితే రసం పీల్చు పురుగులు నివారించబడి పంచగవ్య మీనామృతం పిచికారి ద్వారా కొత్త చిగుర్లు వచ్చే అవకాశం ఉందని అలాగే వచ్చే పత్తి కూడా మండలంలో ఆరుగురు రైతుల క్షేత్రాలలో జరుపుతామని తెలిపారు. ఈ ప్రయోగం సఫలమైతే పత్తి పంటను జనవరి నెల వరకు కొనసాగించే రైతులకు మేలుగా ఉంటుందని తెలిపారు. చెరుకుపల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంటకు కంకి నల్లి ఆశించిందని దానివలన కంకిలో కొన్ని గింజలు పాలు పోసుకోవడం లేదని దీని నివారణకు ప్రొఫినోపాస్ మందును ప్రాఫి కొన్నజోల్ మందుతో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ ఐసిఆర్పి కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో పనిచేస్తున్న సిఆర్‌టిలకు కనీసం టైం స్కేల్ వర్తింపజేయాలి..

పాచిపెంట, నవంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిభా పాఠశాలలలో పనిచేస్తున్న సిఆర్‌టిలకు మినిమం టైం స్కేలు అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు,, కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రమైన పాచిపెంట కేజీబీవీ పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ2005 నుండి ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్స్‌కు వేతనాలు పెంపు చేయలేదని అన్నారు.అందరూ మహిళా టీచర్లు అని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వకపోవడం చాలా దారుణం అని అన్నారు. పిఎబి ప్రకారం వేతనాలు అడిగినా, మినుము టైం స్కేలు అమలు చేయాలని అడిగినా, ఉద్యోగ భద్రత గురించి అడిగినా మీది ప్రాజెక్టు అని, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అని రాష్ట్ర ప్రభుత్వం దాటి వేయడం సరికాదని, అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పాఠశాలలను ప్రిన్సిపాల్, టీచర్స్ నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ నేపధ్యంలో ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళే క్రమంలో ఉత్తరాంధ్ర 6 జిల్లాల కెజిబివి టీచర్స్ నవంబరు 23 వతేదీన వైజాగ్ లో జరుగనున్న సదస్సు కు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో పాచిపెంట మండలం ప్రధాన కార్యదర్శి ముఖి గణపతి, పూర్వపు గౌరవాధ్యక్షులు ఆనంద్ పాల్గొన్నారు.

## హైడ్రో ప్రోజెక్టు పర్మిషన్ రద్దు చేయాలి : కార్మిక సంఘం

సాలూరు నవంబర్ 8 ప్రభాతవార్త



కూటమి సర్కార్ ప్రకటించిన దుగ్గేరు పంపుడు స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టు అనుమతులు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లి గంగునాయుడు మాట్లాడారు. దుగ్గేరులో పవర్ ప్రాజెక్టు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 25 వేల కోట్లు ఇస్తూ 2 వేల మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్ను చింత గ్రీన్ ఎనర్జీ కంపెనీకి కేటాయించిదని అలాగే అవసరమైన నీటిని తోటపల్లి ప్రాజెక్టు కు వెంగళ్రాయ సాగర్ నుండి 24 మిలియన్ క్యూబెక్ మీటర్లు తీసుకోవడానికి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రకటించినట్లు పత్రికల ద్వారా న్యూస్ వచ్చిందన్నారు.దీనివలన ఆదివాసీల జీవితాలు నాశనం అవ్వడమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్న రైతులకు సాగునీరు లేకుండా పోతుందని ఆవేదన చెందారు. అంతేకాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ప్రాజెక్టుల పేరుతో,మైనింగ్ పేరుతో ఆదివాసి ప్రాంతాలను పూర్తిగా కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి పెట్టే విధానాలు చేస్తున్నాయని అందులో భాగంగా జార్ఖండ్, ఛత్తీస్గడ్ రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు భూమిని, బొగ్గుగా నుల కోసం కార్పొరేట్లకు ఇచ్చేసా రని తెలిపారు.దుగ్గేరు కేంద్రంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెట్టే ప్రాజెక్టును ప్రజలందరూ చైతన్యంతో అడ్డుకోవాలని దాని కోసం ఈనెల 22న దుగ్గేరులో జరిగే సమావేశంతో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్ష నాయకులు ఎం శ్రీను, ఆర్ ఈశ్వరరావు,పి దాసు,ఆర్ రమణమూర్తి,బి అప్పారావు, రామస్వామి, ఎన్ వై నాయుడు పాల్గొన్నారు.

## పావలా పనికి ముప్పావలా ప్రచారం....కూటమి పాలనపై చిన్న శ్రీను ఆక్షేపణ...

విజయనగరం, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి



కూటమి పాలన ప్రజలకు కంట కంగా మారిందని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆరోపించారు. విద్య, వైద్యం ప్రజల కనీస హక్కు అని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన భారీ స్థాయిలో కార్యక్రమం నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి కోటి సంతకాల సేకరణ ఇప్పటికే మొదలయ్యిందని, ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ఇంకా వస్తోందని, వస్తుందని చిన్న శ్రీను స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి వేల కోట్లు అప్పులు తెస్తున్నారని, గత 16 నెలల్లో 2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని కానీ ఒక మెడికల్ కాలేజీకి 500 కోట్లు ఈ ప్రభుత్వం ఎందుకు కేటాయించలేక పోతోందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని ఆపేశారని, దీంతో పేదలు నానా అవస్థలు పడుతున్నారని, డయాలసిస్ పేషెంట్లకు దిక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతిసారి భోగాపురం ఎయిర్పోర్ట్ వద్దకు వెళ్లి ఫోటోలు దిగి, 91 శాతం పనులు పూర్తి అయ్యాయని అసత్యాలు చెబుతున్నారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం ఈ ఎయిర్పోర్టుకు సంబంధించి కొత్తగా ఏమైనా అనుమతులు గాని, నిర్మాణాలు గానీ చేపట్టిందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అమలైన పథకాలకు పేర్లు మార్చడం, తమ హాయంలో చేసిన పనులను టిడిపి నేతలు తమ ఖాతాలో వేసుకోవడం తప్ప ఈ 16 నెలల్లో కూటమి చేసింది కొత్తగా ఏమైనా ఉందా అని నిలదీశారు. తాము అడుగుతున్న వాటికి కూటమి సమాధానం చెప్పాలని చిన్న శ్రీను డిమాండ్ చేశారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/8/2025 9:59 PM Page 1



## అభివృద్ధికి చిరునామా అనితమ్మ: అమలకంటి

నక్కపల్లి, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి తో పాటు ఎస్. రాయవరం మండలం అభివృద్ధికి పాటుపడుతూ అభివృద్ధికి చిరునామా గా అనితమ్మ నిలబడ్డారని టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్దం అన్నారు. మంత్రి అనితమ్మ ఆదేశాలతో ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో విశ్వబ్రాహ్మణ కాలనీ లో పదిలక్షల ఎంపీపీ నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె. వెంకటలక్ష్మి, జడ్పిటిసి కాకర దేవి,వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవింద్, కొరుప్రోలు సొసైటీ చైర్మన్ గుర్రం రామకృష్ణ లు మాట్లాడుతూ ఎస్. రాయవరం మండలం లో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారానికి రాష్ట్ర హోం మంత్రి అనిత కార్యచరణ రూపొందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అల్లు నరసింహ మూర్తి, జనసేన మండల అధ్యక్షులు పప్పల శివ, మాజీ సర్పంచ్ వీ. గోవింద్, కట్టా అప్పలకొండ, మాజీ ఎంపీటీసీ కె. నాగేశ్వరరావు, బ్యాంకు డైరెక్టర్ కోన అప్పలరాజు, బాబురావు మాస్టారు, ఏ గోవింద్, బి లోవరాజు, కె.శ్రీను, బుజ్జి, రమణ, గణేష్, బాబులు, పి. గోవింద్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఉప్మాక గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి మండలంలోని పెద్దబోదిగల్లం గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు బొందలపు లక్ష్మణరావు దంపతులు 50 వేల రూపాయలు విరాళాన్ని దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు చేతుల మీదుగా ఆలయ అధికారులకు శనివారం అందజేశారు.

## మొదటి సంవత్సరం ఏంబిబిఎస్ విద్యార్థుల్లో మనోధైర్యం నింపిన మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.హేమలత దేవి

పాడేరు, నవంబర్ 8, ప్రభాతవార్త




ఇటీవల దేశంలోని చాలా మెడికల్ కాలేజీల్లో మనకు బాధ కలిగించే సంఘటనలు జరుగుతున్నాయనీ.. ఒత్తిడి,.డిప్రెషన్ కారణంగా విద్యార్థులు తమ జీవితాలను కోల్పోతున్నారనీ.. ఇది కుటుంబానికీ, కాలేజీకీ, సమాజానికీ పెద్ద నష్టం అని పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.హేమలత దేవి పేర్కొన్నారు.పాడేరు మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం ఏంబీబిఎస్ విద్యార్థులు తరగతులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్రెషర్స్ మెడికల్ విద్యార్థులకు ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా.హేమలత దేవి విద్యార్థుల ఒత్తిడి, మానసిక ఆరోగ్యం పై ప్రసంగించారు. మొదటి సంవత్సరం ఏం బి బి ఎస్ నుంచి మొదలయ్యే ప్రయాణం గురించి వివరించారు. ఫస్ట్ ఏం బి బి ఎస్ లో చేరినప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందనీ కానీ చదువు ప్రారంభమైన తర్వాత సిలబస్, ప్రాక్టికల్స్, ఎగ్జామ్స్...ఇవన్నీ ఒక్కసారిగా భారంగా అనిపిస్తాయన్నారు. ఆ సమయంలో చాలామందికి ఒక భావన వస్తుందనీ "నేను మెడిసిన్ కి తగిన వాడినేనా?" ప్రశ్నించుకుంటారన్నారు.అప్పుడు మీరు స్పష్టంగా చెప్పాలనీ మీరు తగినవారే. మీరు మీ కష్టంతో ఇక్కడికి వచ్చారు.. ఎగ్జామ్ టెన్షన్ తగ్గించడానికి రోజూ కొంచెం చదవండి. అంతా ఒకేసారి చదవడం కాదు. రోజుకు 1-2 గంటలు ప్రశాంతంగా చదివితే పరీక్షల సమయంలో భయం తగ్గుతుందనీ ప్రిన్సిపాల్ అన్నారు. చిన్న చిన్న అలవాట్లు పెద్ద పెద్ద ఫలితాలు వస్తాయన్నారు. యోగ, ధ్యానం క్రీడలు మీ మనసు, శరీరం శాంతిగా ఉండాలన్నారు. రోజుకు 10-15 నిమిషాలు స్టడిచేయాలన్నారు. శ్వాసాభ్యాసం చేయండి, ఆటలు ఆడండి. అవి ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. మనసులో ఉన్నది చెప్పుకోవడం నేర్చుకోవాలన్నారు. ఈ ఏం బి బి ఎస్ మాట్లాడటం చాలా ముఖ్యమైనదన్నారు. ఎవరితో అయినా మాట్లాడండి.. స్నేహితుడు, రూమ్‌మేట్, టీచర్, మెంటర్ ఆన్నారు. మెంటర్స్‌కు దగ్గరగా ఉందాలన్నారు. సహాయం అడగడం బలహీనత కాదు అది ధైర్యం.ఆన్నారు. స్నేహితులకు తోడుగా ఉందాలన్నారు. ఒక స్నేహితుడు ఒంటరిగా ఉంటే, క్లాసులు మానేస్తే, దిగులుగా కనిపిస్తే దగ్గరికి వెళ్లండి. విని చూడండన్నారు. ఒక మాట.. ఒక మనసు.. ఒక



జీవితం కాపాడగలుగుతుందన్నారు.పోటీ మంచిది పోలిక హానికరం ఆన్నారు. ప్రతి ఒక్కరికీ చదువు వేగం, సామర్థ్యం వేరు. నిన్నటి మీరంటే ఇవాళ మీరు కొంచెం మెరుగ్గా ఉండటం అదే విజయం డా.హేమలత దేవి ఆన్నారు.జీవితం మార్కులకే కాదన్నారు. ఏ మార్కు, ఏ విఫలము, ఏ పరీక్ష మీ జీవితానికి పెద్దది కాదు.మీ జీవితం విలువైనది. ఎప్పుడైనా కష్టంగా అనిపిస్తే.. స్నేహితుడికి చెప్పండి, మెంటర్‌కి చెప్పండి, నాకు నేరుగా చెప్పండి..మనమందరం ఒక కుటుంబం అంటూ ప్రిన్సిపాల్ హేమలత దేవి ముదటి సంవత్సరం ఏం బి బి ఎస్ విద్యార్థుల్లో మనో ధర్యాన్ని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీకాంత్,సుబ్బారావు,రాజు,బెంగుళూరు కు చెందిన మోటివేటర్ నెల్సన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 16న పాడేరులో గిరిజన స్వాతంత్ర్య యోధుడు భగవాన్ నిర్సా ముండా విగ్రహావిష్కరణ

*- ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక*

పాడేరు, నవంబర్ 8, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ బిర్సా ముండ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా పాడేరు లో జరగనున్న బహిరంగ సభ జరగనుందని ఈ నెల 16 వ తేదీ బిర్సా ముండా విగ్రహం ఆవిష్కరణకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ మాంజి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరు కానున్నారని గంగులయ్య తెలిపారు.గిరిజన తెగల పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం ఎన్జీఓ సంఘం భవనం వద్ద శనివారం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేధంలో రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమి చైర్మన్, పాడేరు జనసేన పార్టీ ఇంచార్జీ డా.. వంపూరు గంగులయ్య మాట్లాడుతూ అన్ని కులాలు ఐక్యతగా భగవాన్ బిర్సా ముండ ఎంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో గిరిజన యోధులుగా చరిత్రలో గిరిజన జాతి ఖ్యాతి లిఖించిన యోధులు గా అతని స్మారకంగా విగ్రహం ఏర్పాటు చేయడానికి మొదటి ప్రతిపాదన చేసిన వనవాసి కళ్యాణ ఆశ్రమం పెద్దలకు ధన్యవాదాల న్నారు. ఈ విగ్రాహావిస్కరణ కార్యక్రమానికి ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ మాంజి,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ హాజరు కావడం గిరిజన జాతి ప్రజలకు ఎంతో గౌరవ సూచకం గాభావిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విశేషంగా గ్రామ స్థాయిలో ప్రతిఒక్క గిరిజన యువతకు,ప్రజలకు భాగస్వామ్యం చేస్తామని ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాదని దేశవ్యాప్తంగా గిరిజన జాతికి దక్కిన అరుదైన గౌరవం గా భావిస్తున్నామన్నారు.భూమి కోసం భుక్తి కోసం,విముక్తి కోసం ప్రాణాలు పణంగా పెట్టిన గిరిజన వీరులు మనకు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం వారిని ఈ విధంగా గిరిజన ప్రాంతంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేయడం గిరిజన జాతికి ఎంతో గౌరవమని ఈ కార్యక్రమం నిర్వహణకు నడుం బిగించిన వన వాసి కళ్యాణ ఆశ్రమం పెద్దలకు అభినందనలు చైర్మన్ గంగులయ్య తెలిపారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ ఎఎంసి డైరెక్టర్ పాంగీ శివాజీ.జిల్లా కార్యనిర్వహణ కమిటి మెంబర్ తాంగుల రమేష్,పాడేరు పి.ఎ.సిఎస్ డైరెక్టర్ వంపూరు రమేష్, పాడేరు మండల అధ్యక్షులు మురళి కృష్ణ నందోలి,అధికార ప్రతినిధి బొంకుల దివ్యాలత,పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నాగేష్,సాలేబు అశోక్,సురేష్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## మండల మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా లక్ష్మయ్య

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



మండల మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులుగా రాజవొమ్మంగి పి. హెచ్. సి హెల్త్ అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య ను ఎన్నుకొన్నారు.. 6 తేదీ గురువారం రాజవొమ్మంగి పి. హెచ్. సి లో మూడు పి. హెచ్. సి ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యునైటెడ్ యూనియన్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ. రత్నరాజు ముఖ్య అతిథిగా హాజరై అయన సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. మండల అధ్యక్షులుగా సాగిన లక్ష్మయ్య (రాజవొమ్మంగి), ట్రెజరర్ గా మాడెం అర్జున్ (లాగరాయి, పార్మాసిస్ట్), కోశాధికారిగా వేమనపల్లి దుర్గ ( జడ్డంగి, పార్మాసిస్ట్) లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. రత్నరాజు (జిల్లా అధ్యక్షులు), రాధాకృష్ణ (జిల్లా ఉపాధ్యక్షులు), బి యోహన్ (జిల్లాకార్యదర్శి), సారథి (ఏపీజీఇ ఎ సపోర్టర్ ), పి.సత్యవతి, (రంపచోడవరం అధ్యక్షులు), బి.దుర్గారావు, (ఉపాధ్యక్షులు), కె రాఘవ (కార్యదర్శి), సిహెచ్. సరోజిని.(ఎగ్జిక్యూటివ్ నెంబర్) మూడు పి. హెచ్. సి.లకు చెందిన 80 మంది పాల్గొన్నారు

## నెలరోజులు శిక్షణకు వచ్చిన ఎస్.ఐ లు

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన రాజవొమ్మంగి మండలంలో గల రెండు పోలీస్ స్టేషన్‌లో నెలరోజులు శిక్షణకు ఎ. పి. ఎస్. పి విభాగానికి చెందిన ఇద్దరు ఆర్.ఎస్. ఐలు వచ్చారని రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్ శనివారం తెలిపారు. జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్.ఐ సాయికి జడ్డంగి ఎస్.ఐ చినబాబు, రాజవొమ్మంగిలో హరికృష్ణ కు రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ శిక్షణలను ఇస్తారన్నారు. నెలరోజులు పాటు పోలీస్ స్టేషన్ లో అడ్మినిస్ట్రేషన్, వాహన తనిఖీల్లో విధులు, అనుమానిత వ్యక్తులను గుర్తించడం, మావోయిస్టులుపై నిఘా వాటిపై శిక్షణ పొందుతారని సి. ఐ గౌరీశంకర్ వివరించారు.

## 30 గిరిజన కుటుంబాలకు. నిత్యావసర వస్తువులను సహాకారం

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం తెల్లకొండ గ్రామంలో ,30 గిరిజన కుటుంబాల కాకినాడ బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అడ్వకేట్ గునిపే బాలాజీ నిత్యావసర సరుకులు, వస్త్రాలను శనివారం అందించారు. బియ్యం, పప్పులు, పేస్ట్, సబ్బులు, వంటనూనె, పళ్ళు, రొట్టెలను అందించారు. ట్రస్ట్ చైర్మన్, అడ్వకేట్ గుణిపే బాలాజీ మాట్లాడుతూ, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ అడ్వకేట్ గునిపే బాలాజీ, ట్రస్ట్ పి. హేమలత, మందపల్లి శ్యాంబాబు, విప్పర్తి జార్జ్ బాబు, పాస్టర్ ఆనంద్ పాల్, ఎస్తేరుపాల్, అడ్వకేట్ పెద్దపాటి శ్రీనుబాబు, చిన్నారి, మహేష్. ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాఫీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్

- సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ ఎంపిక

అరకు రూరల్,నవంబర్ 8, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గంలో పరిధిలోకి వచ్చే అనంతగిరి, సుంకర మెట్ట ప్రాంతం లోని ఏ పి ఎఫ్ డి సి కాఫీ తోటలో పనిచేసే కాఫీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శనివారం కాఫీ రైతుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ ఎంపిక జరిగింది. దీనిలో భాగంగా అరకులోయ మండలం లోని సుంకర మెట్ట పంచాయతీ దాబుగూడ, అనంతగిరి నుండి సుంకర మెట్ట వరకు ఉన్న ఏ పి ఎఫ్ డి సి కాఫీ తోటల్లో పనిచేస్తున్న 25 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీలో కార్యదర్శి గా బి. విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా బి. లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాఫీ సంఘం జాతీయ నాయకులు గెమ్మెలి చిన్నబాబు పాల్గొని మాట్లాడారు. నూతన కమిటీ భవిష్యత్ లో చేయవలసిన కర్తవ్యాల గురించి చెబుతూ అనంతగిరి నుండి సుంకర మెట్ట పరిధిలో ఉన్న ఏ పి ఎఫ్ డి సి కాఫీ తోటల్లో పని చేయడానికి స్థానికులకే పని కల్పించాలన్నారు. కార్మికులకు రోజుకి 400 రూపాయలు రోజుకు ఇవ్వాలని, ఈ ఎఫ్, పి ఎఫ్ ఇన్సూరెన్సు సదుపాయం కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, 8 గంటల పని విధానాని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో, ప్రపంచంలో అరకు ఆర్గానిక్ కాఫీ కి మంచి డిమాండ్ ఉంటే, కాఫీ తోటల్లో పనిచేసే కార్మికులకు మాత్రం అరకొర వేతనం ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు కార్పొరేట్ సంస్థలకు అరకు కాఫీని వ్యాపారం చేయడానికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, జి సి సి కి మాత్రం నిధులు కేటాయించకుండా ప్రభుత్వ సంస్థ ల ను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు. వీటిని తిప్పికొట్టాలి అంటే కార్మికులు అందరు ఏకమై సంఘటితం అవ్వాలని, అప్పుడే కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కారనికి ప్రభుత్వం ముందుకు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాఫీ కార్మికులు పాల్గొన్నారు.

## అరకులోయలో కనువిందు చేస్తున్న వలసె పూల సొగసలుమంత్రముగ్ధులవుతున్న పర్యాటకులు

అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త



పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ లో వలిసె పూల సొగసులు కనువిందు చేస్తున్నాయి. ప్రస్తుత సీజన్ లో అరకులోయ కొత్త అందాలను సంతరించుకుని పర్యాటకులను రారమ్మని పిలుస్తోంది. ముఖ్యంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో అద్భుతంగా దర్శనమిచ్చే వెలిసే పూలు, ప్రస్తుతం ప్రారంభం దశలో ఉండడంతో నిండుగా కనిపిస్తున్నాయి. ఒక్కో ప్రాంతంలో, ఒక్కో సమయంలో వలిసేల విత్తనాలను గిరిజన రైతులు వేస్తుండడంతో రెండు నెలల పాటు



వలసె పూల అందాలు సందర్శకులను మంత్ర ముగ్ధులను చేస్తాయి. అరకులోయ లోని ఎత్తైన పర్వతాలు, పల్లపు ప్రాంతాలు కు పసుపు చీర కట్టినట్లుగా పసుపు పచ్చని వలిసే పూలు తో దేశ విదేశీ పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

## ఎన్నికలు నిర్వహణపై విద్యార్థినుల కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త




సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలలో శనివారం ఈనెల 26 తేదీన నిర్వహించే భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హెచ్. యం.. సుబ్రమణ్యేశ్వరి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఎన్నికల్లో ఓటు వేయడానికి పోలింగ్ బూత్ లు వద్ద వరుస క్రమంలో నిలబడి వేసే పద్ధతి, ఎన్నికైన వారితో పార్లమెంట్ నిర్వహించడం ఉపాధ్యాయులు సమన్వయంతో చేయించారు. ఎన్నికలు నిర్వహించు పద్ధత్తులపై విద్యార్థినులకు పాఠ్యంశాలకు అనుగుణంగా అవగాహనను కల్పించారు. దీనివల్ల విద్యార్థినులు ప్రత్యక్షంగా చేయించుట వల్ల అనుభవాన్ని పొందారు. ప్రతీ సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్. యం సుబ్రమణ్యేశ్వరి, లక్ష్మీబాయి, కె. ఆర్.శాంతిపాప, యం. సత్యవతి, డి.స్రవంతి, కె. గౌతమిదేవి, రాజ్యలక్ష్మి, బి. ఫ్లారెన్స్ మణి, బి. రాణివిక్టోరియా, కె. వరలక్ష్మి, కె. శాంతి, కె. భవాని, వీరబాబు, సత్యనారాయణమ్మ, వీరలక్ష్మి, సీతామహాలక్ష్మి, నాగదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు

పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త



పాడేరులో శ్రీ గౌరీ పరమేశ్వరుల 13వ ఉత్సవం మహోత్సవంలో భాగంగా శనివారం ఘనంగా సారె ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాలైనటువంటి పిండి వంటలు, పండ్లు తో గౌరీ పరమేశ్వరులకు సారెని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌరీ సంఘం మహిళలతో సారెను పాడేరు పురవీధులలో ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో గౌరీ సంఘం సభ్యులతోపాటు గుడివాడ మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ నెల 12వ తేదీన భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం 15 వ తేదీన మహిళలకు పసుపు కుంకుమలు ప్రసాదంగా ప్రసాదంగా ఇచ్చే కార్యక్రమం అనంతరం గౌరీ పరమేశ్వరుల నిమజ్జన కార్యక్రమం ఉంటుందని గౌరీ సంఘ సభ్యులు కొణతాల సతీష్ తెలియజేశారు.

## రోలుగుంట సూరి సినిమా గోడపత్రికను ఆవిష్కరించిన టిడిపి నేత కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి, ప్రభాతవార్త



రోలుగుంట సూరి సినిమా విజయవంతం కావాలని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి కార్యాలయంలో రోలుగుంట సూరి సినిమా గోడ పత్రిక ను కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా సినిమా యూనిట్ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆవిష్కరించారు.తపస్వి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పతాకంపై పల్లా నాగార్జున,ఆద్యా రెడ్డి హీరో హీరోయిన్ గా పల్లా సౌమ్య, చాందిని నిర్మాతగా వ్యవహరిస్తున్న రోలుగుంట సూరి సినిమాకు పల్లా అనిల్ కుమార్ దర్శకత్వం వహించారు.సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ రోలుగుంట సూరి సినిమా రివ్యూ చూసానని,అనకాపల్లి జిల్లా వాసులు ఈ సినిమాలో అద్భుతంగా నటించారని,విలన్ రోల్ లో మండలానికి చెందిన ముకుంద రాజుపేట వాసి చొప్పా ముకుంద శ్రీనివాస్ నటించి మెప్పించారని కొనియాడారు.మంచి సందేశాత్మకంగా తీసిన ఈ సినిమా అద్భుత విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.భవిష్యత్తులో వీళ్ల మంచి నటులుగా ఎదుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ, తదితరులు ఉన్నారు.